




తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

గురువారం 18.04.2024 | సంపుటి : 10 సంచిక : 279 | పేజీలు : 12 వెల: రూ. 4/-

Follow :

RNI NO.APTEL / 2013 /50370

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్







# మా జోలికొస్తే జాగ్రత్త

## కేసీఆర్, కేటీఆర్‌లు జైలుకి వెళతారు

- మమ్మల్ని టచ్‌చేస్తే బీఆర్‌ఎస్ పునాదులు ఖతం
- కేవలం మూడు నెలల్లో వారి దుకాణం బంద్
- వారికి చివరకు మిగిలేది ముగ్గురు ఎమ్మెల్యేలే
- ముఖ్యమంత్రిని పట్టుకుని లిల్లీపుట్ అంటారా!
- ఏడాదిలోనే కూలుతుందని వ్యాఖ్యానిస్తారా!
- కేసీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి మండిపాటు



**నల్గొండ బ్యూరో,ఏప్రిల్17(జనంసాక్షి):** లోక్‌సభ ఎన్నికల్లో భారాసకు ఒక్క సీటు కూడా రాదని.. వస్తే తాను దేనికైనా సిద్ధమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. తమ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలను కొనుగోలు చేయాలని ఆ పార్టీ నేతలు చూస్తున్నారని ఆరోపించారు. తమను టచ్ చేస్తే బిఆర్‌ఎస్‌ను భూస్థాపితం చేసామని హెచ్చరించారు. నల్గొండలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏడాదిలో కాంగ్రెస్ ప్రభుత్వం పతనం అవుతుందంటూ భారాస అధినేత కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై కోమటిరెడ్డి ఘాటుగా స్పందించారు. తమను టచ్ చేస్తే భారాసను పునాదులతో సహా పెకిలిస్తామని హెచ్చరించారు. మూడు నెలల్లో ఆ పార్టీ దుకాణం బంద్ అవుతుందని.. ముగ్గురు ఎమ్మెల్యేలు మాత్రమే వారికి మిగులుతారన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, భాజపా మధ్యే పోటీ ఉంటుందని చెప్పారు. 12-13 సీట్లు తమ పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ కవిత అరెస్ట్‌తో కేసీఆర్, కేటీఆర్ ఏదేదో మాట్లాడుతున్నారు. వాళ్లిద్దరూ త్వరలో జైలుకు వెళ్లడం ఖాయం. చర్లపల్లి జైలులో డబుల్ బెడ్‌రూమ్ కట్టించి స్వాగతం పలుకుతాం అని మంత్రి వ్యాఖ్యానించారు. కేసీఆర్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీని టచ్ చేస్తే హైదరాబాద్‌లో బీఆర్‌ఎస్ పార్టీ ఆఫీస్ పునాదులు లేకుండా చేస్తామని హెచ్చరించారు. బీఆర్‌ఎస్ పార్టీ 30 మంది ఎమ్మెల్యేలు వస్తామంటున్నా తాము వద్దంటున్నామన్నారు. కాంగ్రెస్ అనుకుంటే తొమ్మిది మంది ఎమ్మెల్యేలు కూడా బీఆర్‌ఎస్ పార్టీలో ఉండరని సంచలన కామెంట్స్ చేశారు. ముఖ్యమంత్రిని లిల్లీ పుట్ అంటారా.... ప్రజల నుంచి వచ్చిన నాయకుడు రేవంత్ రెడ్డి... దొంగ పాస్ పోర్ట్‌లు చేయలేదు అంటూ వ్యాఖ్యలు చేశారు. విటమిన్ డీ తీసుకొని కేసీఆర్ దొంగ దీక్షలు చేసి చావు నోట్లో తలపెట్టి ఉద్యమం చేశానని చెప్పుకుంటారా అంటూ మండిపడ్డారు. కవిత జైలుకు పోయినా బుద్ధి మారలేదా అని ప్రశ్నించారు. అవినీతి చేసిన కేసీఆర్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మిర్యాలగూడలో రైస్ మిల్లుల దగ్గరికి తాను వెళ్శాక రైతుల ధాన్యం రూ.2500

మిగతా 2లో..

# నేడు నాలుగోదశ ఎన్నికలకు నోటిఫికేషన్

## విడుదల చేయనున్న ఎలక్షన్ కమిషన్ •తెలంగాణకూ షెడ్యూల్ ప్రకటన

- నేటి నుంచి 25 వరకు నామినేషన్ల స్వీకరణ
- 26న పరిశీలన..29న ఉపసంహారణ
- మే13న నాలుగోదశలో పోలింగ్ నిర్వహణ




**న్యూఢిల్లీ/ హైదరాబాద్,ఏప్రిల్17(జనంసాక్షి):** దేశ వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలకు సమయం ఆసన్నమైంది. మొత్తం 7 దశలలో దేశంలోని అన్ని లోక్‌సభ స్థానాలకు కేంద్ర ఎన్నికల సంఘం పోలింగ్ నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తోంది. మార్చి 16న సీఈసీ రాజీవ్ కుమార్ సార్వత్రిక ఎన్నికలు 2024 షెడ్యూల్ విడుదల చేయగా.. దేశ వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ప్రజాస్వామ్యబద్ధంగా, శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని విధాలుగా ఈసీ ఏర్పాట్లు చేస్తోంది. ఏప్రిల్ 19న తొలి దశ పోలింగ్ జరగనుంది. లోక్‌సభ ఎన్నికలకుగానూ ఇదివరకే మూడు దశల ఎన్నికల నోటిఫికేషన్లు ఇసి విడుదల చేసింది. 18న నాలుగో దశ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలకు ఇసి ఏర్పాట్లు చేస్తోంది. నాల్గవ దశలో 10 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో 96 లోక్ సభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఆంధ్ర ప్రదేశ్ (25 స్థానాలు), తెలంగాణ (17), బిహార్ (5), ఝార్ఖండ్ (4), మధ్యప్రదేశ్ (8), మహారాష్ట్ర (11), ఒడిశా (4), ఉత్తర్ ప్రదేశ్ (13), పశ్చిమ బెంగాల్ (8), జమ్మూకాశ్మీర్ (1). గురువారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఎన్నికలకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ కానుంది. అదే రోజు నుంచి అంటే 18 నుంచే అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు. ఏప్రిల్ 25 వరకూ నామినేషన్లు దాఖలుకు గడువు ఇచ్చారు. ఈ 26న నామినేషన్ల పరిశీలన చేపడతారు. చివరికి ఈ నెల 29న నామినేషన్ల ఉప సంహారణతో ఈ ప్రక్రియ పూర్తి అవుతుంది. నాలుగో దశలో ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణలలో మే 13న ఎన్నికలు జరగనున్నాయి. ఏపీలో అసెంబ్లీ ఎన్నికలతో పాటు లోక్ సభ స్థానాలకు, తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలతో పాటు ఖాళీ అయిన సికింద్రాబాద్ కంటోన్మెంట్ స్థానానికి ఇదే దశలో పోలింగ్ నిర్వహించనున్నారు. జూన్ 4 న ఓట్లు

మిగతా 2లో..

## 'తొలి' పోరు ప్రచారానికి తెర

### తొలి విడతకు సర్వం సిద్ధం!

### రేపే పోలింగ్ నిర్వహణ

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** సార్వత్రిక ఎన్నికల సమరానికి సర్వం సిద్ధమైంది. దేశవ్యాప్తంగా 543 లోక్‌సభ స్థానాలకు ఏడు విడతల్లో పోలింగ్ జరగనుండగా.. తొలి దశ పోలింగ్‌కు సంబంధించి ప్రచారానికి నేటితో తెర పడింది. రాజకీయ పార్టీల ప్రచారంతో మార్మోగిన మైకులు.. బుధవారం సాయంత్రం ఐదు గంటలకు మూగబోయాయి. మొత్తం 21 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో కలిపి 102 లోక్‌సభ స్థానాలకు ఏప్రిల్ 19న మొదటి విడత పోలింగ్ జరగనుంది. తమిళనాడులో మొత్తం 39 స్థానాలు ఉండగా అక్కడ

మిగతా 2లో..

# బీజేపీకి 150సీట్లు దాటవు

- అవినీతిలో ఛాంపియన్ మోదీ
- ఎలక్టోరల్ బాండ్లే ఇందుకు నిదర్శనం
- రాహుల్ గాంధీ ఘాటు విమర్శలు



**న్యూఢిల్లీ(జనంసాక్షి):** ప్రధాని నరేంద్ర మోదీ అవినీతికి ఛాంపియన్ అని కాంగ్రెస్ ముఖ్య నేత రాహుల్ గాంధీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. రద్దు చేసిన ఎలక్టోరల్ బాండ్ల పథకంపై ప్రధాని మోదీ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై స్పందించిన రాహుల్ గాంధీ,ఇది ప్రపంచంలోనే అతిపెద్ద దోపిడీ పథకం అని ఆరోపించారు. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్‌తో కలిసి రాహుల్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ప్రధాని మోదీ ఇచ్చిన ఇంటర్వ్యూ స్క్రిప్ట్ అని విమర్శించారు. పారదర్శకత కోసం ఎన్నికల బాండ్లను తీసుకొచ్చామని ప్రధాని మోదీ చెప్పారు. అదే నిజమైతే ఆ వ్యవస్థను సుప్రీంకోర్టు ఎందుకు రద్దు చేసిందని ప్రశ్నించారు. 'ఇది ప్రపంచంలోనే అతిపెద్ద దోపిడీ పథకం. దేశంలోని వ్యాపారవేత్తలందరూ దీన్ని అర్థం చేసుకున్నారు. ప్రధానమంత్రి ఎంత స్పష్టత ఇవ్వాలనుకున్నా దాని వల్ల ఎటువంటి ఉపయోగం లేదు. ఎందుకంటే ప్రధాని అవినీతికి నాయకుడని దేశం మొత్తానికి తెలుసు' అని రాహుల్ గాంధీ రాహుల్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎలక్టోరల్ బాండ్ల పథకాన్ని ఈ ఏడాది ప్రారంభంలో సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఈ పథకంపై స్పందించిన మోదీ ప్రతిపక్షాలు అసత్యాలను ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. రాజకీయాల్లో

మిగతా 2లో..

## పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు నడుచుకుంటాను

### అమేఠీ నుంచి పోటీపై రాహుల్ స్పందన

వార్త 2లో

## మోదీ గ్యారెంటీని జనం నమ్ముతున్నారు

### ఈశాన్య రాష్ట్రాలను నిర్లక్ష్యం చేసిన కాంగ్రెస్

### అగర్తల ప్రచారంలో ప్రధాని మోదీ

**అగర్తల(జనంసాక్షి):** లోక్‌సభ తొలి దశ ఎన్నికల ప్రచార గడువు ముగుస్తున్న వేళ కాంగ్రెస్‌పై ప్రధాని మోదీ ఫైర్ అయ్యారు. త్రిపురలో బుధవారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో ప్రధాని మాట్లాడారు'ఈశాన్య రాష్ట్రాల్లో కాంగ్రెస్ లూట్ ఈస్ట్ పాలసీ అమలు చేసింది. మేం వచ్చి దానిని యాక్ట్ ఈస్ట్ పాలసీగా మార్చాం. కాంగ్రెస్ అధికారంలో ఉంటే త్రిపురలో సెల్‌ఫోన్ బిల్లు నెలకు ఒక్కొక్కరికి రూ.5వేల దాకా

మిగతా 2లో..



## రాబోయే 20ఏళ్ల వరకు

# రాహులే ప్రధాని

## బ్యాలెట్ పేపర్‌తో ఎన్నికలంటే ప్రధాని మోదీకి భయం



- ఆయన అవినీతికి చాంపియన్
- ఈవీఎంలపై విపక్షాలతోపాటు, ప్రజలకు నమ్మకం పోయింది
- ఎలక్టోరల్ బాండ్స్ పారదర్శకమైతే సుప్రీంకోర్టు ఎందుకు రద్దు చేసింది?
- వయనాడ్ ఎన్నిప్రచారంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

**వయనాడ్(జనంసాక్షి):** రాబోయే 20ఏళ్లు వయనాడ్ ఎంపీయే ప్రధానిగా ఉంటారన్నారు సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.బ్యాలెట్ పేపర్లతో ఎన్నికలంటే ప్రధాని మోదీ భయపడుతున్నారన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఈవీఎంలపై విపక్షాలతోపాటు.. ప్రజలకు నమ్మకం పోయిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా పోలింగ్ కు బ్యాలెట్ పేపర్లు ఉపయోగిస్తున్నారని చెప్పారు. కేరళలోని వయనాడ్ లో ఎన్నిప్రచారంలో పాల్గొన్నారు రేవంత్. గత పదేళ్లుగా వారణాసి ఎంపీ దేశానికి ప్రధానిగా ఉన్నారన్నారు. అవినీతికి ప్రధాని నరేంద్ర మోదీ చాంపియన్ అని ఆరోపించారు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ. ఎలక్టోరల్ బాండ్స్ పారదర్శకత

మిగతా 2లో..

## స్టార్ క్యాంపెయినర్‌గా రేవంత్‌రెడ్డి

### ఎన్నికల ప్రచారానికి రావాలని 7 రాష్ట్రాల పీసీసీల నుంచి ఆహ్వానం

**హైదరాబాద్(జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ నేషనల్ స్టార్ క్యాంపెయినర్ గా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యవహరించనున్నారు. ఎన్నికల ప్రచారానికి రావాలని 7 రాష్ట్రాల పీసీసీల నుంచి రేవంత్‌కు ఆహ్వానం వచ్చింది. ఇందులో ఏపీ, కర్ణాటక,మహారాష్ట్ర ,కేరళతో పాటు తమిళనాడు,బీహార్ ,గుజరాత్ రాష్ట్రాలు ఉన్నాయి. ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి ప్రచార షెడ్యూల్ ఖరారైంది. కేరళలో

మిగతా 2లో..



# 9 మంది మావోయిస్టు మృతులు గుర్తింపు

## తెలంగాణ క్యాడర్‌కు చెందినవారిగా అధికారుల వెల్లడి

**రాయ్‌పూర్ (జనంసాక్షి) :** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీటియా పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 29 మంది మావోయిస్టులు మృతిచెందినట్టుగా ప్రకటించిన అధికారులు అందులో 9 మందిని గుర్తించినట్టు వెల్లడించారు. కాల్పుల అనంతరం ఘటనా స్థలంలో 29 మంది మావోయిస్టుల డెడ్ బాడీలను పోలీసులు గుర్తించగా.. మృతుల్లో తెలంగాణ క్యాడర్‌కు చెందిన కమాండర్ శంకర్‌రావు, లలిత ఉన్నట్టుగా తెలిపారు. వారిలో శంకర్ స్వగ్రామం చల్లగరిగె, చిట్యాల, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాగా శంకర్ భార్య దాశ్వర్ సుమన అలియాస్ రజిత కూడా చనిపోయిన వారిలో ఉన్నారు. ఆమె సొంతూరు బజార్ హత్నూర్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాగా అధికారులు పేర్కొన్నారు. మృతుల్లో శంకర్ రావు (డీవీసీ సభ్యుడు నార్త్ బస్తర్ డివిజన్ మాస్ ఇంచార్జి), లలిత (డివిసి సభ్యురాలు, పర్తాపూర్ ఏరియా కమిటీ ఇంచార్జ్, జనతన సర్కార్ కోఆర్డినేటర్ ఇంచార్జ్), మాధవి (ఉత్తర బస్తర్ డివిజన్), జుగ్ని అలియాస్ మాల్తీ (పార్తాపూర్ ఏరియా కమిటీ), సుఖ్‌లాల్

మిగతా 2లో..

# జాబిల్లిపై కాలుపెట్టడమే లక్ష్యం



## అప్పటివరకు మా ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉంటాం: సోమనాథ్

**అహ్మదాబాద్(జనంసాక్షి):** అందని ద్రాక్షగా ఉన్న చందమామ దక్షిణ ధ్రువంపైకి విజయవంతంగా ల్యాండర్‌ను దింపి అంతరిక్ష రంగంలో సరికొత్త చరిత్రను లిఖించింది భారత్. ఈ ప్రయోగం గురించి తాజాగా దేశ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ మరోసారి స్పందించారు. భవిష్యత్తుల్లోనూ మరిన్ని జాబిల్లి యాత్రలు చేపడతామని చెప్పారు. అహ్మదాబాద్‌లో ఆస్ట్రోనాటికల్

మిగతా 2లో..

## ఎడారి దేశాన్ని ముంచెత్తిన

# భారీ వర్షాలు

- దుబాయ్ నగరమంతా జలమయం
- పలు విమానాల రద్దు



**దుబాయ్(జనంసాక్షి):** పశ్చిమాసియాలో ప్రధానఆర్థిక కేంద్రమైన దుబాయ్‌ను భారీ వర్షాలు ముంచెత్తాయి. మంగళవారం కురిసిన కుండపోత వర్షాలతో నగరం అల్లకల్లోలంగా మారింది. భారీ వర్షానికి రోడ్లన్నీ జలమయం గా మారాయి.నివాస స్థలాలు, రోడ్లు, రైల్వే స్టేషన్‌లు, విమానాశ్రయాలు.. ఇలా ప్రతి చోట వరద బీభత్సం సృష్టించింది.

మిగతా 9లో..



# సొంతగూటికి ఉప్పల

- కాంగ్రెస్‌లో చేరిన శ్రీనివాస్ గుప్త
- ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు ఘనత కాంగ్రెస్‌దే
- ఆర్యవైశ్యులను ఏకం చేస్తాం : ఉప్పల శ్రీనివాస్ గుప్త
- కాంగ్రెస్‌తోనే పార్టీతోనే అభివృద్ధి సాధ్యం
- ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ రోహిత్ చౌదరి

**హైదరాబాద్(జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఆలిండియా జాతీయ కాంగ్రెస్ పార్టీ(ఏఐసీసీ) జనరల్ సెక్రెటరీ రోహిత్ చౌదరి తెలిపారు. తెలంగాణ స్టేట్ టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్(టీఎస్ టీడీసీ) మాజీ చైర్మన్, ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్(ఐవీఎఫ్) ఆలిండియా వర్కింగ్ ప్రెసిడెంట్, ఉప్పల ఫౌండేషన్

మిగతా 2లో..

## సీఎం రేవంత్‌పై అనుచిత వ్యాఖ్యలు

# కేసీఆర్‌పై కేసు నమోదు



**హైదరాబాద్(జనంసాక్షి):** సిఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ బీఆర్‌ఎస్ అధినేత, మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్‌కు ఎన్నికల కమిషన్ నోటీసులు జారీ చేసింది. ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని ఈ మేరకు నోటీసులు ఇచ్చింది. సిరిసిల్లలో సీఎం రేవంత్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలలపై నోటిసులు జారీ చేసింది. కాంగ్రెస్ నేతలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు

మిగతా 2లో..



## మంది మావోయిస్టు
# మృతులు గుర్తింపు

(పార్తాపూర్ ఏరియా కమిటీ), శ్రీకాంత్ (పార్తాపూర్ ఏరియా కమిటీ), రూపి (ఫ్రాగ్ ఎల్‌ఓఎస్ కమాండర్), రామశిలా (ఉత్తర బస్తర్ డివిజన్), రంజితా పతి శంకర్ రావు (చత్తీస్‌గడ్)గా పోలీసులు వెల్లడించారు. కూంబింగ్‌కు వెళ్లిన బలగాల కోసం బ్యాకప్ టీమ్స్ పంపించామని, వాళ్లు తిరిగొచ్చాక పూర్తి వివరాలు అందిస్తామని బస్తర్ ఐజీ సుందర్ రాజ్, కాంకేర్ ఎస్పీ ఇంద్రకల్యాణ్ తెలిపారు.



అంబులెన్స్ తీసుకుని ఛత్తీస్ గఢ్ బయల్దేరి వెళ్లిన సుధాకర్ కుటుంబసభ్యులు

# నేడు నాలుగోదశ ఎన్నికలకు నోటిఫికేషన్

లెక్కించి, విజేతల్ని ఇసి ప్రకటించనుంది. ఈ క్రమంలో గురువారం ఏపీ, తెలంగాణ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. అదేరోజు నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. నామినేషన్లు దాఖలుకు తుది గడువు - ఏప్రిల్ 25. ‡ామినేషన్ల పరిశీలన - ఏప్రిల్ 26, నామినేషన్ల ఉప సంహరణ - ఏప్రిల్ 29, ఏపీ, తెలంగాణలో ఎన్నికలు - మే 13న నిర్వహిస్తారు. తొలిదశలో ఏప్రిల్ 19న 21 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో ఎన్నికలు జరుగుతాయి. మొత్తం 102 లోక్ సభ స్థానాలకు పోలింగ్ జరుగనుంది. 2వ దశ ఎన్నికలు- ఏప్రిల్ 26న నిర్వహించనున్నారు. అభ్యర్థుల నామినేషన్ల గడువు ఏప్రిల్ 4తో ముగిసింది. రెండవ దశలో 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి 89 స్థానాల్లో ఎన్నికలు జరుగుతాయి. ఫేజ్ 3 ఎన్నికలు- మే 7న పోలింగ్.. కాగా, అభ్యర్థుల నామినేషన్ల గడువు ఏప్రిల్ 19తో ముగియనుంది. మూడో దశలో భాగంగా 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 94 లోక్ సభ స్థానాలకు పోలింగ్ జరుగనుంది. 4వ దశ ఎన్నికలు- మే 13న ఓటింగ్ జరగనుండగా.. అభ్యర్థుల నామినేషన్ల తుది గడువు ఏప్రిల్ 25తో ముగియనుంది. నాల్గవ దశలో 10 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో 96 లోక్ సభ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. 5వ దశ ఎన్నికలు- మే 20న పోలింగ్ నిర్వహించనుంది. మే 3 వరకు అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు. ఐదవ దశలో 8 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి 49 లోక్‌సభ స్థానాలకు పోలింగ్6వ దశ ఎన్నికలు- మే 25న ఎన్నికలు ఉండగా.. మే 6తో అభ్యర్థుల నామినేషన్ల గడువు ముగియనుంది. ఆరవ దశలో 7 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి 57 లోక్ సభ స్థానాలకు ఎన్నికలు ఉంటాయి. 7వ దశ ఎన్నికలు- జూన్ 1న పోలింగ్ జరగాల్సి ఉండగా.. అభ్యర్థుల నామినేషన్ల గడువు మే 14తో ముగియనుంది. ఏడవ దశలో 8 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి 57 లోక్ సభ స్థానాలకు పోలింగ్ జరుగుతుంది. జూన్ నాలుగున కౌటింగ్ చేపట్టి ఫలితాలు ప్రకటిస్తారు.

## స్టార్ క్యాంపెనర్‌గా
# సీం రేవంత్‌రెడ్డి

రెండు రోజులు రేవంత్ ప్రచారం చేయనున్నారు. రాహుల్ గాంధీ పోటీ చేస్తున్న వయనాడ్ తో పాటు కేసీ వేణుగోపాల్ పోటీ చేస్తున్న అలప్పుజ సెగ్మెంట్లలో క్యాంపెయిన్ చేయనున్నారు. మరో వైపు ఏప్రిల్ 19 నుంచి వచ్చేనెల 11 వరకు రాష్ట్రంలో సీఎం రేవంత్ సుడిగాలి పర్యటన చేయనున్నారు రేవంత్. 50 సభలు, 15 రోడ్ షోలలో పాల్గొనున్నారు.

# మా జోలికొస్తే జాగ్రత్త

కొన్నారన్నారు. రేవంత్ రెడ్డి ముఖం చూసే ధైర్యం లేకనే రెండుసార్లు కేసీఆర్ అసెంబ్లీకి రాలేదన్నారు. 12-13 సీట్లలో కాంగ్రెస్ గెలుస్తుందని... బీఆర్ఎస్ పార్టీకి ఒక్క సీటూ రాదన్నారు. కవిత జైలుకు పోయాక కేసీఆర్‌కు మెంటలా ఉందని.. అందుకే రేవంత్ బీజేపీలోకి పోతున్నారని అంటున్నారని మండిపడ్డారు. రెండేళ్లయినా కవితకు బెయిల్ రాదన్నారు. కేసీఆర్ కట్టె పట్టుకొని వేటాడుతాం అంటున్నారని.... రేపటి నుంచి తాము వెంటాడుతామంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు.

# సొంతగూటికి 'ఉప్పల'

వ్యవస్థాపకులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా బీఆర్ఎస్ ను వీడి, కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బుధవారం గాంధీ భవన్ లో రోడ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, తెలంగాణ పీసీసీ జనరల్ సెక్రెటరీ కుమార్ రావుల ఆధ్వర్యంలో రోహిత్ చౌదరి సమక్షంలో ఆయన కాంగ్రెస్ గూటికి చేరగా, రోహిత్ చౌదరి శ్రీనివాస్ గుప్తాకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రోహిత్ చౌదరి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలు అమలు పరిచిన ఘనత ఒక్క కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో 14 పార్లమెంట్ స్థానాల్లో విజయకేతనం ఎగుర వేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని, కేంద్రంలో ఈ దఫా ఇందిరమ్మ పాలన రానున్నదని ఆయన జోస్యం చెప్పారు. తెలం గాణ రాష్ట్రంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయ డం కాంగ్రెస్ పార్టీ ఘనతని ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్తా తెలిపారు. తెలంగాణలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ స్థాయిలో ఆర్యవైశ్యును ఏకం చేసి, ఆర్యవైశ్యులకు మేలు జరిగేలా కాంగ్రెస్ పెద్దలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీలకు విన్నవిస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి, లోక్ సభ ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ను గెలిపిస్తామని తెలిపారు. ఆరు గ్యారెంటీల పథకం అమలు నచ్చి, కాంగ్రెస్ లో చేరినట్లు ఆయన వివరించారు. తెలంగాణ యూత్ వైశ్య ఫెడరేషన్ అధ్యక్షుడు కట్టా రవికుమార్, ఐవీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పబ్బా చంద్రశేఖర్, కటకం శ్రీనివాస్, నరేష్ గుప్తా, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సాంబు పాండు గుప్తా, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చింతల రజనీకాంత్, 33 జిల్లాల వైశ్య నాయకులు, ఉప్పల యువసేన నాయకులు, బీసీ, మైనార్టీ నాయకులు మహ్మద్, బాషా, ఆసీఫ్ సహా దాదాపు 500 మందికి పైగా కాంగ్రెస్ గూటికి చేరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ టూరిజం అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామ్ మోహన్ గౌడ్ తదితరులు పాల్గొని, పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు.

# రాబోయే 20ఏళ్ల వరకు
# రాహులే ప్రధాని

కోసమే తెచ్చామని మోదీ చెబుతున్నారని, అదే నిజమైతే సుప్రీంకోర్టు ఈ వ్యవస్థను ఎందుకు రద్దు చేసిందని ప్రశ్నించారు. పారదర్శకత ఉంటే ఎలక్టోరల్ బాండ్స్ కొన్న వారిని, ముఖ్యంగా బీజేపీకి డబ్బులు ఇచ్చిన వారి పేర్లను ఎందుకు బయటపెట్టడం లేదన్నారు. ఎలక్టోరల్ బాండ్స్ ప్రపంచంలోనే అతి పెద్ద దోపిడీ పథకమన్నారు రాహుల్.

# పార్టీ అధిష్ఠానం నిర్ణయం మేరకు నడుచుకుంటాను

### అమేఠీ నుంచి పోటీపై రాహుల్ గాంధీ స్పందన

**లఖ్‌నవూ(జనంసాక్షి):**ఐదేళ్ల కిందటి వరకు కాంగ్రెస్ కంచుకోట అయిన అమేఠీ నియోజకవర్గం నుంచి ఈసారి అగ్రనేత రాహుల్ గాంధీ పోటీ పడుతున్నారా..?లోక్‌సభ ఎన్నికల హడావుడి మొదలైన నాటి నుంచి ఈ ప్రశ్న వినిపిస్తూనే ఉంది. తాజాగా మీడియా నుంచి రాహుల్‌కు ఇదే ప్రశ్న ఎదురైంది."వెరీ గుడ్..ఇది భాజపా ప్రశ్న. పార్టీకి చెందిన సెంట్రల్ ఎలక్షన్ కమిటీ కాంగ్రెస్ అధ్యక్షుడి ఆదేశాలకు అనుగుణంగా నేను వ్యవహరిస్తాను. ఆ నిర్ణయాలు సీఈసీలో తీసుకుంటారు" అని రాహుల్ వెల్లడించారు. ఆ స్థానానికి ఆయన వరుసగా 15 ఏళ్లపాటు ఎంపీగా ప్రాతినిధ్యం వహించారు. అయితే, 2019 లోక్‌సభ ఎన్నికల్లో భాజపా నాయకురాలు స్మృతి ఇరానీ చేతిలో ఓటమిపాలయ్యారు.ఇదిలా ఉంటే.. యూపీలో సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్‌తో కలిసి నేడు రాహుల్ మీడియాతో ముచ్చటించారు. "15-20రోజుల క్రితం భాజపా 180 సీట్లు గెలుస్తుందని నేను అనుకున్నాను. ఇప్పటి పరిస్థితి చూస్తుంటే.. 150 రావొచ్చని భావిస్తున్నాను. మాకు ఆదరణ పెరుగుతోందని అన్ని రాష్ట్రాల నుంచి నివేదికలు వస్తున్నాయి. ఇక్కడ గట్టి మిత్రపక్షం ఉంది" అని అన్నారు. అలాగే ఎలక్టోరల్ బాండ్లు అతిపెద్ద దోపిడీ పథకమని విమర్శించారు.

# మోదీ వేవ్ ఉందనే భ్రమలో ఉండకండి

### భాజపా అభ్యర్థి నవనీత్ రాణా వ్యాఖ్యలు

**ముంబయి(జనంసాక్షి):**'మోదీ వేవ్ లేదు' అంటూ భాజపా అభ్యర్థి నవనీత్ రాణా అన్నట్టుగా ఉన్న వీడియో ఒకటి వైరల్‌గా మారింది. మహారాష్ట్రలోని తన సిటింగ్ నియోజకవర్గం అమరావతిలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. ఇదికాస్తా ప్రత్యర్థులకు అస్త్రంగా మారింది."పంచాయతీ ఎన్నికల మాదిరిగానే ఈ ఎన్నికల్లోనూ పోరాడాలి. మధ్యాహ్నం 12 కల్లా ఓటర్లందరినీ బూత్‌కు తీసుకురావాలి. మోదీ వేవ్ ఉందనే భ్రమలో ఉండకండి. 2019లో కూడా మోదీ వేవ్ ఉంది. కానీ నేను అప్పుడు స్వతంత్ర అభ్యర్థిగా గెలిచాను" అని ఆమె అన్నారు. గత లోక్‌సభ ఎన్నికల్లో ఎన్‌సీపీ మద్దతుతో అమరావతి నుంచి ఆమె విజయం సాధించారు. ఇదిలాఉంటే.. ఈ వీడియోపై ఎన్‌సీపీ(శరద్‌పవార్), శివసేన(యూబీటీ) విమర్శలు గుప్పించాయి. భాజపా క్యాడర్‌లో భయం నెలకొని ఉందన్నాయి. "మోదీ వేవ్ గురించి మర్చిపోండి. ఆయన తన సొంత స్థానాన్ని గెలుచుకోగలరా లేదా అన్నది కూడా ప్రశ్నే. భాజపా దేశవ్యాప్తంగా 45 స్థానాలు మాత్రమే గెలుస్తుందని ఇప్పటికే మన అధినేత(ఉద్ధవ్ ఠాక్రే) చెప్పారు. చివరకు ఆ పార్టీ నేతలు బహిరంగంగా నిజాలు చెప్తున్నారు" అని శివసేన(యూబీటీ) నాయకుడు సంజయ్ రౌత్ వ్యాఖ్యలు చేశారు.అయితే ఈ వివాదంపై నవనీత్ వివరణ ఇచ్చారు. ప్రతిపక్షాలు తన ప్రసంగాన్ని వక్రీకరించాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. "మోదీ నేతృత్వంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయో ప్రజలకు తెలుసు. ఇప్పుడు, ఎప్పుడూ మోదీ వేవ్ ఉంటుంది. ఆయన చేసిన పని, ఇచ్చిన హామీలు చెప్పి ఓట్లు అడుగుతున్నాం. 400 సీట్ల లక్ష్యాన్ని చేరుకుంటాం" అని వెల్లడించారు.



# రాష్ట్రమంతటా సాధారణ వర్షపాతం

### మంచి వర్షాలు కురుస్తాయన్న వాతావరణశాఖ

**హైదరాబాద్(జనంసాక్షి):**రానున్న వానాకాలంలో రాష్ట్రమంతటా సాధారణ వర్షపాతం మించి అధిక వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ అంచనా వేస్తోంది. ముఖ్యంగా తూర్పు తెలంగాణ జిల్లాలైన ఉమ్మడి ఖమ్మం, ములుగు, భూపాలపల్లి, వరంగల్, హనుమకొండతోపాటు నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లోని కొంత భాగంలో అధిక వర్షపాతం నమోదవుతుందని తెలిపింది. ఈ మేరకు జూన్- సెప్టెంబరు నెలల మధ్య వర్షాల ప్రభావంపై హైదరాబాద్ వాతావరణశాఖ నివేదిక విడుదల చేసింది. 'ఎల్ నినో' పరిస్థితులు జూన్ నాటికి పూర్తిగా బలహీనపడతాయి. లానినా పరిస్థితులు జులైలో పుంజుకుంటాయి. నైరుతి రుతుపవనాలు జూన్ 8, 11వ తేదీల మధ్య రాష్ట్రంలోకి ప్రవేశిస్తాయని భావిస్తున్నాం.

# కేసీఆర్‌పై కేసు నమోదు

నోటీసులు ఇచ్చింది. గురువారం 18వ తేదీ లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించింది. గురువారం ఉదయం 11 గంటలలోగా కేసీఆర్ వివరణ ఇవ్వాల్సి ఉంది. ఈ మేరకు బుధవారం ఈసీ నోటీసులు ఇచ్చింది. సిరిసిల్ల సభలో సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కేసీఆర్‌పై కాంగ్రెస్ నేత నిరంజన్ రెడ్డి ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయగా కేసీఆర్‌కు ఈసీ నోటీసులు జారీ చేసింది. గతసారి కూడా అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రతిపక్ష పార్టీలపై కేసీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేశారని అప్పట్లో ఈసీకి ఫిర్యాదు చేశారు. దీంతో ఎలక్షన్ కమిషన్ సీరియస్ అయింది. కేసీఆర్, కేటీఆర్ కు కూడా నోటీసులు జారీ చేసింది. తాజాగా పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అనుచిత వ్యాఖ్యలతో అన్ని రాజకీయ పార్టీలు ముందుకు వెళుతుండడంతో ఈసీ సీరియస్‌గా ఉంది. ఈ నేపథ్యంలో సిరిసిల్లలో కేసీఆర్ నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో కాంగ్రెస్, సీఎం రేవంత్ రెడ్డిపై కేసీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేశారు. గురువారం నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కానుంది. తెలంగాణలో 17 పార్లమెంట్ స్థానాలకు ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేయనుంది. అభ్యర్థులు దరఖాస్తు చేసుకోడానికి ఏప్రిల్ 25 వరకు అవకాశముంది. మే 13న పోలింగ్... జూన్ 4న ఫలితాలు వెలువడనున్నాయి. ఎన్నికల నిర్వహణ కోసం ఎలక్షన్ కమిషన్ అన్ని ఏర్పాట్లు చేసింది. కాగా షెడ్యూల్ విడుదల అయిన నాటి నుంచి పోలీసులు దాదాపు రూ. వంద కోట్లకు పైగా నగదు సీజ్ చేశారు. ఇప్పటికే 17 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ, బీఆరెస్ పార్టీలు ప్రకటించాయి. అధికారి పార్టీ కాంగ్రెస్ 14 చోట్ల అభ్యర్థులను ఖరారు చేసింది.

# కలుషిత ఆహారం తిని విద్యార్థి మృతి

**భువనగిరి(జనంసాక్షి):**భువనగిరి సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో కలుషిత ఆహారం వల్ల తీవ్ర అస్వస్థతకు గురైన విద్యార్థి ప్రశాంత్(12) మంగళవారం రాత్రి మృతిచెందాడు. యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం జిబ్లక్‌పల్లికి చెందిన మహేశ్ కుమారుడు ప్రశాంత్ ఆరో తరగతి చదువుతున్నాడు. ఈ నెల 12న కలుషిత ఆహారం వల్ల సుమారు 30 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ప్రశాంత్ పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో 13న హైదరాబాద్ తరలించారు. ప్రైవేట్ ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడి మంగళవారం రాత్రి ప్రాణాలు కోల్పోయాడు. అస్వస్థతకు గురైన వారిలో సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రిలో ముగ్గురు, ఉస్మానియాలో ఇద్దరు, భువనగిరి జిల్లా ఆసుపత్రిలో ఏడుగురు చికిత్స పొందుతున్నారు. ఘటనకు బాధ్యుడిగా ప్రిన్సిపల్ శ్రీరాముల శ్రీనివాస్‌ను సస్పెండ్ చేస్తూ గురుకులాల సంస్థ కార్యదర్శి సీతాలక్ష్మి ఉత్తర్వులు జారీ చేశారు. వైస్ ప్రిన్సిపల్ రాముకు బాధ్యతలు అప్పగించారు. ఇదిలావుంటే గురుకుల పాఠశాలలో ఆ పసి బాలుడి చావు ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే అని బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. భువనగిరి ప్రభుత్వ గురుకుల పాఠశాలలో జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటనపై మాజీ గురుకుల పాఠశాల కార్యదర్శి బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పందించారు. ఇంతకంటే ఇంకేమైనా ఘోరం ఉంటదా? అని ప్రశ్నించారు. గురుకుల పాఠశాలల్లో క్షేత్ర స్థాయి నియంత్రణ లోపించిందని, వ్యవస్థను చక్కదిద్దండి అని తాను ఎన్నోసార్లు వేడుకున్నా సిఎం రేవంత్ గుండె కరగడం లేదని విమర్శలు గుప్పించారు. కెసిఆర్ హయాంలో ప్రవేశపెట్టిన పనేషియా కమాండ్ సెంటర్ నేడు నిరాదరణకు గురైందని, 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఎలా నిరాదకరణకు గురైందో ఈ వ్యవస్థ కూడా అంతే అయిందని దుయ్యబట్టారు. పాఠశాలల్లో కౌన్సిలర్లు పెట్టమని వేడుకున్న కరుణించే నాధుడే లేడని, గత నాలుగు నెలలు ప్రతీకార రాజకీయాలకు మాత్రమే కాంగ్రెస్ పరిమితమైందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధ్వజమెత్తారు. పేద బిడ్డల కడుపుల్లో విషమెట్ల పడుతున్నదో తెలిసే అవకాశమే లేదని, ఈ చేతకాని కాంగ్రెస్‌ను అర్జంటుగా ఇంటికి పంపిద్దామని పిలుపునిచ్చారు. మన బిడ్డల ప్రాణాలను మనం కాపాడుకుందామని రండి అని కోరారు.

# 'తొలి' పోరు ప్రచారానికి తెర

ఒకేరోజు పోలింగ్ జరగనుంది. రాజస్థాన్ 12, ఉత్తర్‌ప్రదేశ్ 8, మధ్యప్రదేశ్ 6, మహారాష్ట్ర, అస్సాం, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో అయిదు చొప్పున, బిహార్‌లో నాలుగు, పశ్చిమ బెంగాల్‌లో మూడు, అరుణాచల్ ప్రదేశ్, మణిపుర్, మేఘాలయాల్లో రెండు చొప్పున, ఛత్తీస్‌గఢ్, మిజోరం, నాగాలాండ్, సిక్కిం, త్రిపుర, అండమాన్ నికోబార్, జమ్మూ కశ్మీర్, లక్షద్వీప్, పుదుచ్చేరిలలో ఒక్కో లోక్‌సభ స్థానానికి ఏప్రిల్ 19న పోలింగ్ జరగనుంది.తొలిదశ పోలింగ్‌లో భాగంగా మొత్తం ఎనిమిది మంది మంత్రులు, ఇద్దరు మాజీ ముఖ్యమంత్రులు, ఓ మాజీ గవర్నర్ పోటీలో ఉన్నారు. నాగ్‌పుర్ స్థానం నుంచి బరిలో ఉన్న కేంద్ర రోడ్డు, రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ.. హ్యాట్రిక్ కొట్టాలని చూస్తున్నారు.

ఏడుసార్లు ఎంపీగా పనిచేసిన విలాస్ ముత్తెంవార్‌ను 2014 ఎన్నికల్లో ఓడించిన ఆయన.. 2019లో ప్రస్తుత మహారాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ నానా పటోల్‌పై 2.16 లక్షల మెజార్టీతో గెలుపొందారు. అరుణాచల్ వెస్ట్ నుంచి కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు పోటీలో ఉన్నారు. 2004 నుంచి వరుసగా మూడుసార్లు గెలుపొందారు. ఆయన ప్రత్యర్థిగా మాజీ సీఎం, కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు నబం తుకీ బరిలో ఉన్నారు. అస్సాంలోని డిబ్రూగఢ్ స్థానం నుంచి కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్ పోటీ చేస్తున్నారు. న్యాయశాఖ మంత్రి అర్జున్ మేఘవాల్, ఎల్.మురుగన్ వంటి ప్రముఖులు బరిలో ఉన్నారు. త్రిపురలో రెండు స్థానాలుండగా, వెస్ట్ త్రిపుర నుంచి మాజీ సీఎం బిప్లవ్ కుమార్ దేవ్ పోటీలో ఉన్నారు. తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్.. చెన్నై సౌత్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు

# బీజేపీకి 150సీట్లు దాటవు

నల్లధనాన్ని అరికట్టడమే లక్ష్యంగా ఈ పథకాన్ని రూపొందించినట్లు ప్రధాని తెలిపారు. దర్యాప్తు సంస్థల ద్వారా ఎలక్టోరల్ బాండ్లను కొనుగోలు చేసిన 16 కంపెనీలు ఇచ్చిన మొత్తం విరాళాలలో కేవలం 37 శాతం మాత్రమే బీజేపీకి, మిగతా 63 శాతం ప్రతిపక్ష పార్టీలకు చేరాయని మోదీ వివరించారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తున్నాయని రాహుల్ ఆరోపించారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య వ్యవస్థను నాశనం చేసేందుకు ఒకవైపు ఆర్ఎస్ఎస్, బీజేపీ ప్రయత్నిస్తున్నాయి. మరోవైపు ఇండియా కూటమి, కాంగ్రెస్ పార్టీలు రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు ప్రయత్నిస్తున్నాయని రాహుల్ చెప్పారు. ఈ ఎన్నికలలో నిరుద్యోగం అతిపెద్ద సమస్య కాగా రెండో సమస్యగా ద్రవ్యోల్బణం ఉందన్నారు. కానీ ఈ సమస్యలపై ప్రధాని గానీ, బీజేపీ గానీ మాట్లాడడం లేదని విమర్శించారు.

**'పేదరికం' వ్యాఖ్యలపై రాహుల్ క్లారిటీ**

తాను చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వివరణ ఇచ్చారు. ప్రధాని మోదీ విమర్శలు చేయడంతో రాహుల్ నుంచి స్పందన వచ్చింది.ఇటీవల రాజస్థాన్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో రాహుల్ మాట్లాడుతూ.. 'కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారి ఖాతాల్లో ప్రతీ ఏటా రూ.లక్ష వస్తూనే ఉంటుంది. చిటికెలో భారత్ నుంచి పేదరికాన్ని తొలగిస్తాం" అని వ్యాఖ్యలు చేశారు. దీనిపై మోదీ చెణుకులు విసిరారు. "ఒక్క వేటుతో పేదరికాన్ని మాయం చేసే రాజ మాంత్రికుడు" అంటూ అభివర్ణించారు. "ఇన్నేళ్లుగా ఈ రాకుమారుడు ఎక్కడ ఉన్నారు? ఆయన నాన్నమ్మ (ఇందిరా గాంధీ) 50 ఏళ్ల క్రితమే గరీబీ హఠావో నినాదం ఇచ్చిన విషయం ప్రజలకు తెలుసు" అంటూ రాహుల్ పేరు ప్రస్తావించకుండానే చురకలు వేశారు. ఈ క్రమంలో రాహుల్ నుంచి స్పందన వచ్చింది. "ఒకే దెబ్బకు దారిద్ర్యం తొలగిపోతుందని ఎవరూ చెప్పలేదు. కానీ అధికారంలోకి వస్తే మేము ఆ దిశగా మెరుగైన చర్యలు తీసుకోగలం" అంటూ తనపై వచ్చిన విమర్శలకు స్పష్టత ఇచ్చారు.

# డ్రగ్స్ విక్రయిస్తున్న ఇద్దరు విద్యార్థుల అరెస్ట్



**హైదరాబాద్(జనంసాక్షి):**మాదాపూర్‌లో డ్రగ్స్ విక్రయిస్తున్న ఇద్దరు ఇంజినీరింగ్ విద్యార్థులను ఎస్‌వోటీ పోలీసులు అరెస్టు చేశారు. ఏపీలోని రాజమహేంద్రవరానికి చెందిన గుత్తులు శ్యామ్‌బాబు, కాటూరి సూర్యకుమార్‌లను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ.4.2 లక్షల విలువ చేసే 28 గ్రాముల ఎండీఎంఏ, రెండు ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. బెంగళూరులోని కీలక నిందితుడు సోల్‌మెన్ నుంచి వీరు డ్రగ్స్ తీసుకొచ్చి.. రాజమహేంద్రవరంలో విద్యార్థులకు అధిక ధరకు విక్రయిస్తున్నట్టు దర్యాప్తులో తేలింది. నిందితులిద్దరూ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కుమారులని పోలీసులు తెలిపారు. ఉన్నత చదువులకోసం బెంగళూరుకి వెళ్లి డ్రగ్స్ దందాలో దిగారని పేర్కొన్నారు. దర్యాప్తు నిమిత్తం డ్రగ్స్‌తో సహా నిందితులను మాదాపూర్ పోలీసులకు అప్పగించినట్టు చెప్పారు.

# ఎన్నికల వేళ కీకల నేతల ఫోన్ల ట్యాప్

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**లోక్‌సభ ఎన్నికల వేళ కేంద్ర ఏజెన్సీలు తమ అభ్యర్థులు, కీలక నేతలు, మిత్రులు, సన్నిహిత బంధువుల ఫోన్లను ట్యాప్ చేస్తున్నట్టు డీఎంకే సంచలన ఆరోపణలు చేసింది. ఈ మేరకు ఎన్నికల సంఘానికి తమిళనాడు డీఎంకే నేత ఆర్ఎస్ భారతి ఒక లేఖలో ఫిర్యాదు చేశారు. 'కేంద్రం అధీనంలోని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ), సీబీఐ, ఐటీ (ఇన్‌కమ్ టాక్స్), ఇతర ఏజెన్సీలు అక్రమంగా తమ అభ్యర్థులు, కీలక నేతలు, మిత్రులు, సన్నిహితుల ఫోన్లను ట్యాప్ చేస్తున్నాయి.

# 'ఇండియా' కూటమి గెలిస్తే సీఏఏ, ఎన్‌ఆర్‌సీలను రద్దు చేస్తాం

### మమత

**సిల్చార్(జనంసాక్షి):** యావత్ దేశాన్ని భాజపా ఓ నిర్బంధ శిబిరంగా మార్చేసిందని తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఆరోపించారు. విపక్ష కూటమి 'ఇండియా' కేంద్రంలో అధికారంలోకి వస్తే సీఏఏ, ఎన్‌ఆర్‌సీలను రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఆమె అస్సాంలో తమ పార్టీ అభ్యర్థుల తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా దీదీ మాట్లాడుతూ.. మూడోసారి గనక ప్రధాని నరేంద్రమోదీ అధికారంలోకి వస్తే దేశంలో ప్రజాస్వామ్యం ఉండదు.

# జాబిల్లిపై కాలుపెట్టడమే లక్ష్యం


సొసైటీ ఆఫ్ ఇండియా నిర్వహించిన కార్యక్రమంలో ఇస్రో ఛైర్మన్ పాల్గొన్నారు. ఈసందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. 'చంద్రయాన్-3 విజయవంతమైంది. దాన్నుంచి డేటాను సేకరించి శాస్త్రీయ అధ్యయనం చేస్తున్నాం. ఇక, జాబిల్లిపై భారతీయుడు అడుగుపెట్టేంతవరకు చంద్రయాన్ సిరీస్‌లను కొనసాగించాలని అనుకుంటున్నాం. అంతకంటే ముందు ఇంకా చాలా సాంకేతికతలపై పట్టు సాధించాలి. అక్కడికి వెళ్లి తిరిగి రావడంపై పరిశోధనలు చేయాలి. తదుపరి మిషన్‌లో దీన్ని ప్రయత్నిస్తాం అని వెల్లడించారు.భారత్ త్వరలో చేపట్టబోయే గగన్‌యాన్ గురించి సోమనాథ్ మాట్లాడారు. 'దీనికంటే ముందు ఈ ఏడాది ఓ మానవరహిత మిషన్‌ను చేపట్టనున్నాం. ఏప్రిల్ 24న ఎయిర్‌డ్రాప్ వ్యవస్థను పరీక్షించనున్నాం. ఆ తర్వాత వచ్చే ఏడాది మరో రెండు మానవరహిత యాత్రలను చేపట్టబోతున్నాం. అన్నీ అనుకూలిస్తే 2025 చివరికి గగన్‌యాన్ ప్రయోగం చేపడతాం అని పేర్కొన్నారు. గగన్‌యాన్ మిషన్ కోసం ఇప్పటికే నలుగురు వ్యోమగాములను ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. ఇటీవల ఈ ప్రాజెక్టులో ఇస్రో కీలక ముందడుగు వేసింది. మనుషులను సురక్షితంగా తీసుకెళ్లడానికి అనువైన అఇ20 క్రయోజనిక్ ఇంజిన్‌ను సిద్ధం చేసింది. ఈ ప్రయోగంతో వ్యోమగాములను 400 కిలోమీటర్ల ఎత్తులో భూకక్ష్యలోకి పంపుతారు. ఇందుకోసం ఎల్‌వీఎం-మార్క్3 రాకెట్‌ను ఉపయోగించనున్నారు. దాదాపు 3 రోజుల తర్వాత భూమికి తిరిగొస్తారు. తిరుగు ప్రయాణంలో వ్యోమనౌక సముద్ర జలాల్లో ల్యాండ్ అవుతుంది.

# మోదీ గ్యారెంటీని జనం నమ్ముతున్నారు


వచ్చేది. గతంలో ఇక్కడ మొబైల్ టవర్లు పనిచేసేవి కావు. ప్రస్తుతం మేమిక్కడ 5జీ కనెక్టివిటీ కోసం పనులు చేపట్టాం అని వివరించారు. మా ప్రభుత్వ చర్యల వల్ల ఇక్కడ మొబైల్ బిల్లు నెలకు రూ.500కు తగ్గింది. ఇదే కాంగ్రెస్ ఉంటే నెలకు రూ.5వేల రూపాయల బిల్లు వచ్చేది. ఈశాన్య రాష్ట్రాలను అవినీతికి హబ్‌గా కాంగ్రెస్ మార్చింది. త్రిపుర భవిష్యత్తును కమ్యూనిస్టులు పూర్తిగా పాడు చేశారు'అని మోదీ మండిపడ్డారు. కాంగ్రెస్ అనుసరించే 'లూట్ ఈస్ట్ పాలసీ'లో లూట్.. దోపిడీ ఉందని సెటైర్లు వేశారు. తమది యాక్ట్ ఈస్ట్ పాలసీ అని, చెప్పింది చేస్తాం అని ప్రధాని మోదీ వివరించారు. గతంలో త్రిపురలో మొబైల్ టవర్స్ సరిగా పనిచేసేవి కాదని ప్రధాని మోదీ గుర్తుచేశారు. ఇప్పుడు రాష్ట్రంలో 5జీ నెట్ వర్క్ చక్కగా వస్తుందని వివరించారు. నాణ్యమైన నెట్ వర్క్ అందిస్తూ.. నెలకు మొబైల్ బిల్ అందుబాటులో అందజేస్తున్నామని తెలిపారు. ఎంత నెట్ వాడినప్పటికీ నెలకు రూ.400 నుంచి రూ.500 వరకు బిల్ వస్తుందని వివరించారు. ఇలాంటి ఉత్తమ నెట్ మీకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.4 వేల నుంచి రూ.5 వేల వరకు ఛార్జీ చేసేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఈశాన్య రాష్ట్రాలను అవినీతి మయం చేసిందని ప్రధాని మోదీ విరుచుకుపడ్డారు. ఈశాన్య రాష్ట్రాల ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీ పాటు పడలేదని విమర్శించారు. తర్వాత కమ్యూనిస్టులు మరింత నాశనం చేశారని మండిపడ్డారు. దేశంలో 3 కోట్ల నూతన గృహాలు నిర్మించబోతున్నామని పేర్కొన్నారు. త్రిపురలో పేద ప్రజలకు అందులో భాగస్వామ్యం ఉంటుందని హామీ ఇచ్చారు.

# నిజామాబాద్‌లో వేడెక్కిన రాజకీయం

- పోటాపోటీగా ముగ్గురు అభ్యర్థుల ప్రచారం
- 19న నామినేషన్ వేయనున్న అర్వింద్
- 22న జీవన్ రెడ్డి నామినేషన్ కార్యక్రమం



**నిజామాబాద్, ఏప్రిల్17 (జనంసాక్షి) :** లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ ఈ నెల 18న విడుదల కానుండడంతో నిజామాబాద్ పరిధిలో రాజకీయం వేడెక్కింది. ఎన్నికల తేదీ సమీపిస్తున్న కొద్దీ రాజకీయాలు వేడెక్కుతు న్నాయి. అభ్యర్థులు ప్రత్యర్థులపై ఘాటైన విమర్శలు చేస్తున్నారు. ప్రత్యర్థి పార్టీ విధానాలను ప్రశ్నిస్తూ సవాళ్లు విసురుతున్నారు. ఇందుకు పార్టీ సమావేశాలే కాకుండా విలేకర్ల సమావేశాలు, ప్రసార మాధ్యమాల్లో ఇంటర్వ్యూలను వేదికగా చేసుకుంటున్నారు. సామాజిక మాధ్యమాల్లోనూ ప్రత్యర్థుల వైఫల్యాలు, తమకు అవకాశం ఇస్తే ఏం చేస్తామనే విషయాలు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. మూడు పార్టీలు వ్యూహాత్మకం గా ప్రచారం సాగిస్తున్నాయి. ప్రధానంగా పార్టీ శ్రేణులను సమాయత్తం చేయటంపైనే దృష్టిసారించాయి. ఇకపై జనంలోకి వెళ్లే విధంగా ప్రచార కార్యాచరణ అమలు చేయనున్నాయి. ఇందుకోసం పార్టీలు పార్లమెంటు నియోజకవర్గంలోని అసెంబ్లీ సెగ్మెంట్లకు సమన్వయ కమిటీలను వేస్తున్నాయి. ఆయా కమిటీలు మండలాల వారీగా ఉన్న కమిటీలతో సమన్వయం చేసుకుంటూ ప్రచార పర్వాన్ని ఉధృతం చేయనున్నట్లు తెలుస్తోంది. నామపత్రాల దాఖలు తర్వాత ప్రచార సామగ్రి మండలాల వారీగా పంపిణీ చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేశారు. పోటీ చేస్తున్న ముగ్గురు అబ్యర్థులు పోటాపోటీగా ప్రచారంలో దూసుకు పోతున్నారు. బిజెపి నుంచి ప్రస్తుత ఎంపి ధర్మపురి అర్వింద్, కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, బిఆర్ఎస్ నుంచి బాజిరెడ్డి గోవర్ధన్ పోటీలో ఉన్నారు. నోటిఫికేషన్ విడుదలతో గురువారం నుంచే నామినేషన్ల దాఖలు పక్రియ ప్రారంభమ వుతుంది. నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి మూడు ప్రధాన పార్టీల తరఫున బరిలోకి దిగుతున్న అభ్యర్థులు ఇప్పటికే ఓట్ల సమరానికి సన్నద్ధమయ్యారు. నిత్యం పార్టీ శ్రేణులతో సమావేశమవుతూ అస్త్రశస్త్రాలు సిద్ధం చేసుకుంటున్నారు. భాజపా, భారాస అభ్యర్థులు 19వ తేదీన, కాంగ్రెస్ అభ్యర్థి 22న నామినేషన్ దాఖలు చేసేందుకు నిర్ణయించుకున్నారు. ఇందుకు ఆయా పార్టీల నాయకత్వం ఏర్పాట్లు చేస్తోంది. భాజపా అభ్యర్థి ధర్మపురి అర్వింద్ ఈ నెల 19న పేరు, బలం ఆధారంగా నామినేషన్ దాఖలు చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమం సాదాసీదాగా ఉండనుంది. ఈ నెల 25న మరోమారు ర్యాలీగా వెళ్లి నామపత్రాలు దాఖలు చేసేందుకు ఏర్పాట్లు చేసుకుం టున్నారు. ఆ రోజు ర్యాలీ, సభ ఉండ నుందని సమాచారం. మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ ముఖ్యఅతిథిగా హాజరవుతారని సమాచారం. భారాస అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ కూడా 19వ తేదీనే నామినేషన్ దాఖలు చేయనున్నారు. భారాస నేత, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు హాజరవుతారని చెబుతున్నారు. 22న కాంగ్రెస్ అభ్యర్థి తాటిపర్తి జీవన్‌రెడ్డి నామినేషన్ వేయనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, కాంగ్రెస్ పెద్దలు హాజరవుతారని తెలుస్తోంది. పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో రెండు బహిరంగ సభలు నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఇందులో ఒకటి అభ్యర్థి నామినేషన్ రోజునే నిజామాబాద్ నగరంలో నిర్వహించాలనే ఆలోచన జిల్లా పార్టీ చేస్తోంది. ఆ రోజు వీలుకాకుంటే సభ తేదీ మారే అవకాశం ఉంది.



# గురుకులాలపై సీఎం వివక్ష

- విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా పట్టించుకోవడం లేదు
- బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్

**హైదరాబాద్, ఏప్రిల్ 17 (జనంసాక్షి) :** సీఎం రేవంత్‌రెడ్డి గురుకుల పాఠశాల పట్ల వివక్ష చూపుతున్నారని బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ అన్నారు. తెలంగాణ భవన్‌లో బుధవారం విలేకరులతో మాట్లాడారు. విద్యార్థులు ఆత్మహత్యలు చేకుంటున్నారని, అయినా విద్యాశాఖపై సమీక్షలు చేయడం లేదని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలోనే విద్యార్థుల బలిదానాలు జరిగాయని, సంక్షేమ శాఖలన్నీ ముఖ్యమంత్రి దగ్గర వున్నాయని, గురుకుల పాఠశాలల్లో నాసిరకం భోజనాలు పెడుతున్నారని తెలిపారు. శ్రీచైతన్య, నారాయణ కాలేజీల్లో ఫీజులు భారీగా పెంచారని, కేసీఆర్ గురించి మాట్లాడిన వాళ్లంతా కనుమరుగు అయ్యారని తెలిపారు. మంత్రి పదవి కాపాడుకోవడం కోసం వెంకట్ రెడ్డి తాపత్రయపడుతున్నారని, రేవంత్ రెడ్డి ప్రాపకం కోసం కోమటి రెడ్డి బ్రదర్స్ వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కోమటిరెడ్డి బ్రదర్స్ కు క్రెడిబిలిటీ లేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత కోమటిరెడ్డి మంత్రి పదవి పోవడం ఖాయమన్నారు.



## నామినేషన్ల ప్రక్రియ
# జాగ్రత్తగా నిర్వహించాలి

- వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య

**వరంగల్ ప్రతినిధి, ఏప్రిల్ 17(జనం సాక్షి) :** నామినేషన్ల స్వీకరణలో సిబ్బంది జాగ్రత్తగా విధులు నిర్వహించాలని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా నామినేషన్ల ప్రక్రియ పూర్తి చేయాలని 15 -వరంగల్ ఎస్సి పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో సమావేశ మందిరంలో నిర్వహించిన మాక్ (ట్రయల్) నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్లు దాఖలు చేసే అభ్యర్థులు సమర్పించే బ్యాంకు ఖాతా, ఫొటోగ్రాఫ్, ప్రతిపాదకులు తదితర అంశాలకు సంబంధించి సూచనలు చేశారు. నామినేషన్లపై సిబ్బందికి సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ చెప్పారు. ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్‌ను పరిశీలించి, ప్రతిరోజూ ఎన్నికల సంఘానికి పంపే నివేదికలను నిశితంగా పరిశీలించి పంపాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ఓ శ్రీనివాస్, కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్, తహసీల్దార్లు ఇక్బాల్, విజయ్ సాగర్, డిటి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాముడి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలి

- ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ అభ్యర్థి కావ్య



**స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 17 (జనం సాక్షి) :** శ్రీరాముడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. స్టేషన్ ఘనపూర్ మండలంలోని తాటికొండ గ్రామానికి కిలోమీటర్ల దూరంలో గుట్టపైనున్న శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీరామ నవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. చుట్టూ పక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కల్యాణాన్ని తిలకించి దేవుడిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. ఈ సీతారాముల కల్యాణానికి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి, వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థాన చైర్మన్, పాలక మండలి సభ్యులు, అర్చకులు కడియం శ్రీహరికి, ఎంపీ అభ్యర్థి కావ్యకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అర్చకులు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం అక్కడికి విచ్చేసిన భక్తులు, చిన్నారులతో మమేకమై వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్ ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ ప్రజలందరూ పాడి పంటలతో,అష్టైశ్వర్యాలతో సుఖ శాంతులతో ఉండాలని భగవంతుడు దీవించాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకన్న, రాపోలు మధుసూదన్ రెడ్డి, దేవస్థాన చైర్మన్ పందుగ బద్రి, వైస్ చైర్మన్ ఎడమ కుమార్, డైరెక్టర్స్ బూరుగు శ్రీనివాస్, భానోత్ అనిల్, అక్కనపల్లి రామునర్స్, దూదిపాల యాదవ రెడ్డి, నలిమలేఏలియా, గూడ నరేందర్, పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల నరేందర్ రెడ్డి, నాయకులు ఎడమ కట్ట మాల్లు, పొన్నం రఘు, ఐలోని సుధాకర్, తాటికొండ సంపత్ కుమార్, చల్ల తిరుపతి, మార్క శ్రీనివాస్, ఐలోని రాజు, సుమన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని చాగల్లు గ్రామంలో శ్రీరామనవమి పర్వదిన శుభ సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం హనుమాన్ ఆలయ ప్రాంగణంలోఅంగరంగ వైభవంగా మంగళదాయకంగా కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదములు తీసుకున్నారు. అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో శ్రీ సీతా రామచంద్ర స్వామి పంచలోహ విగ్రహ దాతలు మాజీ సర్పంచ్ పోగుల సారంగపాణి, బూర్ల రమేష్ (చింతపండు), అన్నదాన దాతలు దోమల ప్రభాకర్, హనుమాన్ భక్త మండలి సభ్యులు పాల్గొన్నారు. చాగల్లు గ్రామ దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని తిరుమలనాథ స్వామి దేవస్థానంలో సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణానికి భక్తులు అధిక సంఖ్య లో హాజరై కళ్యాణాన్ని తిలకించి, స్వామివారి దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ధర్మకర్త కలకోట రంగాచార్యులు,అర్చకులు రామానుజాచార్యులు, శేషాచార్యులు తూపురాణి వెంకట శేషాచార్యులు, నరేషాచార్యులు,విగ్రహ దాత సరాబు అంజనేయులు అరుణ దంపతులు, దేవస్థాన చైర్మన్ నీల నరసింహులు, వైస్ చైర్మన్ రేండ్ల సమ్మయ్య, బొజ్జ రాజు, దాతలు, భక్తులు యాద శ్రీనివాస్,బెలిదె వెంకన్న, పాలకుర్తి శ్రీనివాస్, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, మహంకాలి రవీందర్, గన్ను నర్సింహులు, గన్ను శ్రీనివాస్, రమేశ్, గౌరిశెట్టి శ్రీనివాస్, గోలి శ్రీనివాస్, కొండూరి జగదీశ్, డాక్టర్ రామకృష్ణారావు, విజయలక్ష్మి, అలువాల వెంకటేశ్వర్లు, అంబటి హేమంతరాజు, జైహింద్ రాజు, కుంభం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రస్టేషన్‌లో ఉన్న కెసిఆర్

- కాంగ్రెస్ ప్రభుత్వంపై పెడబొబ్బలు: జానా



**హైదరాబాద్, ఏప్రిల్ 17 (జనంసాక్షి) :** కాంగ్రెస్ సర్కార్ ఏడాది కూడా ఉండే పరిస్థితి లేదని మాజీ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి తీవ్రంగా స్పందించారు. కెసిఆర్‌తో పాటు బీఆర్ఎస్ నేతలు ఫ్రస్టేషన్‌లో ఉన్నారని, రేవంత్ సర్కార్ కు ఎలాంటి ధోకా లేదన్నారు. అసెంబ్లీ ఫలితాలే ఎంపీ ఎన్నికల్లో రిపీట్ అవుతాయని స్పష్టంచేశారు. జానారెడ్డి మీడియాతో మాట్లాడుతూ ప్రజలే పట్టు కొమ్మలై కాంగ్రెస్‌కు అండగా నిలిచారన్నారు. ప్రభుత్వాన్ని కూల్చాలని ట్రై చేసేళ్లకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. బీఆర్ఎస్ నేతలకు కాంగ్రెస్‌ను విమర్శించే అర్హత లేదన్నారు. పదేండ్ల పాలనలో వాళ్లు ఏమీ చేయలేదన్నారు. రాజకీయ లబ్దికోసమే గులాబీ పార్టీ ప్రజలను రెచ్చగొడుతోందని, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు శృంగభంగం తప్పదని, తెలంగాణ ఇచ్చిందే కాంగ్రెస్ పార్టీ. ప్రజల మద్దతు మాకే ఉందని జానారెడ్డి అన్నారు.

# పచ్చని పల్లెల్లో ఫైనాన్స్ దందా

- యువతను టార్గెట్ చేస్తూ నయా వ్యాపారం
- వాహనాలు పెట్టుకోని ఫైనాన్స్ ఇస్తున్నా వైనం
- అధిక వడ్డీలతో బజారున పడుతున్నా కుటుంబాలు
- వడ్డీ వ్యాపారుల ఆగడాలతో పల్లెలో చావుమోతలు



**ఖమ్మం రూరల్ మండలం లోని పచ్చని పల్లెల్లో రోజు రోజుకు ఫైనాన్స్ వ్యాపారుల ఆగడాలు మీతి మిరిపోతాన్నాయి. పట్టణ స్థాయి నుంచి గ్రామీణ ప్రాంతాల వరకు వడ్డీ వ్యాపారుల దందా కొనసాగుతున్నది. అధిక వడ్డీలే ధ్యేయంగా యువతను టార్గెట్ చేస్తూ వాహనాలు, వస్తువులు తనఖా పెట్టుకొని అదనపు వడ్డీలకు డబ్బులు ఇస్తూ దేశ భవిష్యత్తును నిర్ణయించాల్సిన యువతను పక్కదారి పట్టిస్తున్నారు. డబ్బులను రుచి చూపిస్తూ చెడు వ్యసనాల వైపు బానిసలను చేస్తున్నారు. కొన్నిసార్లు వడ్డీల విషయంలో డబ్బులు చెల్లించకపోతే గ్యాంగులను తయారు చేసుకొని అమాయక ప్రజలపై భౌతిక దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.**

**– ఖమ్మం రూరల్, ఏప్రిల్ 17 (జనంసాక్షి) :**

మండలంలోని పలు గ్రామాలలో వడ్డీ వ్యాపారుల ఆగడాలకు అంతే లేకుండా పోతుంది. గ్రామాలలో వడ్డీ వ్యాపారుల చేతుల్లోకి చిక్కిన సామాన్య,మధ్య తరగతి కుటుంబాలు గ్రామాలను వదిలి పట్టణాల బాట పడుతున్నారు. అమాయక ప్రజలకు తక్కువ వడ్డీలకు ఆశ చూపించి, వసూలు చేసే ముందు భారీగా వడ్డీ వసూలు చేస్తున్నారు. అమాయక ప్రజలు వడ్డీ వ్యాపారుల మాటలు వినకపోతే ఎలాంటి దాడులు నైనా వారి మీద చేయడానికి వెనకాడడం లేదు.

### భారీగా వడ్డీ వసూళ్లు

మండలంలోని కొన్నేళ్లుగా వడ్డీ వ్యాపారుల మాకు ఎవరు అడ్డు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. అవసరాల కోసం అప్పులు తీసుకున్న వారి నుంచి నిబంధనలకు విరుద్ధంగా భారీ ఎత్తున వడ్డీలు వసూలు చేస్తున్నారు. కొంతమంది కట్టకపోతే వారి ఆస్తులను కూడా స్వాధీనం చేసుకుంటున్నారు. వడ్డీ వ్యాపారాలు చేసే వాళ్ళు ఎటువంటి అనుమతులు లేకుండా లక్షల్లో వ్యాపారాలను నిర్వహిస్తూ, వడ్డీలు రెండు రూపాయల నుంచి పది రూపాయలు ఇరవై రూపాయల వరకు వసూలు చేస్తున్నారు.

> **నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు**
>
> మండలంలోని ఎవరైనా అధిక వడ్డీలకు డబ్బులు ఇచ్చి వేధింపులకు గురి చేసినట్లు ఫిర్యాదు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. ఇప్పటివరకు మండలంలోని ఇలాంటి సంఘటనలు మా దృష్టికి రాలేదని చట్ట విరుద్ధమైన ఆర్థిక లావాదేవీలు ఎవరు నడిపిన శిక్షార్హులే. ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తే సహించం.
>
> **– రూరల్ ఎస్ఐ పి. రామారావు**

అంతేకాకుండా రోజుకో రేటు ఫిక్స్‌డ్ చేస్తు వారం రోజులకు ఒక విధంగా, పది రోజులకు ఒక విధంగా, నెల రోజులకు ఒక విధంగా వసూలు చేస్తూ దందాలకు పాల్పడుతున్నారు. గడువు దాటిందంటే ఫైనాన్స్ వ్యాపారుల నోరు కు ఏది వస్తే ఎంత అంటే అంత వడ్డీ చెల్లించాల్సిందే, అప్పులు ఇచ్చే సమయంలో తక్కువ వడ్డీ పేరు చెప్పి వారికి సంబంధించిన ఆస్తులు తనక పెట్టుకోని, ప్రభుత్వ ఉద్యోగులు అయితే వారి ఏటీఎం కార్డులు షూరిటీలు అదేవిధంగా ఇంకా యువత దగ్గర నుంచి ద్విచక్ర వాహనాలను, ఖరీదైన మొబైల్ ఫోన్లను తాకట్టు పెట్టుకుని డబ్బులు ఇవ్వడం జరుగుతుంది. కొంతమంది వడ్డీ వ్యాపారులు ఏదైనా ఒక వస్తు తనాఖా పెట్టుకొని కొన్ని రోజులుగా గడువు విధించి గడువు తీరిన తర్వాత ఆ వస్తువులను వడ్డీ వ్యాపారులు స్వాధీనం చేసుకుని మరల వేరే వారికి అధిక ధరలకు అమ్మకం చేపడుతున్నారు. ఇప్పటికైనా పోలీస్ అధికారులు వడ్డీ వ్యాపారుల ఆగడాలను అరికట్టి వారి నుంచి వేధింపులకు గురికాకుండా పోలీసు వారు తగిన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ముందస్తు అడ్మిషన్ల కళాశాలలపై చర్యలేవి?

- టిజెఎస్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ కుమార్

(ప్రత్యేక ప్రతినిధి / జనం సాక్షి)



పదో తరగతి పరీక్ష ఫలితాలు రావడానికి ముందే తమ కళాశాలలో అడ్మిషన్ తీసుకుంటే డిస్కౌంట్ ఇస్తామని పిఆర్ఓల ద్వారా విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను మభ్యపెడుతూ అడ్మిషన్ లు చేస్తున్న ప్రముఖ కళాశాలలపై మంచిర్యాల జిల్లా ఇంటర్మీడియట్ అధికారుల దృష్టికి వెళ్లిన ఎందుకు చర్యలు తీసుకోవట్లేదో తెలపాలని, ఒక ప్రకటనలో టీజెఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షులు బచ్చలి ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. ముందస్తు అడ్మిషన్లు చేపడితే కఠిన చర్యలు ఉంటాయని తెలంగాణ ఇంటర్ బోర్డు సెక్రటరీ ప్రకటన చేసిన అవేవి పట్టించుకోకుండా అడ్మిషన్ లు చేపడుతున్న కళాశాలల పై జిల్లా ఇంటర్మీడియట్ అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు. వేసవి తరగతులు నిర్వహించరాదని ఇంటర్ బోర్డు ప్రకటన జారీ చేసిన అవేవీ పట్టించుకోకుండా సమ్మర్ క్లాస్ ల పేరుతో విద్యార్థులను కళాశాలకు రప్పించి రెండో సంవత్సరానికి సంబంధించిన 50% ఫీజు కడితేనే క్లాస్ లకు పర్మిషన్స్ ఇస్తామని విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను మానసికంగా ఆర్థికంగా ఇబ్బంది పెడుతున్న కళాశాలల పై చర్యలు ఎందుకు తీసుకోవట్లేదని ప్రశ్నించారు ప్రభుత్వం మారిన విద్యాశాఖ అధికారుల తీరు మారకపోవడం ప్రైవేట్ కళాశాలలతో లోపాయకార ఒప్పందమా లేక రాజకీయ ఒత్తిళ్ల అని మండిపడ్డారు అనుమతి లేని కళాశాలలో పేరుతో భారీగా ప్రచారాలు నిర్వహిస్తూ ఐఐటి, నిట్ కోచింగ్ ల పేరుతో లక్షలాది రూపాయలు దండుకుంటున్న భోగస కళాశాలలపై మంచిర్యాల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు ఎందుకు తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవట్లేదని మండిపడ్డారు. ఇంటర్మీడియట్ బోర్డ్ అనుమతి లేకుండా ఎలాంటి ప్రచారాలు నిర్వహించరాదని గత సంవత్సరం ఇంటర్ బోర్డు స్పష్టమైన ప్రకటన చేసిన జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులకు ఇది కనిపించడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఇట్టి కళాశాలల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# బుగ్గయిన పల్లెప్రకృతి వనం

- చెట్లను నరికి నిప్పపెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు
- ప్రభుత్వానికి లక్షల్లో నష్టం



**కొత్తగూడ, ఏప్రిల్ 17 (జనంసాక్షి) :** మహబూబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని వేలుబెల్లి గ్రామంలో ఉన్నటువంటి పల్లె ప్రకృతి వనంను ప్రభుత్వం ఎంతో ఖర్చు చేసి గ్రామానికి వనంలా ఉండాలనే ఉద్దేశంతో నిర్మిస్తే అలాంటి వనం లోని చెట్లను నరికి నిప్పు పెట్టిన గుర్తుతెలియని వ్యక్తులు. రాష్ట్ర ప్రభుత్వానికి సుమారుగా 4 లక్షల నష్టం జరిగినట్టుగా తెలుస్తుంది. పెద్ద మొత్తంలో మొక్కలు నరుకుతుంటే అధికారులు ఏం చేస్తున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. అధికారుల నిర్లక్ష్యంతోనే ఇలా జరిగిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
18 ఏప్రిల్ 2024

# ఆచార్య వినోబాభావే భూదాన్ పోచంపల్లి ఉద్యమం చారిత్రక నేపథ్యం



ఆచార్య వినోభాభావే, 20వ శతాబ్దంలో భారతదేశంలో అత్యంత ప్రభావంతమైన సామాజిక ఆధ్యాత్మిక నాయకులలో ఒకరు. పల్లెల జీవనం చూసి కన్నీళ్లు పెట్టుకొని, భూమి శ్రీమంతుల చేతుల్లో ఉండిపోయిందని భావించి. భూమిని పేదలకు పంచి న్యాయం చేయాలని ఆలోచన వచ్చిన వినోబాభావే భూదానోద్యమాన్ని ప్రారంభించాడు. భారతదేశ స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక సంస్కర్త, మరియు ఆధ్యాత్మికవేత్త, భూమి హక్కుల కోసంపోరాడినందుకు ప్రసిద్ధి చెందిన ఆచార్య వినోబాభావే 1895లో మహారాష్ట్రలో జన్మించారు. ఆయన చిన్నతనంలోనే ఆధ్యాత్మికత మరియు సామాజిక సేవ పట్ల ఆకర్షతులయ్యారు. గాంధీజీ యొక్క ఆలోచనలకు ప్రభావితుడై భారత స్వతంత్ర ఉద్యమంలో చేరారు. 1947 స్వతంత్రం తర్వాత గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి పెట్టారు. సామాజిక సంస్కరణలపై పోరాటం చేశారు. భారతదేశంలో భూమి హక్కులు ఎప్పుడు ఒక ప్రధాన సమస్యగా ఉంది. స్వాతంత్రం తరువాత కూడా చాలామంది భూమిలేని వారు ఉన్నారు. పెద్ద భూస్వాములు చాలా భూమిని కలిగి ఉన్నారు. ఈ అసమానతలను పరిష్కరించటానికి ఆచార్య వినోభాభావే1951, లో ఏప్రిల్ 18వ తేదీన , భూదాన్ ఉద్యమాన్ని ప్రారంభించారు, దీని ద్వారా భూమి యజమానులు తమ భూమిలో కొంత భాగాన్ని స్వచ్ఛందంగా దానం చేశారు, ఆ భూమిని భూమిలేని పేదలకు పంపిణీ చేశారు. ఈ ఉద్యమం యొక్క ఒక ముఖ్యమైన మైలురాయి 1951లో ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలోని యాదాద్రి భువనగిరి జిల్లాలో పోచంపల్లి గ్రామంలో ప్రారంభించారు. అక్కడ ఆచార్య భావేభా వే ఒక భూస్వామి రామచంద్రారెడ్డి తనకున్న 3500 ఎకరాల భూమిలో మొదటగా 100 ఎకరాల భూమిని దానం చేయడానికి ఒప్పించారు. ఆ తరువాత 800 ఎకరాల భూమిని దానంగా ఇచ్చాడు. ఈ భూమిని భూమిలేని కుటుంబాలకు పంపిణీ చేశారు. ఈ భూమి పంపిణీలో భాగంగా మొదటగా మైసయ్య అనే వ్యక్తి భూమిని దానంగా పొందాడు. ఆ తర్వాత హైదరాబాద్ సంస్థానం ఏడవ నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ తన వ్యక్తిగత ఆస్తి 14 వేల ఎకరాల భూమిని భూదానోద్యమానికి దాసించాడు. నల్లగొండ జిల్లాలో కమ్యూనిస్టు ఉద్యమ నాయకులు ఎక్కువగా ఉండటం, పేద రైతులకు ఈ ఉద్యమం నాయకులు సహకరించటం పోచంపల్లి భూదాన ఉద్యమం భారత దేశంలో అత్యంత ప్రభావంతంగా మారింది. పోచంపల్లి భూదాన్ ఉద్యమం భారతదేశంలోని ఇతర ప్రాంతాలలో ఇలాంటి ఉద్యమాలకు స్ఫూర్తినిచ్చింది.

ఆచార్య వినోభా భావే సర్వోదయ సమాజాన్ని స్థాపించి ఈ సంస్థ ద్వారా1951 లో భూదాన్ ఉద్యమాన్ని ప్రారంభించారు. ఈ ఉద్యమం యొక్క ప్రాథమిక లక్ష్యం భూమి యజమానులను తమ భూమిలో కొంత భాగాన్ని స్వచ్ఛందంగా దానం చేయడానికి ఒప్పించడం. ఈ భూమిని భూమిలేని పేదలకు పంపిణీ చేశారు. వారికి స్వంత భూమిని కలిగి ఉండే అవకాశం కలిగించారు. గ్రామ స్వరాజ్యం, సమానత్వం, సామాజిక న్యాయం, భూ యాజమాన్య హక్కు ఒక సామాజిక బాధ్యతగా భావించి భూదాన్ పోచంపల్లి ఉద్యమాన్ని ప్రారంభించారు.

### పోచంపల్లి భూదాన్ ఉద్యమం భారతదేశ చరిత్రలోఒక మైలురాయి.

పోచంపల్లి, తెలంగాణలోని ఒక చిన్న గ్రామం, ఈ గ్రామంలో భూదాన్ ఉద్యమం 1951 లో, ఆచార్య వినోభాభావే ప్రారంభించిన గమనార్హం. భూదానోద్యమం దేశవ్యాప్తంగా భూమిని దానం చేయటానికి ప్రజలను ప్రోత్సహించారు. భూదాన్ యజ్ఞం అని పిలవబడే ఒక ప్రచారాన్ని నిర్వహించారు దీని ద్వారా లక్షలాది ఎకరాల భూమిని సేకరించి పేదలకు పంపిణీ చేశారు. బోధన ఉద్యమం భారత దేశంలో భూమి సంస్కరణలకు ఒక ముఖ్యమైన మలుపును సూచించింది. లక్షలాది మంది పేదలకు భూమి యాజమాన్యం హక్కు లభించింది. దీనివల్ల భూమిలేని పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయి. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి సామాజిక న్యాయానికి ఈ ఉద్యమం ఒక ప్రేరణగా నిలిచింది. భూదాన ఉద్యమం ద్వారా భారత దేశ ప్రజలలో దాన గుణం త్యాగ గుణం సహాయ సహకారం వంటి అంశాలలో భారతదేశ గ్రామీణ ప్రాంతాలు అత్యంత అభివృద్ధి కరమైన మార్పు వచ్చింది. వినోద్ బాబాయ్ ఒక మార్గదర్శకుడు భారతదేశంలో సామాజిక న్యాయం కోసం పోరాటం చేసిన ఒక మహనీయుడు. ఒక గొప్ప ఆచార్యుడు ఆయన ఆశయాలు నేటికి ప్రజలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి.



పూసపాటి వేదాద్రి
కవి, సాహితీ విశ్లేషకులు
9912197694

# ఆజ్‌కి ఆవాజ్! సునో!



ఆజ్ కి ఆవాజ్ సునో!(ఈ నాటి దేశం గొంతు వినండి)'ఆజ్ కి ఆవాజ్' జాగ్ ఓ ఇన్సాన్..( జాగృతం కండి మానవులారా )వఖ్త్ కహేతా హై వఖ్త్ కో పెహ్ చాన్!( సమయం చెబుతున్నది, సమయాన్ని గుర్తించుమని) –ఈ పాట మహేంద్ర కపూర్ మూడు దశబ్దాల క్రితం ఆజ్ కి ఆవాజ్ సినిమా కోసం పాడారు...ఇప్పటి దేశ పరిస్థితికి ఏ మాత్రం తీసిపోని విధంగా ఉంటుంది ఈ పాట..ఈ చిత్రమ్ ను బిఆర్ చోప్రా నిర్మించారు..రాజ్ బబ్బర్..స్మిత పాటిల్ నటించారు. తెలుగులోనూ సుమన్ హీరోగా రీమేక్ చేసారు..నిజానికి ఈరోజు దేశం విద్వేశాల ను రెచ్చగొట్టే దుర్మార్గపు వ్యవహారం చేస్తున్న వారి ప్రభావం మధ్యన తీవ్ర ఇబ్బందుల ను ఎదురుకుంటున్నది. విద్వేశ రాజకీయాల మధ్యన అలాంటి నేతల,స్వాముల,సన్యాసుల మైండ్ గేమ్ తో ఆగం అయిపోతోంది.మనుష్యుల మధ్యన చిచ్చు ను రగుల్చుతున్న పరిస్థితి ఉంది.విద్వేషాలకు పాల్పడుతున్న ఆ వ్యవస్థ కు వ్యతిరేకం గా గొంతు ఎత్తాల్సిన సమయం ఇది! గొంతు ఎత్తుతున్న వారికి మద్దతుగా నిలవాల్సిన సమయం ఇది!

### సమయాన్ని జారవిడువొద్దు!

దేశంలో కీలకమైన పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్నాయి. దేశం మార్పు కోరుతున్నది.దేశం యువత భుజ స్కందాల మీద ఆ భాద్యత మోపింది.గత పది ఏండ్ల పాలనలో ఉద్యోగాలు లేవు, అధిక ధరలతో కుటుంబాలకు కుటుంబాలే, ఆర్థికంగా చితికి పోయాయి. కుటుంబం బడ్జెట్ ఆందోళనలో పడిపోయింది. దేశానికీ బుక్కెడు బువ్వ పెడుతున్న రైతు అప్పుల్లో కూరుకుని పోయాడు. పండించిన పంటకు గిట్టుబాటు ధర లేదు. రైతుల, నిరుద్యోగుల ఆత్మహత్యలు పెరిగాయి. ఆడబిడ్డలకు, ఆదివాసులకు, దళితులకు, మైనారిటీలకు రక్షణలేదు. ప్రశ్నించే వారిని, విపక్షాల ను జైల్లో పెట్టేస్తున్నారు. రాజ్యాంగం అంటే గౌరవం లేదు. ప్రజాస్వామ్యం లేదు.మానవ హక్కులు హరించబడుతున్నాయి. జీవించే హక్కు మీద ఉక్కు పాదం మోపుతున్నారు. అందుకే మార్పు కావాలి.ఈ సమయం ను జార విడువొద్దు..సమయం విలువను గుర్తించాలి..సమయం జారితే మనుషులుగా మనల్ని మనం మర్చిపోతాము..అందుకే మేలుకొనాలి! మేలు కొల్పాలి!..కుల మతాలకు అతీతంగా మానవ హక్కుల తో జీవించడం కోసం మేల్కొనాలి..కుల మత రక్కసులకు బుద్ది చెప్పాలి.ఆ దిశన బుద్ది జీవులు కృషి చేయాలి.దేశంలో విద్వేశ మనువాద రాజకీయాలను ప్రశ్నించాలి..ఆ దిశన వెళ్లకుండా జనాన్ని జాగృతం చేయాలి.భారతదేశం సమగ్రతను కాపాడాలి.

### మతోన్మాద రాజకీయాలను ఓడించాలి!

మతోన్మాదులకు అలాంటి రాజకీయాలకు తావు లేదని నిరూపించాలి.. వారిని ఓడించాలి.దేశం లోని కొన్ని ప్రాంతాల్లో స్వాములు, సాధ్వి లు చేస్తున్న హిందుత్వ ప్రచారంలో 80–20గా మనుషులను లెక్క గట్టే విడదీసే మాటలు ఉపన్యాసాలు అత్యంత ఆందోళన కరంగా ఉంటున్నాయి.దేశం లో ప్రస్తుతం ఒక వర్గాన్ని టార్గెట్ చేసి జనాన్ని రెచ్చ గొట్టే తీరు,మరో వైపు దేశం ఉద్దారకులమని చెప్పుకుంటూ,తమ డ్యూయల్ రోల్ ను ప్రదర్శిస్తున్న వారి నిజ రూపంను బట్ట బయలు చేయాల్సిన సమయం వచ్చేసింది.ప్రస్తుత పరిస్థితి అన్ని వర్గాలకు చెందిన కుల, మతాలకు అతీతంగా జీవించే వ్యక్తులను,కుటుంబాన్ని మనస్థాపానికి గురిచేస్తుంది.. ఎందరినో భాదిస్తున్నది.. .. .కొందరు తాము ఈ దేశానికీ ప్రజలు ఎన్నుకున్న ఎంపీలు ఉన్నారనేది కూడ మర్చి పోతున్నారు.మరో వైపు ఇటీవల వివిధ రాజకీయ పార్టీ లు ఒకరి మీద మరొకరు చేసుకుంటున్న విమర్శలు ప్రతి విమర్శలు అభ్యంతర కరంగా ఉంటున్నాయి.దేశంలో, రాష్ట్రము లో దిగజారుడు రాజకీయాలకు అద్దం పట్టే విధంగా ఉంటున్నాయంటే అతిశయోక్తి కాదు.ఒకరి మీద మరొకరు దుమ్మెత్తి పోసుకునే రాజకీయం కనిపిస్తుంది..దేశం లో నిరుద్యోగం తారా స్థాయికి చేరింది.ధరలు7.59నుంచి 14.55శాతానికి అంటే దాదాపు డబుల్ స్థాయికి పెరిగాయి.ఉప్పులు పప్పులు నూనెలు బట్టలు మసాలాలు నాన్ వెజ్..వెజిటేబుల్స్ ధరలు పెరిగిపోయాయి. పెట్రోల్ డిజిల్ ధరల మాదిరే ధరలు పెరుగుతున్నాయి.దేశం తీవ్ర అప్పుల్లో, ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్నది. అసమానతల రేంజ్ యాభై నుంచి 60....డెబ్బయిశాతం కు పెరిగి,చేరుకున్నాయి..పేదరికం పెరుగుతుంది.రైతుల గోస చూసే వారు లేరు..దీని మీద దృష్టి పెట్టి పరిష్కారం ఆలోచించే బదులు కులాలు మతాలు మందిరాలు,మస్జీద్లు చర్చిలు అనుకుంటూ రెచ్చగొట్టే మాటలు కూటములు, సభలు యాత్రలు, పెడుతూ జనంలో విషపు బీజాలు నాటుతూ పబ్బం గడుపుతున్నారు.ఇదంతా ఏమిటని ప్రశ్నించే వారిని టెర్రరిస్టులు, దేశ ద్రోహులంటూ ముద్ర వేసి కేసులు పెడుతున్నారు. పలువురు నాయకులు ఒక విషయం మీద మాట్లాడే ముందు కనీసం కొంత అయినా పరిజ్ఞానం అధ్యయనం చేసి మాట్లాడాలి. కాని ఇటీవల అలాంటిదేమి కనిపించడం లేదు.

### సింగరేణి మీద తప్పుడు ప్రచారం వద్దు!

సింగరేణి ని కొత్తగా సీఎండీ ఛార్జ్ తీసుకున్న నిజాయితీ కి మారుపేరు అయిన, డౌన్ టూ ఎర్త్ గా పేరున్న ఐఆర్ఎస్ అధికారి ఎన్. బలరాం లాంటి వారి వల్ల సంస్థ భారీ లాభాల్లోకి రావడమే కాదు.గాడిన పడుతు న్నది. కార్మికులు సంతోషంగా ఉన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క లు సంస్థ అభివృద్ధి మీద ప్రత్యేక దృష్టి పెట్టారు.సింగరేణి మీద ఇటీవల మాట్లాడుతున్న చాలా మందిలో సంస్థ మీద ఆరోపణలు చేయడమే పనిగా పెట్టుకున్నారు. వారి మాటల్లో ఆ లోటు పాట్లు స్పష్టంగా కనిపిస్తున్నాయి..వ్యక్తుల తప్పుల ను పూర్తి గా సంస్థ తప్పులుగా ఎంచుతూ సంస్థ ప్రయోజనాలను దెబ్బ తీసే విధంగా జరగకూడనిది ఏదో జరిగి పోతున్నట్లు సంస్థ క్రెడిబులిటీ ని దెబ్బ తీసే విధంగా విమర్శలు చేస్తున్నారు. ప్రభుత్వ విధానాలు మీద విమర్శలు ఉన్నాయి. రెండున్నర దశాబ్దాలు గా అటు కేంద్రం ఇటు రాష్ట్రము సింగరేణికి బడ్జెట్ లో ఒక్క పైసా పెట్టలేదు..ఇవ్వలేదు..బొగ్గు విద్యుత్ సరఫరా బిల్లులు వేల కోట్ల బకాయిలు రావాలి..అటు కోల్ ఇండియా పరిస్థితి అంతే..అటు కేంద్రం ఇటు రాష్ట్రం డివిడెంట్లు.. రాయల్టీలు.. పన్నులు సిఎస్ఆర్ లు డిఎంఎఫ్టి నిధులు ఇతర పన్నులు వేలకోట్లలో సింగరేణి నుంచి ఎప్పటికప్పుడు వసూలు చేసుకుంటున్నాయి. ఇలా చాలా విషయాలు ఉన్నాయి.వ్యక్తుల, మొన్నటి దాకా సింగరేణి లో సీఎండీ గా పని చేసి బదిలీ అయి వెళ్లిన ఐఏఎస్ అధికారి శ్రీధర్ అవినీతి, అక్రమాలు ఉన్నాయి..ఇవన్నీ మాట్లాడాలి.చెప్పాలి..కాగ్ ఉంటుంది విజిలెన్స్ ఉంటుంది.కేంద్రం నుంచి బోర్డు లో డైరెక్టర్లు ఉంటారు. ఇది ప్రభుత్వ రంగ సంస్థ అనేది గుర్తుంచుకోవాలి. సింగరేణి లో కార్మికుల స్థితి గతుల మెరుగు కోసం మాట్లాడాలి. కొత్తగా సంస్థ కు బొగ్గు బ్లాక్ లు కేంద్రం కేటాయించే విధంగా ఒత్తిడి తీసుకుని రావాలి..లేని పక్షంలో భవిష్యత్ తరాలు ఎవరినీ క్షమించవు...టెండర్ల ప్రక్రియ మీద ఒక రాజకీయ పార్టీ నేతకు అర్హత రాకుంటే స్కాం జరిగిందనే ప్రచారం..

### నోటికి ఏది వస్తే అదేనా!


ఏందిది నోటికి ఏ దివస్తే..అది మాట్లాడుడే...అందుకే ఇక్కడ ఇంకా ఎక్కడైనా నేతలారా జరా 'జుబాన్ సంభాల్' కే.. నాలుక జారకుండా చూసుకోం డి.. సమాజం గమనిస్తున్నది. జర పైలం..ముందు దేశం పరిస్థితి చూడండి..అధిక ధరలతో ఆగం అవుతున్న ప్రజల్ని చూడండి.. నిరుద్యోగం తో దేశం ఆగం అయిపోతున్నది. ప్రతీ ఏటా లక్షల మంది ఉపాధి కోసం విదేశాలకు పోతున్నారు. అధికారం కోసం చీప్ పాలిటిక్స్ మంచివి కావు.జరా కంట్రోల్ యువర్ సెల్ఫ్..లేకుంటే దకవుట్ అయిపోతారు..(ఎవరికీ వర్తిస్తే వారికే )ముందు ఉన్న పార్లమెంట్ ఎన్నికల లో దేశం కోసం, దేశాన్ని కాపాడుకోడానికి ఓటు వేయాలి!



ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

# నిర్బంధ ఓటింగ్ విధానంతోనే ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుంది

*భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారత ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రపంచానికే ఆదర్శం. ప్రజాస్వామ్యానికి మూల స్తంభం ఎన్నికల వ్యవస్థ. భారత రాజ్యాంగం 326 ఆర్టికల్ ద్వారా కుల 'మత' ప్రాంత 'లింగ 'జాతి బాషా 'అనే భేదం లేకుండా అక్షరాస్యులుకు' నిరక్షరాస్యులకు 18 సంవత్సరాల వయస్సు నిండిన భారత జాతీయ పౌరులకు వయోజన ఓటు హక్కును కల్పించింది. ప్రపంచ రాజకీయ చరిత్రలో గొప్ప విప్లవాత్మకమైన మార్పు ఓటుహక్కు ప్రపంచ రాజకీయ చరిత్రలో ఓటు హక్కు గొప్ప విప్లవాత్మకమైన మార్పు. అభివృధి చెందిన దేశాల కంటే ముందే మన దేశంలో వయోజన ఓటు హక్కును భారత రాజ్యాంగం కల్పించి ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది వేసింది.ఓటు హక్కుతో ప్రజాస్వామ్యాయాన్ని పరిపుష్టం చేసే అవకాశం పౌరులందరికీ కల్పించింది . ఐదేళ్లకు ఒక సారి జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కును వియోగించుకోవడం తో పాటు తాము కోరుకున్న పాలనను ప్రజలే తెచ్చుకోవచ్చు. మన భవిష్యత్తు మన చేతిలోనే ఉంది అన్న విషయాన్ని ఓటు చాటుతుంది . ఓటు రూపములో భవిష్యత్తుకు మనమే బాట వేసుకునే అవకాశాన్ని రాజ్యాంగం కల్పించింది.ఓటు అనే రెండు అక్షరాలు దేశ చరిత్రను మార్చి వేస్తుంది. ప్రభుత్వాలను కూలదోస్తుంది. ఓటు తూటా కంటే గొప్పది .ఓటు హక్కు వజ్రాయుధం .ఓటు హక్కును వినయోగించు కోవడం ప్రజల ప్రధాన కర్తవ్యం.ఓటు హక్కుపై విస్తృత ప్రచారంచెయ్యాలి. కుల మతాలకు అతీతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి.*




భారత దేశంలో 2023 జనవరి 1 నాటికి నమోదైన మొత్తం ఓటర్ల సంఖ్య 95,50,25,694 చేరింది. దేశంలో జనభాతో పాటు ఓటర్ల సంఖ్య పెరుగుతుంది. ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచటానికి ఎన్నికల కమిషన్ తీసుకున్న చర్యలు పోలింగ్ శాతం పెంచడంలో విఫలమైనాయి. .ఓటర్లలో 3 వ వంతు పోలింగ్ కు దూరంగా ఉంటున్న స్థితి కొనసాగుతుంది. దేశంలో1951 నాటికి నమోదైన ఓటర్ల సంఖ్య 68 కోట్లు' 2023 నాటికి 94.50 కోట్లకు పెరిగింది. యువకులు' పట్టణ నగర ప్రాంతాలలో ఓటర్లు పోలింగులో పాల్గొనడం లేదు. గత లోకసభ సార్వత్రిక ఎన్నికల్లో 3 వవంతు ఓటర్లు పోలింగుకు దూరంగా ఉన్నారని ఎన్నికల కమిషన్ పేర్కోవడం గమనార్హం. దేశంలో 1951 లో నమోదైన ఓటర్లు 17.32 కోట్లు వుండగా 45.57 శాతం ఓటర్లు మాత్రమే ఓటు హక్కు వినియోగించుకున్నారు. దశాబ్దాలుగా దేశంలో ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగిన ఓటు హక్కు వినియోగించుకునే ఓటర్ల సంఖ్య పెరుగుక పోవడం శోచనీయం. 1957 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్ల సంఖ్య19.37 కోట్లు ఉండగా అందులో 47.74 శాతం ఓటర్లు మాత్రమే ఓటు హక్కును వినియోగించుకున్నరు. ఓటర్ల పోలింగ్ శాతాన్ని 75 శాతానికి పెంచటానికి ఎన్నికల కమిషన్ కసరత్తు చేస్తుంది. 2014 లో దేశంలో నమోదైన ఓటర్ల సంఖ్య 83.4 కోట్లు పోలింగ్ శాతం 66.44 వుంది.2019 లో లోకసభకు జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో నమోదైన మొత్తం ఓటర్ల సంఖ్య 91.2 కోట్లు పోలింగ్ శాతం 67.4.శాతం మించలేదు. 2019 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 30 కోట్ల మంది పోలింగ్ బూతుకు వెళ్లలేదని ఓటు హక్కు వినియోగించుకోలేదని ఎన్నికల కమిషన్ నిర్ధారించింది. పట్టణ నగర ప్రజలు యువకులు విద్యావంతులు వలస కార్మికులు ఓటువేయని వారిలో ఉన్నారని తేలింది.ఇటీవల హిమాచల్ ప్రదేశ్ గుజరాత్ అసెంబ్లీలకు జరిగిన ఎన్నికల్లో పట్టణ ప్రజలు పోలింగ్ లో పాల్గొనకుండా వున్న ఉదాసీన వైఖరిని ఎన్నికల కమిషన్ గుర్తించింది.

### ఉన్న చోటే ఓటు హక్కు వినియోగం రిమోట్ ఓటింగ్ విధానం

స్వరాష్ట్రములో ఓటరుగా నమోదైన వారు వివిధ కారణాల వల్ల వేరువేరు చోట్లకు వలస వెళ్లిన క్రమములో ఓటు హక్కు వినియోగించుకునే స్థితిలో లేరు. వారి కొరకు రిమోట్ ఓటింగ్ విధానం నూతన సాంకేతికతను ఎన్నికల కమిషన్ ప్రతిపాదించింది. వినూతనమైన కమ్యూనికేషన్ వ్యూహాల మీద ఎన్నికల కమిషన్ దృష్టిపెట్టింది. రాజకీయ ఏకాభిప్రాయం రిమోట్ ఓటింగ్ విధానం మీద దేశములో వున్న జాతీయ ప్రాంతీయ పార్టీలు 'ఉప ప్రాంతీయ పార్టీల ఏకాభిప్రాయం కావాలి. ఎన్నికల కమిషన్ ప్రతిపాదించిన సంస్కరణలకు ఇచ్చిన సూచనలకు రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయం వ్యక్తం చేసిన సంఘటనలు చాలా తక్కువగా ఉన్నాయి. 1962 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 55.42 శాతం ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు 2009 లో జరిగిన ఎన్నికల్లో 71.70 శాతం ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. 2019 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మొత్తం ఓటర్లు 91.20 కోట్లు ఉండగా 67.40 శాతం ఓటు హక్కు వినియోగించుకున్నారు. ప్రస్తుతం తెలంగాణలో పురుషులు 15048250, స్త్రీలు 14924718, థర్డ్ జెండర్ 1951, ఎన్ఆర్ఐ 2740 రక్షణ రంగములో పనిచేసే సేవారంగం 15282, మొత్తం 2 99 92941 వున్నారు. ఓటర్లను తమ ఓటు హక్కు వినియోగం మీద పోలింగ్ బూతుల వారిగా అవగాహన చైతన్యం కలిగించాలి.

### ఎన్నారై ఓటర్లు ఆన్లైన్ ఓటింగ్

ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలలో 2.2 కోట్ల మందికి పైగా ఎన్ 'ర్ ' ఐ ఓటర్లు ఉన్నట్లు అంచనా వీరికి త్వరలో ఒక చట్టం తేవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆన్లైన్ ఓటింగ్ విధానం రిమోట్ ఓటింగ్ విధానం అమల్లోకి వస్తే ఎన్ 'ఆర్ 'ఐ లు తమ వోటు హక్కును వినియోగించుకునే అవకాశం కలుగుతుంది. ఎన్నికల కమిషన్ నిరంతరం ఓటర్ల నమోదు కొత్తవోటర్ల చేరికలు డూప్లికేటే ఓటర్ల ను దొంగఓటర్లను ఓతర్ల జాబితా నుండి తొలగించే కార్యక్రమాన్ని సమర్థవంతంగా చేపట్టాలి. కళాశాల స్థాయిలో ఓటర్ల నమోదు కేంద్రాలను ఏర్పాటు చెయ్యాలి. ఎలక్షన్ లిట్రిసీ క్లబ్ లను నిర్వహించాలి.ఎన్నికల అక్షరాస్యత బలమైన ప్రజాస్వామ్యం కొసం ఎన్నికల అక్షరాస్యత పరివ్యాప్తిలో యువజన 'మహిళా 'స్వశక్తి సంఘాలు' పౌర సమాజం స్వచ్ఛంధ ' సామాజిక సేవా సంస్థలు క్రియాశీలక పాత్ర పోషించాలి. నిర్బంధ ఓటింగ్ విధానం సంస్కరణలు చట్టాలు ప్రభుత్వం నిర్బంధ ఓటింగ్ విధానం అమల్లోకి తేవాలి.అందుకు అవసరమగు బిల్లు లోకసభలో ప్రవేశ పెట్టి సమగ్ర ఎన్నికల చట్టాలను రూపొందించాలి. భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం పేర్కొన్నట్లు మొత్తం ఓటర్లలో 90శాతంఓటింగ్ జరిగితే దేశం అభివృధి పథంలో ముందుకు సాగుతుంది అన్న వాక్య యువతకు పట్టణ ఓటర్లకు కనువిప్పు కావాలి. యువత ఓటువే యడం మీద ఆసక్తి చూపడం లేదు. ఓటు విలువ మీద విస్తృత స్థాయిలో ప్రచారం చెయ్యాలి. ప్రజాస్వామ్యానికి ఓటు వజ్రాయుధం. గ్రామ సభ' పురపాలక 'నగర పాలక సంస్థలు ప్రతి 3.నెలలకు ఒక సారి ఓటు హక్కు వినియోగం ఓటు నమోదు దొంగ ఓటర్ల గుర్తింపు తొలగింపు మీద సమావేశాలు నిర్వహించి ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వినియోగం పై అవగాహన చైతన్యం కలిగించాలి. ఓటు హక్కు వినియోగం మీడియా మీడియా టివి సినిమా ప్రచార ప్రసార సాధనాలు మాధ్యమాలు ఓటు హక్కు వినియోగం ఓటు విలువ ఓటింగ్ విధానం పట్ల ప్రచారం చెయ్యాలి. ఓటరుగా వున్నందుకు గర్వపడుతున్నాను ఓటు వేయడానికి సిద్దంగా వున్న అనేది నినాదం కాకుండా ఓటర్ల విధానం కావాలి. లోకసభ' శాసన సభ 'స్థానిక సంస్థల ఎన్నికల్లో విధిగా ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోవాలి. ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా సమర్థులైన అభ్యర్థులకు ఓటువేసి ఉత్తమ అభ్యర్థులను ఎన్నుకుంటామని ప్రతిజ్ఞ చెయ్యాలిఅప్పుడే ప్రజలచేత ప్రజల కొరకు ప్రజలు ఏర్పరుచుకున్న ప్రభుత్వం ఏర్పడుతుంది. భలమైన ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రగతి పురోగతి' సంక్షేమం సిద్ధించి దేశ సర్వతోముఖాభివృద్ధి సాధ్యమౌతుంది.



నేదునూరి కనకయ్య
అధ్యక్షులు
తెలంగాణ ఎకనమిక్ ఫోరం
హైదరాబాద్9440245771

# ఛత్తీస్‌గఢ్‌లోని కంకర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌కు సీపీఐ(ఎంఎల్) రెడ్‌స్టార్ ఖండన

ఏప్రిల్ 16న కాంకేర్‌లో 29 మంది మావోయిస్టులను భద్రతా దళాలు ఎదురుకాల్పుల పేరిట హత్య చేశారు. ఛత్తీస్గఢ్లో ఇప్పటివరకు జరిగిన అన్ని ఎదురుకాల్పులు ఘటనలో అన్నిటికన్నా ఈ ఎన్కౌంటర్ ఘటన పెద్దది. ఈ "ఎన్‌కౌంటర్ హత్యలు" చత్తీస్‌గఢ్‌లో " జరిగిన అన్ని ఎన్కౌంటర్ల కన్నా అతిపెద్ద ఎన్‌కౌంటర్"గా పోలీసులు పేర్కొన్నారన్న విషయాన్ని మనం అర్థం చేసుకోవాల్సిఉంది. ఇది వాస్తవ ఎన్కౌంటర్ కాదని ఇదో పెద్ద కట్టు కథ అని , దీనిని బట్టి మనకు అర్థం అవుతున్నది. ఈ దుర్మార్గాన్ని ఈ కట్టుకథ ఎన్కౌంటర్ను అన్ని ప్రజాస్వామ్య శక్తులు ఖండించాలని సిపిఐ( ఎం.ఎల్) రెడ్ స్టార్ పిలుపునిస్తున్నది.

.భద్రతా బలగాల పక్షాన ఎటువంటి ప్రాణనష్టం జరగనటువంటి ఈ "ఎన్‌కౌంటర్" వివరాలు ఇంకా రానప్పటికీ, ఏకపక్షంగా బలప్రయోగం జరిగినట్లు నివేదికల నుండి స్పష్టంగా తెలుస్తున్నది . పోలీసు ప్రభుత్వ అధికారుల తాజా వాదన సందర్భంలో మావోయిస్టు "క్యాడర్ బేస్ అంతరించిపోతోందని మరియు మావోయిస్టుల ప్రాబల్యం తగ్గిపోతోందని". వారు ప్రకటించటం, దుర్మార్గమైనది. అందువల్ల, ఇందులో ఎన్నికల అవసరాలు తప్ప, బిజెపి పాలనలో పేర్కొన్నట్లు " క్షీణించిపోతున్న నక్సలిజంపై" వారి శక్తిపై భాజపా భయపడవలసిన అవసరం లేదు. అటువంటి భయానకతను సృష్టించే భీభత్సాన్ని ఎన్కౌంటర్లకు పాల్పడ వలసిన అవసరం లేదు. కానీ బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎన్‌కౌంటర్ చత్తీస్గడ్ లో హత్యలు పెరిగిపోతున్నాయి. ఏప్రిల్ 2న బీజాపూర్‌లో అమాయక గ్రామస్తులతో సహా 14 మంది చనిపోయారు. మరియు, ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం, తాజా హత్యలలో, మావోయిస్టులతో పాటు, ఆదివాసీలు మరియు ఆదివాసీల బిడ్డలు, పసి పిల్లలు కూడా ఈ ఎదురుకాల్పులలో చంపబడ్డారు.

సిపిఐ( ఎం.ఎల్) రెడ్ స్టార్ సిపిఐ (మావోయిస్ట్) యొక్క సైద్ధాంతిక–రాజకీయ సిద్ధాంత విధానాలను వ్యతిరేకిస్తున్నది. వారి వ్యక్తిగత హింసా వాద పద్ధతిని బహిర్గతం చేయడంలో స్థిరంగా ఉన్నది. మరియు మావోయిజం యొక్క వ్యూహం మరియు వ్యూహాలు రెండూ ఈ రోజు నిర్దిష్ట జాతీయ మరియు అంతర్జాతీయ వాస్తవికతకు దూరంగా ఉన్నాయని మేము దృఢంగా భావిస్తున్నాము. మరియు నయా ఉదారవాద–నియోఫాసిస్ట్ సందర్భంలోని మొత్తం గుణాత్మక పరివర్తనల దృష్ట్యా తమ పంథాపై పునరాలోచించవలసిందిగా మావోయిస్టు కార్యకర్తలకు మేము హృదయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాము.

ఏది ఏమైనప్పటికీ, ఆమోదించబడిన మానవ హక్కులను స్థూలంగా విస్మరిస్తూ మరియు చట్టబద్ధమైన పాలనను ఉల్లంఘిస్తూ రాజకీయ ప్రత్యర్థులపై ఫాసిస్ట్ రాజ్య భయాందోళనలను మరియు కోల్డ్ బ్లడెడ్ హత్యలకు పాల్పడడం భాజాపాకు నిత్య కృత్యమైంది. తమ రాజకీయ అభిప్రాయాలను భిన్నమైన వారిని అనేక పద్ధతుల్లో హింసించటం హత్యలు చేయడం ఉండకూడదు. సార్వత్రిక ఎన్నికల సందర్భంలో కార్పోరేట్–కాషాయ ఫాసిస్ట్ విధానాల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల నుండి వారి దృష్టిని మళ్లించడం మరియు ప్రజలను దిక్కుతోచని స్థితికి తీసుకురావడానికి ఇటువంటి రాజ్య భయాందోళనలను , రాజ్యం బీభత్సాన్ని సృష్టించటం జరిగినది. రాజ్యం, ప్రభుత్వం, పోలీసులు దాని బలగాలు ఉపయోగించే ఫాసిస్ట్ వ్యూహం పట్ల జాగ్రత్త వహించాలని సంబంధిత ప్రజలందరికీ మేము విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ భారీ "ఎన్‌కౌంటర్ హత్యలను" మేము తీవ్రంగా ఖండిస్తున్నాము మరియు దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ముందుకు రావాలని అన్ని ప్రజాస్వామిక శక్తులకు మరియు శ్రేయోభిలాషులకు విజ్ఞప్తి చేస్తున్నాము.



మన్నవ హరిప్రసాద్, పోలీట్ బ్యూరో సభ్యుడు
సిపిఐ (ఎం.ఎల్) రెడ్ స్టార్,
9346508846.
email : mannava-hariprasad@gmail.com

## కాలంతో మనిషి

కాలం
సలసలకాగే కాలం
చెట్లనీడలకైజి
చల్లటి నీటి మునకకై
నారికేళ పానీయం
నిమ్మకాయ షర్బత్
లస్సీ చల్ల కొరకు
పరుగులు పరుగులు...
వడదెబ్బ
మురుగు నీటి బెడద
మంచి నీటి కొరత
నానారోగాలతో జనం...
అక్కడక్కడ చలివేంద్రాలు
దాతలు చల్లపాకెట్ల పంపిణి
పక్షులకు జంతువులకు
పక్షిజంతు ప్రేమికుల
సేవలు...
చల్లటి నీటి చినుక కై
అధికార యంత్రాంగం
చొరువకై
పడిగాపులు
తెల్లని మేఘం
చెల్లని నాణ్యం
ఆశలు అడి ఆశలు...
కాలంతో పాటు నడువాలి
పరిస్థితులకు ఎదురీది
నిలువాలి

రేడియమ్
9291527758

గురువారం
18 ఏప్రిల్ 2024
జనంసాక్షి
www.janamsakshi.org
JANAMSAKSHI DAILY


# ప్రజా సమస్యలు తీర్చడంలో ముందుంటాం

- మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు
- దేవున్ని అడ్డం పెట్టుకొని నీచ రాజకీయాలు చేస్తున్నారు

**మల్కాజిగిరి, ఏప్రిల్ 17 (జనం సాక్షి)**

పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డినీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కార్యకర్తలకు, నాయకులకు సూచించారు. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆనంద్ బాగ్‌లో ఏర్పాటు చేశారు. కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..కుల మతాలకు అతీతంగా అందర్నీ కలుపు కొన్ని పోయే



మనస్తత్వం మాది,గత పదేళ్లు పాలించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేవుని అడ్డం పెట్టుకొని నీచ రాజకీయాలు చేస్తుందని విమర్శించారు.టిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిన, ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుకుంటూ వచ్చి ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు తీర్చడంలో ముందుంటామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ వెన్నంటి ఉండి కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు. పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి ముఖ్యమంత్రి మాట నిలబెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో హరివర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్,ఉప్పల్ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్, జితేంద్ర నాథ్, నాయకులు వెంకటేష్ యాదవ్, సతిష్ కుమార్,గుండా నిరంజన్, బికే శ్రీనివాస్, జీడి సంపత్ గౌడ్,వైనాల ప్రవీణ్, ఉమేష్ సింగ్,వినోద్ యాదవ్, పంజా శ్రీనివాస్ యాదవ్,పిట్ల శ్రీనివాస్, సంతోష్ రాందాస్, సత్యమూర్తి, బాబు, సత్యనారాయణ, సనాది శంకర్, కన్నెమల నాగరాజు, పిట్ల నాగరాజు, ఫారూక్, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్లలో రామరాజ్యం రావాలి:కొండా





**చేవెళ్ల, ఏప్రిల్ 17 (జనం సాక్షి)**

చేవెళ్ల ప్రాంతంలో రామరాజ్యం విలసిల్లాలని ఆకాంక్షించారు బిజెపి చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. శ్రీరామనవమిని పురస్కరించుకొని ఆయన చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం లోని సీతారాంపూర్ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి. ప్రజలందరికీ ధర్మబద్ధమైన జనరంజక పాలన అందాలన్నారు. సీతారాంపూర్ రామాలయం చెందిన భూములు స్థానికులకు దక్కాలని కొండా విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారు. గత ప్రభుత్వాలు కబ్జా కోరుల్లా పారిశ్రామికవేత్తలకు సీతారాంపూర్ భూములను అప్పగించిందని వాటన్నింటినీ తిరిగి తీసుకోవాలని డిమాండ్ చేశారు. శాశ్వతంగా భూములను అప్పగించకుండా లీజుకు ఇవ్వడం ద్వారా రైతులకు రామాలయానికి ఆదాయం దగ్గర చూడాలని ఆయన కోరారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డితో పాటు చేవెళ్ల బిజెపి నాయకులు కార్యకర్తలు సీతారాంపూర్ ఆలయం సందర్శించి శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్నారు.

## శ్రీరాముని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

### రాములోరి కళ్యాణంలో పాల్గొన్నా మహబూబ్ నగర్ బిజెపి ఎంపీ అభ్యర్థి డీకే అరుణ

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

శ్రీరాముని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని లోక కల్యాణం కోసమే రాములోరి కల్యాణం జరిగిందని మహబూబ్ నగర్ బీజేపీ ఎంపి అభ్యర్థి డీకే అరుణ అన్నారు. శ్రీరామనవమి సందర్భంగా బుధవారం మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిధిలోని దేవరకద్ర నియోజకవర్గంలోని గాజులపేట, రాయచూర్ రోడ్ లోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంతో పాటు, మధ్య గడ్డ ఆంజనేయస్వామి దేవాలయం లలో జరిగిన శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ప్రజలందరికి శ్రీరామ నవమి శుభాకాంక్షలు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి , దేవరకద్ర నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ కొండా ప్రశాంత్ రెడ్డి, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## ఉమ్మడి పాలమూరు జిల్లా అభివృద్ధికై అరుణమ్మను గెలిపించండి

**మఖ్తల్ ఏప్రిల్ 17 (జనంసాక్షి)**

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అభివృద్ధి కోసం" కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి డి కె అరుణమ్మను అత్యధిక మెజార్టీతో గెలిపించండి అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా పార్టీ కార్యాలయంలో బిజ్వార్ బీజేపీ వార్డ్ మెంబర్ నెడగం రాఘవేంద్ర భారత ప్రధాని నరేంద్ర మోదీ, అరుణమ్మ పై చేయించిన 'పిడికిలి ఎత్తి జై కొట్టు, కాషాయ జెండానే ఎత్తు "అనే వీడియో, ఆడియో పాటను అరుణమ్మ, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య విడుదల చేశారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ నారాయణ పేట-మక్తల్-కొడంగల్ ఎత్తిపోతల పథకం మరియు పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తి కావాలంటే మోదీనీ మరొక సారి ప్రధానిగా చేయాలని అందుకోసం శ్రీమతి డికె అరుణ గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పిలుపు ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన ఆమెను గెలిపిస్తే ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తాం అని అన్నారు. బీజేపీ ఎన్నికల మేనిపెస్టో చూస్తే ప్రతి ఒక్కరూ బీజేపీ కి 400 సీట్లు వస్తాయి అని అందులో మహబూబ్ నగర్ పార్లమెంటులో డికె అరుణ అత్యధిక మెజార్టీతో గెలుస్తుందని అంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు హెచ్.నర్సింహా, రాఘవేంద్ర, ఆంజనేయులు గౌడ్, చిన్నా రెడ్డి, మహేష్ గౌడ్, పత్తి ఆంజనేయులు, తిరుపతి, జనార్ధన్ గౌడ్, చిన్న నర్సింహా, అశోక్, కోతి నర్సింహా, వెంకటప్ప, జ్యోతి, రఘు, రాజు, మహేష్, మహమ్మద్, ఆశప్ప,చిన్న చంద్రప్ప, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# తగాదాలో బావను హత్య చేసిన బావమరిది


**చేవెళ్ల ఏప్రిల్ 17 (జనం సాక్షి)**

డబ్బుల విషయంలో తగాదాలో బావను బావమరిది హత్య చేసిన సంఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ లక్ష్మారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం...చేవెళ్ల గ్రామానికి చెందిన కడమంచి నారాయణదాసు(49) రియల్ వ్యాపారం చేస్తుంటాడు. సొంత మేనమామ కొడుకు అయిన బావమరిది తూర్పాటి భాస్కర్ కొన్ని సంవత్సరాలుగా నారాయణదాసుతో కలిసి తిరుగుతున్నారు. గత నాలుగు సంవత్సరాల నుంచి ఒక భూమి విషయంలో డబ్బులు ఇస్తానని భాస్కర్‌కు మాట ఇచ్చాడు. ఇచ్చిన హామీ మేరకు డబ్బులు ఇవ్వకపోవడంతో మూడు నెలలుగా నారాయణదాసు కు భాస్కర్ దూరంగా ఉంటున్నాడు. మంగళవారం సాయంత్రం నారాయణదాసు తనకు సంబంధించిన ఫామ్ హౌస్ కు వెళ్దామని ఫోన్ చేయడంతో ఇంటి వద్దకు వచ్చాడు. ఇద్దరు కలిసి కారులో ఊరేళ్ల గ్రామంలోని ఫామ్ హౌస్ కి వెళ్లారు. కొద్దిసేపటికి ఇద్దరు మద్యం సేవించి డబ్బులు విషయం మాట్లాడుకుంటూ..మాట మాట పెరిగి తోపులాట జరగడంతో కిందపడిన భాస్కర్ కు గాయం కావడంతో అక్కడే ఉన్న గొడ్డలితో నారాయణదాసుపై దాడి చేశాడు. అనంతరం రాత్రి ఒకటి గంటల సమయంలో చేవెళ్ల పోలీస్ స్టేషన్‌కు



వచ్చి లొంగిపోయాడు. పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి పంచినామ నిర్వహించి మృతి దేహాన్ని ప్రభుత్వాసుపత్రించారు. భార్య నా భర్త హత్య విషయంలో పలు అనుమానాలు ఉన్నాయని అనడంతో మృతి దేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. హత్య చేసిన భాస్కర్‌ను కోర్టులో హాజరుపరిచి రిమాండ్ చేసినట్లు సిఐ లక్ష్మారెడ్డి తెలిపారు.

# ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి



**మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు**

**మల్కాజిగిరి, ఏప్రిల్17 (జనం సాక్షి)**

సీతారాముల వారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు,మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి ఆకాంక్షించారు. శ్రీరామ నవమి సందర్భంగా ఆనంద్ బాగ్‌లోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సీతారాముల వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వారు పాల్గొని రాముల వారి కళ్యాణాన్ని తిలకించి ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకట రమణాచార్యులు వారికి తీర్థ ప్రసాదాలను అందజేసి ఆశీర్వచనం చేశారు. రాముల వారి కళ్యాణ మహోత్సవాన్ని చూడడానికి భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. భక్తులు భక్తిశ్రద్ధలతో రాములవారి కళ్యాణాన్ని తిరగించి సీతా రాముల వారి అక్షింతలను స్వీకరించారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో,ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాటు చేశారు. కళ్యాణానంతరం దాదాపు వెయ్యి మంది భక్తులు అన్న ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో గుండా నిరంజన్, జివిన్వి సతీష్ కుమార్,వెంకటేష్ యాదవ్, సంతోష్ రాందాస్, జీడి సంపత్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.



## శ్రీరాముని దీవెనలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

**పలు గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలు పాల్గొన్న మంత్రి**

**వీపనగండ్ల, ఏప్రిల్ 18 (జనం సాక్షి).**

వీపనగండ్ల మండల పరిధిలోని గోవర్ధనగిరి మరియు వల్లభాపురం గ్రామాలలో శ్రీరామనవమి పండగ సందర్భంగా సీతారాముల కళ్యాణోత్సవంలో రాష్ట్ర ఎక్సైజ్ పురావస్తు పర్యాటక మరియు సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. అంగరంగ వైభవంగా జరిగిన సీతారాముల కళ్యాణ ఉత్సవంలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ..శ్రీరాముని ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. సీతారాముల కళ్యాణ మహోత్సవానికి హాజరైన రాష్ట్ర మంత్రిని వేదమంత్రాలతో పురోహితులు ఆశీర్వదించి శాలువా తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, కాంగ్రెస్ మండల నాయకులు మరియు కార్యకర్తలు భారీ సంఖ్యలో శ్రీరామనవమి వేడుకలో పాల్గొన్నారు.

# మంచి నీటి సౌకర్యం కల్పించడం అబినందనీయం

## ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**తాండూరు ఏప్రిల్ 17(జనం సాక్షి)**

భక్తుల సౌకర్యార్థం మంచి నీటి సౌకర్యం కల్పించడం అబినందనీయమని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆర్యవైశ్య యువజన సంఘం నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో జుంటుపల్లి శ్రీరాములవారి జాతరకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం చెన్నారం అనిల్ గార్డెన్ సమీపంలో తాత్కాలిక చలివేంద్రం మరియు మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజ సేవలో ముందుండడం సంతోషకరమన్నారు. రాములోరి దీవెనలు నిరంతరం ఉండాలని అకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు భాను కుమార్, కార్యదర్శి పునీత్ కుమార్ ,కోశాధికారి రాజ వంశీ, ఉపాధ్యక్షులు పోలనవిన్, గుబ్బ నరేష్, దాచ చందు ,సహాయ కార్యదర్శులు కటకం హరీష్, నెమలిగా శ్రీనివాస్, పిఆర్‌ఓకే ఆదిత్య కమిటీ సభ్యులు వివిధ కమిటీ చైర్మన్ లు గోపనపల్లి సాయి, తర్లపల్లి



విపుల్,శంభుని శేఖర్, ఆర్యవైశ్య సంఘ పెద్దలు కటకం వీరేందర్ కుంచం మురళీధర్, భీమ్ శెట్టి అనిల్ కుమార్, కోట మురళీకృష్ణ, కోత్రిక కిరణ్ కుమార్, సొంత సత్యనారాయణ, యువజన సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో నాయకుల ఘర్షణ

**మల్దకల్ ఏప్రిల్ 17 (జనం సాక్షి)**

గద్వాల నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీలో నాయకుల మధ్య విభేదాలుతార స్థాయికి చేరి మరోసారి బయటపడ్డాయి. ఒకరికి ఒకరు తోపులాడడంతో ఒకరికి తీవ్ర గాయాలు కావడంతో గద్వాల ప్రవేట్ ఆసుపత్రి తరలించి చికిత్స పొందుతున్నారు. వివరాలకు వెళితే నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లురవి ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం గద్వాల్ నియోజకవర్గంలో మల్దకల్ మండల కేంద్రంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో అభ్యర్థి మల్లురవి, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, జడ్పీ చైర్పర్సన్ సరిత తిరుపతయ్య,మాజీ జెడ్పీ చైర్మన్ భాస్కర్ పాల్గొన్నారు. ప్రచార రథం పై కాంగ్రెస్ నాయకుడు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి ఎక్కుతుండగా స్థానిక నాయకులు పెద్దొడ్డి రామకృష్ణ అతని అనుచరులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డిని ఎక్కడనీయకుండా అడ్డుకున్నారు. ఇద్దరి మధ్య మాట మాట పెరిగి ఇద్దరు తోపులాడుకోవడం జరిగింది. కావాలనే పథకం ప్రకారం తనపై దాడి చేసి కొట్టారని చంద్ర శేఖర్ రెడ్డి తెలిపారు.ఆయనకు తీవ్ర గాయాలు కావడంతో గద్వాల్ ప్రైవేటు ఆసుపత్రి కి తరలించారు. అసెంబ్లీ ఎన్నికలు ముందు నాయకులు అంత కలిసి గద్వాల్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో గద్వాల్ అభ్యర్థి సరితా తిరుపతయ్య స్వల్ప మెజారిటీతో ఓడి పోవడం జరిగింది.ఎన్నికలు ముగిసిన తర్వాత గద్వాల్ కాంగ్రెస్ నాయకులు రెండు గ్రూపులుగా విడిపోయారు.





## పాలమకుల చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీలు

### కారులో తరలిస్తున్న 5 లక్షల 35000 స్వాధీనం చేసుకున్న పోలీసులు

**శంషాబాద్, ఏప్రిల్ 17 (జనం సాక్షి)**

పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో శంషాద్ మండల పరిధిలోని పాలమాకుల చెక్పోస్ట్ వద్ద బుధవారం పోలీసుల తనిఖీలు చేపట్టారు, కారులో తరలిస్తున్న 5లక్షల 35 వేల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్ నుండి షాద్నగర్ వైపు వెళుతున్న రంజిత్ గౌడ్ అనే వ్యక్తి నిసాన్ కారుని పాలమాకుల చెక్పోస్ట్ వద్ద ఎస్సై భాస్కరరావు, ఏఎస్ఐ రాజేశ్వరరావు, సిబ్బందితో కలిసి ఆపి తనిఖీలు చేయగా, అతని కారులో ఐదు లక్షల 35 వేల రూపాయల నగదు స్వాధీనం చేసుకున్న పోలీసులు. డబ్బుకు సంబంధించిన ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో నగదును సీజ్ చేసినట్టు తెలిపిన పోలీసులు.



## ఈటల రాజేందర్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకుంటాం

### వడ్డేపల్లి రాజేశ్వర్ రావు

**కూకట్ పల్లి ఏప్రిల్ 17(జనం సాక్షి)**

కూకట్ పల్లి నియోజకవర్గంలో పలు అసోసియేషన్ సభ్యులు, పలు దేవాలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు కూకట్ పల్లి, బాలాజీనగర్, మూసాపేట్, ఫతేనగర్, బాలానగర్, ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్లలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజలు, శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాల్లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. శ్రీరాముల వారి ఆశీస్సులు అందరిపై ఉన్నాయని, ప్రతి పండుగను ఆనందగా జరుపుకుంటున్నామని అన్నారు. బాల రామున్ని జనవరి 22న అయోధ్య మందిరంలో ప్రతిష్ఠించుకున్న విషయాన్ని గుర్తుచేశారు. ఈరోజు అయోధ్య గుడిలో నేరుగా ఆ బాల రాముడి నుదుట మీదకు సూర్య కిరణాలతో సూర్య తిలకం అద్భుతంగా ఉందని అన్నారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఆ తర్వాత మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ గారితో కలిసి పలు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ వేడుకల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## నేడు ఈటల నామినేషన్

### హాజరుకానున్న కేంద్ర మంత్రులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 17 (జనం సాక్షి)**

నామినేషన్ల దాఖలు మొదటి రోజు గురువారం ఉదయం 11 గంటలకు మల్కాజిగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రులు హరిదీప్ సింగ్ పూరి, కిషన్ రెడ్డిలు హాజరు కానున్నారు. కేంద్ర మంత్రులు ఉదయం 8 గంటలకు షామీర్ పేటలోని ఈటల రాజేందర్ నివాసం వద్ద జరిగే సభకు హాజరై, అనంతరం ర్యాలీతో కలెక్టరేట్ కు చేరుకుంటారు. ఈ కార్యక్రమానికి బీజేపీ శ్రేణులు పెద్దఎత్తున హాజరు కానున్నట్టు తెలిసింది.

## ఫార్ములా-ఈ వరల్డ్ చాంపియన్ షిప్ పోటీలో విజేతగా వెర్లీన్

**ఖైరతాబాద్, ఏప్రిల్ 17 (జనం సాక్షి) :**

మిసానో ఇ-ప్రిక్స్‌లో జరిగిన ఏబీబీ ఎఫ్ఐఏ ఫార్ములా ఈ ప్ర పంచ ఛాంపియన్‌షిప్ రౌండ్ 7లో పాస్కల్ వెర్లీన్ విజయం సాధించిన్నట్లు ఫార్ములా ఈ ప్రతినిధులు బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పోటీల్లో ప్రస్తుత ఛాంపియ న్ జేక్ డెన్నిస్ ఆంద్రెట్టి ఫార్ములా ఈ టీమ్‌కు రెండవ స్థానాన్ని పొందగా, జాగ్వార్ టీసీఎస్ రేసింగ్‌కు చెందిన నిక్ కాసిడీ మూడవ స్థానంలో నిలిచారని చెప్పారు. కాగా ఏబీబీ ఎఫ్ఐఏ ఫార్ములా ఈ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో తదుపరి రేసు 2024 మొనాకో ఈ ప్రిక్స్ రౌండ్-8 ఏప్రిల్ 27న జరగనుందని తెలిపారు.

## 25న జెన్-3 ఈవో రేస్ కార్ ఆవిష్కరణ

**ఖైరతాబాద్, ఏప్రిల్ 17 (జనం సాక్షి) :**

ఫార్ములా ఈ, ఎఫ్ఐఏ ఎదురుచూస్తున్న జెన్-3 ఈవో రేస్ కారు-2024ను మొనాకో ఈ-ప్రిక్స్‌ను రూపొందించే ప్రత్యేక సాయంత్రం లాంచ్ సందర్భంగా ఈనెల 25 న ఆవిష్కరిస్తామని ఫార్ములా ఈ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జెఫ్ డాడ్స్ బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ప్రస్తుత జెన్-3 రేస్ కారు పరిణా మంగా ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన, తే లికైన, అత్యంత శక్తివంతమైన సమర్థవంతమైన ఎలక్ట్రిక్ రేస్ కారు ఇప్పటివరకు తయారు చేయబ డిందన్నారు. ఆల్-ఎలక్ట్రిక్ ఛాంపియన్‌షిప్ పరిమి తికి నెట్టబడే రేస్ కారుతో బార్‌ను మరింత పెంచ డానికి సెట్ చేయబడిందన్నారు. సిరీస్ ప్రపంచ స్థాయి డ్రైవర్ల ద్వారాసీజన్లు 11, 12. జెన్-3 ఈఓ మరింత నాటకీయ వీల్ టు వీల్ రేసింగ్‌ను అందిం చడానికి సిద్ధంగా ఉందని చెప్పారు. తాము గ్లోబల్ మోటార్‌స్పోర్ట్స్‌లో మమ్మల్ని అగ్రగామిగా ఉంచు తూ ఆన్-ట్రాక్ పోటీలను కొత్త ప్రమాణాలను ఏ ర్పాటు చేస్తున్నామని చెప్పారు.

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
18 ఏప్రిల్ 2024



## వనపర్తి నల్లచెరువులో వ్యక్తి గల్లంతు

- సంఘటన స్థలంను పరిశీలించిన ఎమ్మెల్యే
- గాలింపు చర్యలు ముమ్మరం చేయాలని అధికారుల ఆదేశించిన ఎమ్మెల్యే

**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 17(జనం సాక్షి)**

వనపర్తి పట్టణం నల్లచెరువులో స్నానం చేసేందుకు వెళ్లి వనపర్తి రాయిగడ్డకు చెందిన ఉందే కోటి కృష్ణయ్య గల్లంతయ్యారు. అతడి ఆచూకీ కోసం అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు. బుధవారం ఉదయం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి సంఘటన స్థలం నల్లచెరువుకు చేరుకొని గాలింపు చర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలింపు చర్యలను ముమ్మరం చేసి గల్లంతయిన వ్యక్తి ఆచూకీ తెలుసుకోవాలని అధికారులు ఆదేశించారు. ఇలాంటి సంఘటనలు వేసవికాలంలోనే ఎక్కువగా జరుగుతుంటాయని తల్లిదండ్రులు వారి పిల్లలను ఒంటరిగా ఈతకు గానీ చేపల వేటకు గాని పంపకూడదని ఆయన సూచించారు.

## శ్రీరామచంద్రుని ఆశీస్సులు అందరిపై ఉండాలి

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

శ్రీరామచంద్రుని ఆశీస్సులు తెలంగాణ రాష్ట్ర ప్రజలపై మహబూబ్ నగర్ ప్రజలతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలపై ఉండాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. బుధవారం శ్రీరామ నవమిని పురస్కరించుకొని జరిగిన వేడుకల్లో భాగంగా మహబూబ్ నగర్ పట్టణంలోని కాలనీలలో గల దేవాలయాల్లో శ్రీ సీతారామ కళ్యాణోత్సవం లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అడుగుల భజనలు, కోలాటాలతో సంబరాలు అంబరాన్ని అంటాయి. ప్రతి వాడ వాడ శ్రీరామ నామం తో మహబూబ్ నగర్ వీధులన్నీ మార్మోగాయి. మహిళలు, చిన్నారులు ఎంతో ఉత్సాహంతో శ్రీ రామ నవమి వేడుకలలో పాల్గొన్నారు. జగదాంబకాలనీ శ్రీ రామచంద్ర రామాలయం, శ్రీనివాస కాలనీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయం, ఏనుగొండ పబ్బతి



ఆంజనేయ స్వామి దేవాలయం, అప్పన్నపల్లి గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో, అయోధ్య నగర్ ఆంజనేయ స్వామి దేవాలయంలో, రాంమందిర్ చౌరస్తా లోని శ్రీ చంద్ర గురుస్వామి ఆలయంలో, రామకోటి స్థూపాలయం ఆలయంలో, వీరన్న పేటలోని పండుగ సాయన్న ఆలయంలో, కుమ్మరి వాడి ఆంజనేయ స్వామి ఆలయం, టిడి గుట్ట హనుమాన్ ఆలయంలో మరియు భూలక్ష్మి కాలనీ సభ్యులు నిర్వహించిన శ్రీ సీతారామ కళ్యాణోత్సవంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజు ఎంతో శుభదినమని రాముడి చరిత్ర మన జీవితానికి అన్వయించుకొని జీవించాలని ఆయన చెప్పారు. శ్రీరాముడు ఒక రాజుగా, ఒక కుమారుడిగా, భర్తగా తన కర్తవ్యాన్ని ఏనాడు విస్మరించలేదని, శాంతి, సహనం ప్రేమ ఆయన చూపిన మార్గం అని, శ్రీరాముడు చూపిన మార్గంలో మనం నడవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని, సోదరభావం తో కలిసి మెలిసి ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి మన్నె జీవన్ రెడ్డి, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, ఎన్‌పి వెంకటేష్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, బుద్దారం సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా రాములోరి కళ్యాణం

### ఎమ్మెల్యే సరితా రాజేష్ రెడ్డి హాజరు



**నాగర్ కర్నూల్ ఆర్సీ ఏప్రిల్ 17(జనంసాక్షి):**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని రామ్ నగర్ కాలనీలో గల సీతారామస్వామి ఆలయంలో బుధవారం నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవంలో స్థానిక ఎమ్మెల్యే సరితా రాజేష్ రెడ్డి దంపతులు పాల్గొని మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హైకోర్టు న్యాయమూర్తి మాధవి లత దంపతులు హాజరుకాగా కళ్యాణం అనంతరం హాజరైన అశేష జనావళిని ఉద్దేశించి ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించేలా చూడాలని కోరారు. రాబోయే వేసవిలో తాగునీటి సమస్య ఏర్పడకుండా అన్ని చర్యలు తీసుకుంటామని ప్రజలు కూడా ఆరోగ్య జాగ్రత్తలు పాటిస్తూ అత్యవసర పరిస్థితులలో బయటకు రావాలని కోరారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలవకుండా ఉత్సవ కమిటీ తీసుకున్న చర్యలను ఆయన ప్రశంసించారు. అనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య అతిథి దంపతులతో పాటు ఎమ్మెల్యే దంపతులను డిఎస్పి మరియు సిఐ ఎస్ఐ లను సన్మానించారు.

## తాగునీటి ఎద్దడిని ఎదుర్కొంటున్న ఎస్సీ కాలనీ వాసులు

**నారాయణపేట జిల్లా బ్యూరో( జనం సాక్షి):**



నారాయణపేట జిల్లా మరికల్ మండలం మాధ్వార్ గ్రామంలోని ఎస్సీ కాలనీ వాసులు త్రాగునీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారు. మిషన్ భగీరథ నీరు మూడు రోజులకు ఒకసారి మాత్రమే వస్తున్నాయని కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మండుటెండల్లో నీరు కావాలంటే ట్యాంకర్ ను ఆశ్రయించాలని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మాధ్వార్ గ్రామం మొత్తం ప్రతిరోజు నీళ్లు వస్తున్న మా ఎస్సీ కాలనీకి మాత్రం మూడు రోజులకు ఒకసారి నీళ్లు వస్తున్నాయని సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా మా మాధ్వార్ గ్రామంలోని ఎస్సీ కాలనీవాసుల సమస్యను సంబంధిత అధికారులు పెడచెవిన పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## మాదిగ జాతి ఆత్మగౌరవం దెబ్బతిస్తే సహించేది లేదు



### కాంగ్రెస్ పార్టీకి రాజకీయంగా పతనం తప్పదు

### ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కర్రెప్ప

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

మాదిగల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసి అన్యాయం చేస్తే కాంగ్రెస్ పార్టీకి పుట్టగతులు ఉండవని జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కర్రెప్ప అన్నారు. బుధవారం నారాయణపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో మొన్న జరిగిన కాంగ్రెస్ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగ ఉద్యమం మీదా మాదిగ న్యాయకత్వం మీద చేసిన వాక్యాను తీవ్రంగా ఖండించారు. రాజకీయంగా మాదిగల అస్తిత్వం, లేకుండా చేయాలని కుట్రపూరితంగా మాదిగలకు రాజకీయ ప్రాతినిధ్యం ఇవ్వటం లేదని వెగ్తుగా మాట్లదారని అన్నారు. మాదిగల అండదండలతో నేను ఈ స్థాయికి వచ్చానని నేను పుట్టిన రెడ్డి కులం నాకు సపోర్ట్ చేయలేదని మాదిగల వల్లే ఈ స్థాయికి వచ్చినని చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ఎందుకు మదిగలపై ఈ విధమైన కక్ష సాధింపు చేస్తున్నాడనీ ప్రశ్నించారు. సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కచ్చితంగా భవిష్యత్తులో మాదిగలకు సముచిత స్థానం ఉందని రేవంత్ రెడ్డి చెప్పడం హాస్యాస్పదంగా ఉందని భవిష్యత్‌లో న్యాయం అంటే ప్రస్తుతం న్యాయం జరగలేదనీ గుర్తించాలని అన్నారు. ఆయన మాటల్లోనే అర్థం అవుతుందన్నారు. అంతే కాకుండా మాదిగలకు చిన్న చితక నామినేటెడ్ పదవులలో అవకాశం ఇచ్చి అవే పెద్ద పదవులు అని మాదిగలను మరోసారి కించపరిచే విధంగా మాట్లాడిన తీరును మేము వ్యతిరేకిస్తున్నామన్నారు. మాదిగ న్యాయకత్వాం మీద ఆ ఉచిత వాక్యాలు చేస్తే మీమల్ని రాజకీయ సమాధి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యమంలో ఎమ్మార్పీఎస్ నారాయణపేట టౌన్ అధ్యక్షుడు ఆనంద్ మాదిగ, అధికార ప్రతినిధి వెంకటేష్ మాదిగ, కార్యవర్గ సభ్యులు తిరుపతి మాదిగ, కృష్ణ మాదిగ, మహేష్ మాదిగ పాల్గొన్నారు.

## పంటలు ఎండుతున్న పట్టించుకోని కాంగ్రెస్

- పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలి
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, మండల ఇన్చార్జి పెద్దిరాజు



**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 17 (జనం సాక్షి)**

రైతులు వేసిన పంటలు ఒకపక్క ఎండుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల గోస వినబడతలేదని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పెద్దిరాజు విమర్శించారు. బుధవారం నాడు వనపర్తి మండల పరిధిలోని చిట్యాల గ్రామంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పోతు శ్రీనివాసులు ఆధ్వర్యంలో బీజేపీ ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహి ంచారు. ఈ ప్రచారానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధికార ప్రతినిధి వనపర్తి మండల ఇన్చార్జి పెద్దిరాజు మాట్లాడుతూ మనకు ఇల్లు కావాలంటే మోదీ మళ్ళీ రావాలని రాష్ట్రప్రభుత్వం ఇల్లు కట్టించకపోతే కేంద్రమే నేరుగా కట్టిస్తుందని ప్రధాని ప్రకటించారని, కరోనా సమయం నుండి నాలుగేళ్లుగా 80 కోట్ల పేదలకు 5 కేజీల బియ్యం అందించి ఆకలి తీర్చారని రాబోయే ఐదేళ్ల కూడా ఉచితరేషన్ అందించడానికి నిర్ణయం తీసుకున్నాడని, 12 కోట్ల టాయిలెట్స్ కట్టించి మహిళల ఆత్మగౌరవం నిలబెట్టారని కేసీఆర్ మాటలు తప్ప చేతలు లేవు అని తేలిపోయింది కాబట్టే మొన్న ఎన్నికల్లోను బొంద పెట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అనేక హామీలు ఇచ్చి వంద రోజులయినా ఒక్కటికూడా అమలుచేయలేదు. వాటిని అమలుచేయించే కొట్లాట లో బిజెపి ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్ ముందుం టారని, రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటాయి.. చేతలు మాత్రం తంగెళు దాటడం లేదు,పంటలు ఎండిపోతున్నాయి.. వీరికి పరిపాలించే సత్తా లేదని గ్రామాల్లో ప్రజలనుకుంటున్నారని మోదీ గారి సర్కార్ అండతో ఈ సమస్యలన్నిటికీ పరిష్కారం ఉందని పేర్కొన్నారు. 500 ఏళ్ల క్రితం రామమందిరం కూలగొడితే దానిని తిరిగి నిర్మంచి దేశం బాగుండాలని తపించింది నరేంద్ర మోదీ గారిని,కాంగ్రెస్ పాలనలో బాంబుల పేలుళ్లతో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, మోదీ పాలనలో బాంబుల మోతలు, తుపాకీ తూటాలు లేని మోదీ పాలనలో భారత్ ఆర్థిక వ్యవస్థ అమెరికాతో పోటీ పడుతుందని మేక్ ఇన్ ఇండియా ద్వారా ఇప్పుడు అన్ని వస్తువులు మనమే తయారు చేసుకుంటున్నం. నరేంద్ర మోడీ పాలన దేశానికి శ్రీరామ రక్ష అని కావున ప్రతి ఒక్కరు కూడా బిజెపి పార్టీకి మద్దతుగా నిలబడి కవలంపువ్వు గుర్తుపై ఓటు వేసి భరత్ ప్రసాద్ ను అధిక మెజారితో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షుడు, మాజీ సర్పంచ్ ఎద్దుల దేవేందర్ మండల ప్రధాన కార్యదర్శి పోతు శ్రీనివాసులు, మండల ఉపాధ్యక్షుడు కాటమోని శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు జంగిడి బాలరాజు, పరికి శ్రీనివాసులు, బూత్ కమిటీ అధ్యక్షులు దేశినేని భాస్కరరావు పాల్గొన్నారు.



## పెద్దమందడి మండల తాగునీటి సమస్యలపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి

### అత్యవసర సమస్యల పరిష్కారానికి 40.80 లక్షల నిధులు మంజూరు

### ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపిన పెద్దమందడి ఎంపీపీ, మండల ప్రజలు

**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 17 (జనం సాక్షి)**

పెద్దమందడి మండలంలో నెలకొన్న తాగునీటి సమస్యల పరిష్కారానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి సానుకూలంగా స్పందించారు. మంగళవారం పెద్దమందడి ఎంపీపీ రఘు ప్రసాద్ పెద్దమందడి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన పంచాయతీ కార్యదర్శుల ప్రత్యేక సమావేశంలో తాగునీటి సమస్యల సత్వర పరిష్కారం కోసం సమీక్ష సమావేశ నిర్వహించి ప్రణాళికలు తయారు చేశారు. మిషన్ భగీరథ ద్వారా తాగునీరు సరఫరా అవుతున్న, పలు గ్రామాల్లో తాగునీటి సమస్య నెలకొందని వాటి పరిష్కారం కోసం అదనంగా నిధులు అవసరం ఉందని బుధవారం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి 40.80 లక్షలను మంజూరు చేశారు. ఈ సందర్భంగా మండల ప్రజల తరపున ఎంపీపీ రఘు ప్రసాద్ ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## శ్రీరాముని దయ, మెదక్ ప్రజల దయ తన మీద ఉండాలి

### మెదక్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు

**తూప్రాన్ ఏప్రిల్ 17(జనం సాక్షి)**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని శ్రీరామచంద్రుడు సుఖ సంతోషాలతో ఏ లోటు లేకుండా ప్రజా పాలన కొనసాగేటట్లు దీవించాలని శ్రీరాముని ప్రార్థించానని మెదక్ ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు తెలిపారు. తూప్రాల్లో రామాలయం వద్ద జరిగిన సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవానికి వచ్చిన సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు శ్రీరాముని దయ మెదక్ ప్రజల దయ తన మీద ఉండాలని తాను ఎంపీగా భారీ మెజారిటీతో గెలవాలని దేవుని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు పథకాలలో ఆరు ఐదు పథకాలు ఇప్పటికే అమలు చేస్తున్నామని ఇందిరమ్మ పాలన రేవంత్ రెడ్డి పాలన సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని అన్నారు ప్రాంతాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ఆయన తెలిపారు సీతారామచంద్రస్వామి దర్శించుకుని అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, ఆంక్ష రెడ్డి, మహిపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జ్యోతి కృష్ణ, వై చైర్మన్ నందాల శ్రీనివాస్, ఆలయ చైర్మన్ బజారు రవీందర్, వేద పండితులు ఉదయ్ కుమార్, శర్మ కౌన్సిలర్లు జ్యోతి రవీందర్, నారాయణ గుప్తా, నాయకులు రేపల్లె శంకర్, గుమ్మడి శ్రీనివాస్ కుమార్, భాగ్యరాజ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలి

### ఎక్సైజ్,పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

### పార్లమెంటు అభ్యర్థి మల్లు రవి

**మల్దకల్ ఏప్రిల్ 17 (జనం సాక్షి)**

ప్రతి కార్యకర్త ఎన్నికలలో తానే ఎంపీ అభ్యర్థిగా పోటి చేస్తున్నట్లు భావించి కష్టపడి పని చేయాలని రాష్ట్ర ఎక్సైజ్ ,పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,కాంగ్రెస్ పార్టీ నాగర్‌కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి మల్లురవి అన్నారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా జెడ్పి చైర్ పర్సన్,గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సరిత, ఏఐసిసి సెక్రెటరీ అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ కలిసి గద్వాల నియోజకవర్గంలో మల్దకల్,మండల కేంద్రంలోజరిగిన రోడ్డు షో ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గతంలో భారాస పాలనలో నియోజకవర్గ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, ఈ ఎన్నికలలో భారాస,భాజపా పార్టీ లకు అవకాశం ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవి ఎంపీగా గెలిపించి రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలకు కానుకగా ఇవ్వడానికి సిద్ధం కావాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఐదు నెలల కాలంలో ఉమ్మడి పాలమూరు జిల్లాకు రూ.5 వేల కోట్ల నిధులు మంజూరు చేశారని,



ముదిరాజ్ లను బీసి-డీ నుంచి బిసి -ఏ లోకి మరుస్తామని ప్రకటించారని,ఆగస్టు 15 లోగా రైతు రుణాలను మాఫీ చేస్తారని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికలలో దేశవ్యాప్తంగా ఎక్కువ స్థానాలు సాధించి కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, రాహుల్ గాంధీ ప్రధాని అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మాజీ సర్పంచ్లు, ఎంపిటిసిలు సింగిల్ విండో, జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## మాదిగలను మోసం చేసిన కాంగ్రెస్



**గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 17 (జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల గద్వాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మంగళవారం పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టికెట్లు మాదిగలకు ఇవ్వలేదని ప్లకార్డులతో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. రాష్ట్రంలోని మూడు ఎస్సీ రిజర్వ్‌డు స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ఒక్క ఎంపీ టికెట్ ఇవ్వలేదనీ, దీంతో కాంగ్రెస్ పార్టీపై మాదిగలు తీవ్ర ఆగ్రహంతో రగిలిపోతున్నారనీ, మాలల కంటే ఎక్కువ జనాభా ఉన్న మాదిగలకు ఒక్క సీటు ఇవ్వకుండా, మూడు ఎంపీ టికెట్లు మాల సామాజిక వర్గానికే ఇవ్వడంపై మండిపడుతున్నారు. కాగా, ఎస్సీ రిజర్వ్‌డ్ స్థానాలైన నాగర్ కర్నూల్ మల్లురవి, వరంగల్ కడియం కావ్య, పెద్దపల్లి టికెట్ గడ్డం వంశీకి కేటాయించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయొద్దని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గద్వాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. గద్వాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లురవి గద్వాలలో పర్యటిస్తున్న సందర్భంగా మాదిగలు ప్లకార్డులు ప్రదర్శిస్తూ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు చిన్నపాడు ఆంజనేయులు, ఎల్కూర్ భాస్కర్ లు మాట్లాడుతూ..తెలంగాణలో నాలుగు శాతం జనాభా కలిగిన తమ రెడ్డి కులానికి ఆరు సీట్లను కేటాయించుకున్న సీఎం రేవంత్ రెడ్డి, 12 శాతం జనాభా గల మాదిగలకు స్థానమే లేకుండా చేయడం, 50% జనాభా కలిగిన బీసీలకు 2 స్థానాలే కేటాయించి ద్రోహం చేశాడని విమర్శించారు. కాంగ్రెస్ ముమ్మాటికీ ప్రజా ప్రభుత్వం కాదు, రెడ్ల, మాలల ప్రభుత్వమేనని అన్నారు. మాదిగలకు ద్రోహం చేసిన పార్టీలన్నీ కాలగర్భంలో కలిసిపోయాయని, ఇదే ధోరణిని అవలంబిస్తే కాంగ్రెస్ పార్టీకి కూడా అదే గతి పడుతుందని హెచ్చరించారు. కాంగ్రెస్ తమ నిర్ణయాన్ని ఉపసంహరించుకొని రెండు పార్లమెంట్ స్థానాలను మాదిగలకే కేటాయించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి సరైన బుద్ధి చెప్పడం కోసం టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కి ఓటు వేసి మాదిగల అందరూ ఏకమై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ని ఎంపీగా గెలిపించి పార్లమెంటుకి పంపుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎలప్ప మాజీ ఎంపీటీసీ, బుచ్చన్న, శంకర్, రంజిత్ కుమార్, మహేష్, నరసింహులు, ఆనంద్, రత్నం, తిమన్న, మేస్త్రి నాగన్న, అయప్ప, మార్కు, ఖాన్న తదితరులు పాల్గొన్నారు.



## పట్టుదల ఉంటే దేన్నైనా సాధించవచ్చు

### ఎమ్మెల్యే మేఘా రెడ్డి

**వనపర్తి బ్యూరో ఏప్రిల్17 (జనంసాక్షి)**

పట్టుదలతో చేస్తే దేన్నైనా సాధించవచ్చునని బండలాగుడు పోటీల ద్వారా నిరూపించవచ్చునని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శ్రీరామనవమి సందర్భంగా బుధవారం వనపర్తి మండలం చివనుగుంటపల్లి గ్రామంలో నిర్వహించిన బండలాగులు పోటీల కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బండలాగుడు పోటీలు పట్టుదలకు నిదర్శనమని గ్రామాలలో ఇలాంటి బండలాగుడు పోటీలు తగ్గిపోతున్నాయని ఇలాంటి పోటీలకు ఎంతో ఆదరణ ఉందని ఆసక్తిగల వ్యక్తులు ఇలాంటి పోటీలను గ్రామాల్లో నిర్వహిస్తే ఒక పండగ వాతావరణం నెలకొని ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి వెళ్లిన ఆయన ముందుగా గ్రామంలోని ఆలయంలో సీతారాములను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఆలయ కమిటీ సభ్యులు మండలాలు పోటీ కార్యక్రమా.. నిర్వాహకులు పాల్గొన్నారు.




## పార్లమెంటు ఎన్నికలలో ప్రచార రథంను జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే

**గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 17 (జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు త్వరలో జరగబోయే నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎన్నికల సందర్భంగా అభ్యర్థి డా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తరపున గద్వాల నియోజకవర్గంలోని ప్రచారానికి సంబంధించిన ప్రచార రథం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, ఎంపీపీ విజయ్, జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్ నరహరి శ్రీనివాసులు, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షులు గోవిందు, ఉపాధ్యక్షులు ధర్మ నాయుడు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రభాకర్ గౌడ్, రఘువర్ధన్ రెడ్డి, భగీరథ వంశీ, వంట భాస్కర్, మోబిన్, విజయ్, సీతారాములు, దేవాన్న, తిమ్మప్ప, ప్రదీప్, రాజు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# ప్రపంచీకరణలో స్త్రీ అస్తిత్వం



చదువుకున్నదీ, సంస్కారం కలదీ, ఎన్నో రాత్రుళ్ళు అతన్ని తృప్తిపరిచింది, అయినా అతడు సుఖాన్వేషణలో మరో ఆడదాన్ని వెతుక్కుంటూ పోయాడు4 - ఓ ఇల్లాలి మానసిక క్షోభ అద్దంలో అబద్దంగా చిత్రించబడింది.

పెళ్లి ఒక అవసరమేనా? చేసుకునే వాళ్ళకి శారీరకంగా, చేయించే వాళ్ళకి ఆర్థికంగా, అర్థేచ, మోక్షేచ, కామేచ అన్నారు గానీ మనసేచా అనలేదు. వీటికోసమే 'నాతిచెరామి' అనిపిస్తే అర్థమేముంది?

పదహారేళ్ల లలిత మదిలో నాటుకున్న ఈ ప్రశ్నలకు దొరకని జవాబులను వెతుక్కుంటూ తన ప్రాణాలు సైతం వదలవలసిన పరిస్థితి ఆ పసివయసులో ఎందుకు వచ్చింది. ఇది సమాజం మొత్తం ఆలోచించవలసిన విషయం.

**4. ప్రపంచీకరణ కథలలో స్త్రీ - రాజకీయ జీవిత చిత్రణం:**

రాజకీయాల్లో మహిళా రిజర్వేషన్లు స్త్రీల విజయమా లేక మగాడికి బానిసగా ఇంకా పూర్తిగా రీరుకు పోతూ, మగాడి విజయానికి పరిచిన పూల రహదారా అన్నది ప్రశ్నగానే మిగులుతోంది. రాజకీయంగా, ఆర్థికంగా స్త్రీలు ఎంత ముందడుగు వేసినా వారి జీవితాలింకా బానిసత్వంలోనే మగ్గుతున్నాయి. రాజకీయంగా, ఆర్థికంగా స్త్రీలు ఎంత ముందడుగు వేసినా, ముందడుగు వేస్తున్నా స్వేచ్ఛగా స్వంత నిర్ణయాలు తీసుకునే హక్కుకానీ, స్వంత ఖర్చులు పెట్టుకోగల స్వేచ్ఛకానీ ఆడదానికి లేదని ప్రపంచీకరణ శకం నాటి కథల్లోని స్త్రీ జీవన చిత్రణ నిరూపిస్తుంది.

రాజకీయాల్లో మహిళల రిజర్వేషన్ల పుణ్యమాని తన భర్త ఒత్తిడి మీద రాజకీయాల్లో ప్రవేశించి, మండలాధ్యక్షురాలిగా పదవి స్వీకరించిన శ్వేత ప్రజాభిమానం సంపాదించి మండలంలో, జిల్లాలో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంటుంది. సంసార జీవితానికి, రాజకీయ జీవితానికి వారధిలా నిలిచి ఎన్నో ఒడిదుడుకులను రాజకీయంగా, సంసార పక్షంగా ఎదుర్కొంటుంది. స్త్రీ ఎంత సమర్థవంతురాలు, తెలివిమంతురాలు అయినప్పటికీ భర్తకు మాత్రం తానొక బానిస మాత్రమే. మగాడి చేతిలో కీలుబొమ్మగా మారిన ఆడదానికి ప్రపంచీకరణే కాదు ఇంద్లో అద్భుత ప్రపంచం ఆవిర్భవించినా ఆమె ఇలా కాలుతూనే ఉంటుందనడానికి అవిశ్వాసం కథలోని శ్వేత పాత్ర నిదర్శనంగా నిలుస్తూ మహిళలను హెచ్చరిస్తున్నట్లుగా రీడా కనిపిస్తుంది. పదవిలో ఉన్నపుడే బాగా సంపాదించుకోవాలన్న తపనతో శ్వేత భర్త రామకృష్ణ శ్వేత నుండి అక్రమంగా డబ్బు సంపాదనకు బలవంతపెడతాడు. ఆమెకు బదులు అతనే లంచం తీసుకుంటూ, తాను లంచం తీసుకున్నాడు కాబట్టి ఆ పనులన్నీ శ్వేతను చేయవలసిందిగా అజ్ఞాపిస్తాడు. కాదంటే చేయి చేసుకోవడం, ఇలా రోజుకొక హింస. ఇది మహిళలపై మగాడి రాజకీయం. పదవీ, పలుకుబడి, డబ్బుపై వ్యామోహాలు మనిషిని ఎంతగానో దిగజార్చటం ఒక ఎత్తయితే వాటికోసం మనసుకు కష్టమయినా ఇష్టం లేని పనిని చేయవలసిన అనివార్య స్థితి ఏవిధంగా నెలకొంటూందో, మహిళలు అడకత్తెరలో పోకచెక్కలా ఎలా విలవిలలాడుతున్నారో వివరిస్తున్నాయి ఈ కథలు.

ప్రజానాయకులకు ఇద్దరు పిల్లలకు మించి ఉండూడదు. పంచాయత్ రాజ్ చట్టం 1994 ఆర్టికల్ 19 (3) ప్రకారం మూడో బిడ్డని కనగానే అదిలాబాద్ జిల్లా నెన్నెల మండలాధ్యక్షురాలిని పదవినించి సస్పెండ్ చేశారు. అసలే ఇక్కడ నాకు ఎమ్మీవో గాడికి పడిచావట్లేదు. మూడో బిడ్డ పుడితే నీ పదవి పోతుంది. అందు అబార్షన్ అంటున్నాను - అంటున్న రామకృష్ణ మాటలు ఆడపిల్ల పుట్టబోతోందన్న ఆనందంలో మునిగి ఉన్న శ్వేతకు పిడుగు పడ్డ భావనను కలుగచేస్తాయి.

తన భార్య మనసుకు గాయమవుతుందేమో అన్నది ప్రక్కన పెడితే అసలామెకు మనసే లేనట్లు స్టేట్‌మెంట్ ఇచ్చిన రామకృష్ణలాంటి స్వార్థ పూరిత భర్తలు ఎంతోమంది నేటి సమాజంలో ఉన్నారు. బయటికి పెద్దమనుషుల్లా చెలామణి అవుతూ, స్త్రీని ఎన్ని విధాలుగా దగా చేయవచ్చో, మరెంతగా నరకయాతనకు గురిచేయవచ్చో అన్నీ చేస్తూ తాము మాత్రం విలాసవంతంగా, హుందాగా కాలం గడుపుతున్నారు.

కడుపులో పిండాలతో రాజకీయమాడుకునే మనల్ని ఏ బిడ్డా క్షమించదేమో7 కడుపులో పిండాల్ని రాజకీయాలకోసం రీడా చంపుకో వలసిన దౌర్భాగ్యం స్త్రీకి వాటిల్లిందనడానికి ఇది ఒక ఉదాహరణ మాత్రమే!

ఒకవేళ కాదని మొండిగా నిలబడినా చివరికి ఎన్ని ప్రయోగాలయినా చేసి ఆడదాని తలవంచేలా చేయడమే మగాడి కర్తవ్యం. శ్వేత విషయంలో అలానే జరుగుతుంది. ఆమె తల్లితనమే గొప్పనుకుంటుంది, దాంతో ఆమె కడుపుపై బలంగా పిడికిలి తాకడం, కళ్ళు మూసుకుని ముడుచుకు పడుకున్న పసిగుడ్డు శాశ్వతంగా కళ్ళు మూయడం క్షణాల్లో జరిగిపోతుంది. ఈ దృశ్యం కనుల ముందు సజీవంగా ప్రత్యక్షమయ్యేలా ఈ కథలో చిత్రించబడింది.

రాజీనామా చేస్తానన్న శ్వేతతో నేను విడాకులిస్తానన్న భర్త ఆఖరి అస్త్రం ప్రయోగింపబడుతుంది. చివరికి శ్వేత మౌనం దాల్చక తప్పని పరిస్థితి నెలకొంటుంది. ఇది ఆడదాని అసహాయ స్థితి. భార్యలకు మాత్రమే అవసరమవుతున్న భర్త అండ దుస్థితి.

ఇటువంటి క్లిష్టమయిన పరిస్థితులనుండి స్త్రీలు బయటపడే మార్గాలు స్త్రీలే సృష్టించక తప్పదన్న సత్యాన్ని మనముందుంచుతోంది అవిశ్వాసం కథ.

**5. ప్రపంచీకరణ స్త్రీ - ఉద్యోగం - సంసారం - స్త్రీ పురుష సంబంధాలు:**

మగాడు ఆడదాన్ని ఏనాడూ సమాన దృష్టితో చూడడు. అలా చూస్తున్నాడూ అంటే దాని వెనక ఖచ్చితంగా తన స్వార్థం ఉండనే ఉంటుందన్న విషయం నిరూపిస్తున్న కథ హింసధ్వని (నాతిచరామి కథల సంపుటి)

ప్రభాకర్ తన భార్య రజనికి వంటింట్లో సహాయం చేస్తూ మా తరం వాళ్ళు వెనకటి మగాళ్లలా కాదు, స్త్రీలను తలుపుచాటుకి ఉంచట్లేదు. ఇంటి పనిలో, వంటపనిలో మేము చేస్తున్నంత హెల్ప్ ఏ కాలంలోనూ, ఏ మగాళ్లూ చేయ లేదు. అందు మా తరం మగాళ్లే గొప్పంటాను8 అంటూ గొప్పలు పలుకుతున్న ప్రభాకర్ నిజస్వరూపం తన భార్య రజని తాను ఆరునెలల పాటు ఉద్యోగానికి సెలవు పెడుతున్నాననడంతో బయట పడుతుంది. ఆర్నెల్లు ఉద్యోగం మానేస్తావా, నెలకు ఆరువేల చొప్పున ముప్పైయారు వేలు నష్టం. నీమేయినా మతి పోయిందా, నువ్వు లీవ్ పెడితే చంపేస్తాను అంటాడు.

డిగ్రీ కాగానే ఉద్యోగం, ఉద్యోగం రాగానే పెళ్లి, పెళ్లితో పిల్లలు, రోజూ ఆఫీస్, రొటీన్ రొటీన్, ఎడతెగని శ్రమ. ఎల్ జీ చదువునుంచీ అలసట-అలసట. ఎందుకో నాలో సహజసిద్ధమైన ఆడతనం ఆర్నెల్లయినా గృహిణిగా ఉండాలని కోరుకుంటోంది. అనుభూతులను కోల్పోతుంటే జీవితం నిస్సారమై ఏదో వెలితి ఏర్పడుతోంది. ముఖ్యంగా మా ఉద్యోగినుల్లో అంతరాంతరాల్లో పేరుకుంటున్న అసంతృప్తి ఇది. ఆ

రేపటి సంచికలో

# లవ్ యూ షాహిదా

**- స్కైబాబ**

అన్నది. 'అరె.. నా మీద నీకేదో ప్రత్యేకమైన హక్కున్నట్లు మాట్లాడ్తవేంది?' అన్న. 'హక్కే.. మాట్లాడాల్సిందే..!'

'అస్సలు మాట్లాడ.. ఏం చేసుకుంటవో చేస్కో..!' అని ఫోన్ కట్ చేసిన.

రెండు మూడుసార్లు ట్రై చేసి మెసేజ్ పెట్టింది- 'సారీ రా.. విసిగించనులే.. కాస్త తగ్గిస్తాలే.. అప్పుడప్పుడైనా మాట్లాడరా..' అని.

'సరేలే..' అన్న. అప్పట్నుంచి కొద్దిగ తగ్గించి రెండు మూడ్రోజులకు ఒకసారి మాట్లాడ్తానికి ట్రై చేసేది. ఇంకా తగ్గించాల్నని తను కాల్ చేసినప్పుడల్లా బిజీ అంటూ మెసేజ్ పెడుతూ ఎప్పుడో ఒకసారి మాట్లాడుకుంట కొన్నాళ్లకు మొత్తానికే తన ఫోన్ ఎత్తడం మానేసిన. షానాసార్లు ట్రై చేసింది. కాని నేను పట్టించుకోలేదు. అసలే కొత్త ఆఫీస్‌లో నాకు పనెక్కువైపోయింది. పైగా ఇంపార్టెంట్ నవల ఒకటి రాయాలనే పనిలో పడ్డ. అలా మొత్తానికి షాహిదా బెడద తగ్గింది. కాని ఎప్పుడో ఒకసారి కాల్ చేసి చూసేది. మెసేజ్ పెట్టేది.

'ఎలా ఉన్నావ్ రా..! ఒకసారి మాట్లాడొచ్చుగా!' అని.. 'నేను మీ ఊర్లోనే ఉన్నా' అని.. 'మా ఊరివైపు వస్తే చెప్పు' అని.. 'నీతో మాట్లాడక ఇన్ని నెలలైంద'ని.. 'నీ గొంతు వినాలని ఉంద'ని.. పట్టించుకోడం మానేసిన.

సింపతికి పోతే నా టైం కిల్లవుతుందని నా బాధ. అలా మాట్లాడకుండా వదిలేసిన షాహిదా నుంచి అవాళెందుకో ఒకటే ఫోన్లు. వేరే ఏదో నెంబర్ నుంచి కూడా వస్తున్నయ్ కాల్స్. అది తనదే అయివుంటదని ఎత్తలేదు. ఏమైం ఉంటుందా..? ఎందుకు అన్నిసార్లు చేస్తుందా? అని ఆలోచనలొచ్చినా పట్టించుకోకుండా ఆఫీస్‌లో పని చేసు కుంటున్న.

కాసేపటికి చూస్తె షాహిదా నుంచి ఒక మెసేజ్. ఓపెన్ చేసి సూషిన.

"సర్! షాహిదా మా మమ్మీ. తనకు హార్ట్ స్ట్రోక్ వచ్చింది. కండిషన్ ఏమంత బాలేదు. హైదరాబాద్‌లోనే మలక్‌పేట్ యశోదా హాస్పిటల్‌లో ఉంది. పొద్దున కష్టంగ మాట్లాడింది. మీ పేరు చెప్పి ఒకసారి మిమ్మల్ని చూడాలని ఉందని చెప్పింది. ఒకసారి వచ్చి వెళ్తారా సర్! ప్లీజ్!"

షాక్ తిన్న. బాధనిపించింది. 'అరె, అంతగనం బాగలేకున్నా తనను చూడాల్నని అన్నదా..! అయ్యో..!' అనిపించి మనసంతా పిండినట్లయింది. ఆఫీస్‌లో పర్మిషన్ తీస్కొని 4 గంటలకే బయల్దేరిన మలక్‌పేటకు. గుండె బరువెక్కి పొయింది. బండి నడుపుతున్న గని షాహిదా ఆలోచనలే ముసురుకున్నయ్

మది నిండా.. తనని చూడాలని షానా ఉండేది తనకు. పరిపరి విధాలా సోంచాయించేటోన్ని. తను 'రా' అంటుందని తను కూడా 'వే..' అనేటోడు. చికాకు పెట్టినప్పుడు తిడితే

నవ్వేది. పాట పాడమని చంపేది.. 'చూడాలని ఉందే నిన్ను' అంటే 'ఆ ఒక్కటి అడక్కు' అని నవ్వేది. 'చూస్తే నీ సొమ్మేం పోతుందే!?' అంటే.. 'వద్దురా..


నా స్నేహం ఇలాగే మిగలనీ నీ జీవితంలో..!' అనేది.

వయసులో అంత పెద్దదయినా షానా హుషారు గుండేది. ఆమె చలాకీ మాటలు.. ఊహలు.. అవన్నీ చూసి ఆశ్చర్యమనిపించేది. 'ఒక నవల రాయి షాహిదా.. నువ్వు రాయగలవు.. రాస్తే చాలా బాగా వస్తుంది. నీ జీవితాన్నే ఒక మంచి నవలగా మలచవచ్చు.. అసలు నువ్వు ఏంటి ? నీ చుట్టూ ఉన్న నీ వాళ్లు - ముస్లిం సమాజం నిన్నెలా

నడిపించింది? నీలో పేరుకుపోయిన ఖాళీలేంటి ? ఇలా నువ్వు ఎన్నో రాయొచ్చు.. రాయి షాహిదా.. నేను ఎడిట్ చేస్తాగా.. నువ్వయితే రాయి..' అని షానాసార్లు

చెప్పిన. రాస్తాననేది.. కాని.. కుదురుగా ఉండే మనిషి కాదు.. అందుకే రాయలేదేమో ననిపించేది.

తన భర్త చనిపోయి షానా యేళ్లయిందని.. తనకు ఇద్దరు కొడుకులు, ఒక బిడ్డఅని.. చిన్న కొడుక్కి తనంటే షానా ఇష్టమని.. మిగతావాళ్లు వాళ్ల వాళ్ల జీవితాల్లో బిజీ అయిపోయారని చెప్పింది షాహిదా. హాస్పిటల్ చేరుకొని




కాల్ చేసిన. షాహిదా కొడుకొచ్చి కలిషిండు. తన పేరు జుబేద్ అని పరిచయం చేసుకున్నడు. మనిషి బాగున్నడు.

"రండి సర్.." అని లోనికి తీస్కెళ్తున్నడు.

"ఎప్పుడు జాయిన్ చేశారు?" అడిగిన.

"త్రీ డేస్ అయింది సర్.. నేను సిట్జర్లాండ్‌లో ఉంటాను. లక్కీగా వారం కింద వొచ్చి ఉంటిని. 3 డేస్ కింద మార్నింగ్ టైంలో పడిపొయింది మమ్మీ.. లోకల్ హాస్పిటల్‌కి తీస్కెళ్లాను. సివియర్ స్ట్రోక్ అని చెప్పారు. హైద్రాబాద్ తీస్కెళ్లండంటే వెంటనే తీస్కొచ్చాను.."

"డాక్టర్స్ ఏమంటున్నారు? ప్రజెంట్ సిచ్యుయేషన్ ఏంటటా?"

"కష్టమ్ అంటున్నారు సర్! ఆ యేజ్‌లో సర్జరీ కూడా కుదరదని చెప్పారు.." అతని గొంతులో బాధ.

"ఓహ్.." నిట్టూర్చిన. ఇంకేమనాలో సమజ్ కాలె. ఐసీయూ దగ్గరి కెళ్లినంక మాస్క్ డ్రెస్ వేసుకొని ముక్కుకు మాస్క్ వేసుకొన్న.

"వెళ్లండి సర్.. సిక్స్‌త్ బెడ్" అన్నడు జుబేద్.

ఐసీయూ సల్లగా ఉంది.. షాహిదా బెడ్ వైపు నడుస్తుంటే మనసు మరింత భారమైంది. దగ్గరికెళ్లి చూసిన. తెల్లని పండు ముసలి మొఖం. ఎంతో కళ ఉంది ఆ మొఖంలో.. పూర్తిగా తెల్లబడ్డ వెంట్రుకలు దిండుకు తలకు మధ్య నలిగి ఉన్నయ్.. నిద్రలో ఉన్నట్లుగా కనురెప్పలు.. ఛాతీదాంక బెడ్‌షీట్ కప్పి ఉంది. ఆ అద్భుతమైన మొఖాన్ని కొద్దిసేపు అలా చూస్తు ఉండిపొయ్న. ఈమెతోనా నేను ఇన్నాళ్లు మాట్లాడింది అనుకుంటే నమ్మకమే కలగనట్లు అనిపించింది.. నోస్‌పీస్ తీసేసి మెల్లగా పిలిచిన..

"షాహిదా..!"

ఆ కండ్లు తత్తరపడ్డయ్.. మనిషిలో ఏదో ప్రకంపన. మెల్లగా పిలిషినా గూడా అంతగనం స్పందనను సూషి ఆశ్చర్యమేసింది నాకు.

మెల్లగా కండ్లు తెరిషింది షాహిదా.. నన్ను సూడంగనే ఆ కండ్లల్లో ఒక మెరుపు రావడం మొదలైంది. నేను మొఖంలో నవ్వు పులుముకొని చూస్తున్న తన దిక్కే.

మెల్లగ తన మొఖం గూడా విచ్చుకుంది. పెదవులపై నవ్వు. మెల్లగ అన్నది.. చాలా కష్టంగా వొస్తున్నది మాట-

"వచ్చినందుకు షుక్రియా..!" అని.

నేను ఉండలేకపొయ్న. ఒక అడుగు ముందుకేసి వంగి కుడిచేత్తో తన తల నిమిరిన. కండ్లు మూసి తన్మయంగ ఫీలయ్యింది.

"యూసుఫ్!" నేను ఇంకాస్త తన దిక్కు వంగిన.

"నిన్ను చాలా విసిగించాను.. నీతో కలవాల్సి ఉండె..

రేపటి సంచికలో

## రాష్ట్రమంతటా సాధారణ వర్షపాతం

**మంచి వర్షాలు కురుస్తాయన్న వాతావరణశాఖ**

**హైదరాబాద్:** రానున్న వానాకాలంలో రాష్ట్రమంతటా సాధారణ వర్షపాతం మించి అధిక వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ అంచనా వేస్తోంది. ముఖ్యంగా తూర్పు తెలంగాణ జిల్లాలైన ఉమ్మడి ఖమ్మం, ములుగు, భూపాలపల్లి, వరంగల్, హనుమకొండతోపాటు నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లోని కొంత భాగంలో అధిక వర్షపాతం నమోదవుతుందని తెలిపింది. ఈ మేరకు జూన్-సెప్టెంబరు నెలల మధ్య వర్షాల ప్రభావంపై హైదరాబాద్ వాతావరణశాఖ నివేదిక విడుదల చేసింది. 'ఎల్ నినో పరిస్థితులు జూన్ నాటికి పూర్తిగా బలహీనపడతాయి. లానినా పరిస్థితులు జులైలో పుంజుకుంటాయి. నైరుతి రుతుపవనాలు జూన్ 8, 11వ తేదీల మధ్య రాష్ట్రంలోకి ప్రవేశిస్తాయని భావిస్తున్నాం.

## సమాజంలో మంచిని గ్రహించాలన్నదే రామాయణ పరమార్థం

- సీతారాముల ఆశీస్సులు ప్రజలపై ఉండాలి
- రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభ ప్రద్ పటేల్

**తాండూరు ఏప్రిల్ 17(జనంసాక్షి) :** సీతారాముల పవిత్ర భార్యా భర్తల బంధం అజరామరమైన దని, భవిష్యత్ తరాలకు ఆదర్శనీయమైనదని రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ అన్నారు. బుధవారం యాలాల మండలం జుంటుపల్లి శ్రీ సీతారామ స్వామి ఆలయంలో జరిగిన సీతారాముల వారి కళ్యాణంలో శుభ ప్రద్ పటేల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయనను ఆలయ నిర్వాహకులు ఘనంగా స్వాగతించి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారా ముల వారి ఆశీస్సులు తాండూర్ నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో జీవనం సాగించాలని ఆకాంక్షించారు. మానవ సమాజంలో మంచిని గ్రహించాలి అన్నదే రామాయణ పరమార్థం అన్నారు. హైందవ ధర్మ విలువల ప్రామాణికతకు పెద్ద పీట వేసే హిందువుల పండుగ ఏదన్నా ఉంది అంటే అది శ్రీరామనవమినేనని శుభప్రద్ పటేల్ తెలిపారు. అనంతరం తాండూర్



రసూల్ పూర హను మాన్ మందిర్, మల్ రెడ్డిపల్లి హను మాన్ మందిర్ లో జరిగిన సీతారాముల కళ్యాణంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ డిస్ట్రిక్ట్ డెవలప్ మెంట్ ఫోరం అధ్యక్షులు కె.శ్రీనివాస్, ఎ.న్.ఎస్ ట్రస్ట్ నాయకులు భాను ప్రసాద్, నరేశ్ గౌడ్, సాయి,జుంటుపల్లి వాసులు ప్రకాశ్ గౌడ్,వెంకట్ రాములు, శాంతప్ప, వెంకటప్ప పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అసమ్మతి వల్లనే పార్టీనీ వీడిన కెఎన్‌ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్‌రెడ్డి

**దోమ, ఏప్రిల్ 17 (జనం సాక్షి) :**



గత ఎన్నికల్లో రామ్మోహన్ రెడ్డి ప్రొదెయ పడితేనే కాంగ్రెస్ లో చేరాను. కానీ మాట తప్పటం జరిగింది. ఎన్నో మాయ మాటలు చెప్పి ఎన్నో పదవులు చూపిస్తా అని కూడా అన్నారు. ఇపుడు అడిగితే ఎలాంటి పదవులు లేవు అని అన్నారు.కానీ అదే తాండూరు లో ఉన్న మనోహర్ రెడ్డి మి కన్న తర్వాత పార్టీ లోకి వచ్చిన వ్యక్తి ఎన్నో పదవులను తెచ్చుకోవడం జరిగింది.అలానే గ్రామ పంచాయితీ పదవులు కూడా లేవు. రామ్మోహన్ రెడ్డి నాకు మాట ఇచ్చి తప్పడం వల్లనే నేను కాంగ్రెస్ పార్టీ కి రాజీనామా చేస్తున్న. ఇంకో ముఖ్య విషయం రామ్మోహన్ రెడ్డి కాంగ్రెస్ బూత్ లెవెల్ కార్యకర్తల వల్ల గెలిచ అంటున్నారు. కానీ బి ఆర్ ఎస్ పార్టీ మీద వ్యతిరేకత వల్లే నీవు గెలిచవ్ అన్నారు. రామ్మోహన్ రెడ్డి మీద అసంతృప్తితో నేను పార్టీ నీ వెడుతున్న అన్ని అన్నారు. తదుపరి ఏ పార్టీ లో చేరుత అని అనట్లె కానీ నా దేశం కోసం దేశ భవిష్యత్ కోసం పని చేస్తా. అందుకనే సేవ కార్యక్రమాలు చేస్తా గత 8 సంవత్సరాలు చేసిన విధంగానే ఇపుడు కూడ చేస్తా అని అన్నారు. నేను పార్టీ లో చేరడం ఇష్టం లేదు కానీ ప్రజల సమస్యల కోసమే పార్టీ ఎందుకు అంటే ఏ ప్రభుత్వ ఆఫీసు లోకి రానివ్వరు కానీ అదే పార్టీ లో గౌరవం ఉంటుంది అని అన్నారు. కేవలం ప్రజా సేవకే పార్టీ కానీ నాకు ఎలాంటి పదవులు ఆశలు లేవు. ఇపుడు జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో 50 వేల మెజారిటీ వస్తది అంటున్న రామ్మోహన్ రెడ్డి వస్తె గనక నేను మా గ్రామంలో గల బోనమ్మ గుడి దగ్గర ముక్కు బూమికి రాస్తా ఒక వేళ ఆ మెజారిటీ రాని పక్షాన నువు మా గుడి దగ్గర ముక్కు భూమిక రాస్తావా అని సవాల్ విసిరాడు. ఈ కార్యక్రమంలో దోమ మండల బిసి సంగం అధ్యక్షులు మ్యకల గోవర్దన్, బొంపల్లి వెంకట్రాములు అంజియ్య పాల్గొన్నారు.

## వైసీపీ అవినీతి, రాక్షస పాలనను తరిమికొట్టాలి

- అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలి
- రామరాజ్యం స్థాపిద్దామని ప్రజలకు టిడిపి జనసేన పిలుపు
- ఓట్లు చీలకుండా ఉండేందుకే పొత్తులు పెట్టుకున్నాం
- పెడన సభలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ వెల్లడి



**పెడన, ఏప్రిల్ 17 (జనంసాక్షి) :**

వైసీపీ అవినీతి, రాక్షస పాలనను తరిమికొట్టాలని ఓటర్లకు టిడిపి, జనసేన నేతలు పిలుపునిచ్చారు. ఏపీ అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలని, రాష్ట్రంలో త్వరలో రామరాజ్యం స్థాపిద్దామని పిలుపునిచ్చారు. ఏపీ అసెంబ్లీ ఎన్నికలు-2024లో విజయమే లక్ష్యంగా దూసుకెళ్తున్న టీడీపీ, జనసేన పార్టీల అధినేతలు నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ మరోసారి వైసీపీ ప్రభుత్వాన్ని ఎండగట్టారు. పెడనలో జరిగిన రోడ్ షో అనంతరం బహిరంగ సభలో ఇద్దరూ మాట్లాడారు. ఈ ఎన్నికలు చాలా కీలకమైనవని జనసేనాని పవన్ వ్యాఖ్యానించారు. ఓట్లు చీలకుండా ఉండేందుకే పొత్తులకు వెళ్లామని ఆయన పునరుద్ఘాటించారు. అందరూ కలిసి పనిచేయాలని, ప్రజల్లోకి వెళ్లాలని జనసేన, టీడీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వైసీపీకి ఓటమి భయం పట్టుకుందని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. టీడీపీ నేతలపై కుట్రలకు పాల్పడుతున్నారని, సీఎంపై గులకరాయి ఘటనలో వైసీపీ నీచమైన డ్రామాలతో అభాసుపాలైందని ధ్వజమెత్తారు. ఈ కేసులో బోండా ఉమను ఇరికించేందుకు కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. తప్పు చేసిన అధికారులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని చంద్రబాబు హెచ్చరించారు. ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతున్నా కొద్దీ అధికార పార్టీ కుట్రలను మరింత పెంచుతోందని విమర్శించారు. హత్యాయత్నం అంటూ టీడీపీపై బురద వేయాలని చూశారని, వైసీపీ కుతంత్రాలను పసిగట్టి ప్రజలు ఛీకొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీళ్లే నిందితులు అంటూ వడ్డెర కాలనీకి చెందిన యువకులు, మైనర్లను పోలీసులు తీసుకుపోయారని అన్నారు. దీంతో బాధిత వడ్డెర కుటుంబాలు తీవ్ర ఆందోళనలో ఉన్నాయన్నారు. అసలు రాయి విసిరింది ఎవరు.. కారణాలేంటో చెప్పకుండా.. మళ్లీ కుట్రలకు నీచపు ప్రయత్నాలు చేస్తున్నారని వైసీపీపై చంద్రబాబు మండిపడ్డారు.

అధికార దుర్వినియోగంపై ఈసీ దృష్టి పెట్టాలని, టీడీపీపై నింద వేయడానికి పోలీసులతో తప్పులు చేయిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో టీడీపీ అభ్యర్థులు, ముఖ్యనేతలను కేసుల్లో ఇరికించేందుకు కుట్రలు పన్నుతున్నారన్నారు. నిందితులతో టీడీపీకి సంబంధాలున్నట్లు చిత్రీకరించేందుకు కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార పార్టీ ప్రలోభాలు, ఒత్తిళ్లకు లోనై తప్పుడు కేసులు పెట్టినా, తప్పు చేసినా జూన్ 4 తర్వాత ఏర్పడే కూటమి ప్రభుత్వంలో కఠినంగా శిక్షిస్తామని చంద్రబాబు హెచ్చరించారు. మద్యం నిషేధిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్.. సారా వ్యాపారిగా మారారని జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆరోపించారు. కల్తీ మద్యం ద్వారా రూ.40వేల కోట్లు సంపాదించి.. ఆ డబ్బుతో ఓట్లు కొనేందుకు ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. భీమవరం నుంచి మారానని జగన్ చాలా బాధపడుతున్నారు. వైకాపా అభ్యర్థులను ఎందుకు మార్చారో జగన్ చెప్పాలి. విద్యుత్ ఛార్జీలు ఐదేళ్లలో పదిసార్లు పెంచారు. పెడనలో ఏ పని జరగాలన్నా ఇక్కడి ఎమ్మెల్యేకు డబ్బులు ఇవ్వాలి. మట్టి మాఫియాపై ఫిర్యాదు చేశాడని ఓ వ్యక్తిని చెట్టుకు కట్టేసి కొట్టారు. పట్టాదార్ పాస్‌బుక్ కావాలంటే రూ.10వేలు అడిగే ఎమ్మెల్యేలు ఉన్నంత కాలం యువతకు ఉపాధి అవకాశాలు రావు. మత్స్యకారుల పొట్టకొట్టే 217 జీవోను వైకాపా ప్రభుత్వం తెచ్చింది. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధిని కూడా దారి మళ్లించారు. మున్సిపల్ కార్మికులను ఇబ్బంది పెడుతున్నారు. ఉపాధి హామీలో ఎక్కువ అక్రమాలు జరిగింది ఏపీలోనే అని కేంద్ర మంత్రి చెప్పారు. కృష్ణా నదిలో ఇసుక మాఫియా ఇష్టారాజ్యంగా తవ్వకాలు జరపడం వల్ల ఈ జిల్లాలో 71 మంది చనిపోయారు. ఓటమి కళ్లకు కనిపిస్తుండటంతో.. జగన్‌లో రోజు రోజుకు ఫ్రస్టేషన్ పెరుగుతోంది. అందుకే భీమవరంలో నాపై విమర్శలు చేశారు. కూటమి అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ నిర్వహిస్తాం. ప్రకృతి వనరులను దోచేసిన వైకాపా నేతలకు శిక్ష పడేలా చేస్తాం అని పవన్ కళ్యాణ్ ప్రకటించారు.

## డ్రగ్స్ విక్రయిస్తున్న ఇద్దరు విద్యార్థుల అరెస్ట్

**హైదరాబాద్, ఏప్రిల్ 17 (జనంసాక్షి) :**

మాదాపూర్‌లో డ్రగ్స్ విక్రయిస్తున్న ఇద్దరు ఇంజినీరింగ్ విద్యార్థులను ఎస్‌వోటీ పోలీసులు అరెస్టు చేశారు. ఏపీలోని రాజమహేంద్రవరానికి చెందిన గుత్తులు శ్యామ్‌బాబు, కాటూరి సూర్యకుమార్‌లను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ.4.2 లక్షల విలువ చేసే 28 గ్రాముల ఎండీఎంఏ, రెండు ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. బెంగళూరులోని కీలక నిందితుడు సోల్‌మెన్ నుంచి వీరు డ్రగ్స్ తీసుకొచ్చి.. రాజమహేంద్రవరంలో విద్యార్థులకు అధిక ధరకు విక్రయిస్తున్నట్టు దర్యాప్తులో తేలింది. నిందితులిద్దరూ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కుమారులని పోలీసులు తెలిపారు. ఉన్నత చదువులకోసం బెంగళూరుకి వెళ్లి డ్రగ్స్ దందాలో దిగారని పేర్కొన్నారు. దర్యాప్తు నిమిత్తం డ్రగ్స్‌తో సహా నిందితులను మాదాపూర్ పోలీసులకు అప్పగించినట్టు చెప్పారు.

## సొలిస్ హాస్పిటల్ సౌజన్యంతో మజ్జిగ చలివేంద్రాలు ప్రారంభం

**కాప్రా, ఏప్రిల్ 17 (జనంసాక్షి) :**




సోలిస్ ఐ కేర్ హాస్పిటల్ సొంత నిధులతో ఈసీఐఎల్ చౌరస్తా, రాధిక థియేటర్ చౌరస్తా, వంపుగూడలో మజ్జిగ చలివేంద్రాలు ఏర్పాటు చేశారు.బుధవారం శ్రీరామ నవమి సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సొలిసి ఐ కేర్ హాస్పిటల్ డైరెక్టర్ మందరం పార్టీ భార్గవ్ రామ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సొలిస్ ఐ కేర్ హాస్పిటల్ చేస్తున్న స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను కొనియాడారు. శ్రీరామనవమి సందర్భంగా బుధవారం పానకం, మజ్జిగ, మంచినీళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, కాసం మహిపాల్ రెడ్డి, మహేష్ సుబ్బారావు, చంద్రశేఖర్ విజయేందర్ రెడ్డి, కుమారస్వామి, రహీం, సంధ్య విజయలక్ష్మి నీరజ మోహన్ రంగారెడ్డి, ముఖేష్, రాజశేఖర్ రెడ్డి, సాయి రెడ్డి, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కడియం లక్ష్యంగా బిఆర్ఎస్ నేతల విమర్శలు

**కాంగ్రెస్‌లో చేరడాన్ని తట్టుకోలేక పోతున్న నేతలు**

**వరంగల్, ఏప్రిల్ 17 (జనంసాక్షి) :** వరంగల్ జిల్లాలో రాజకీయం వేడెక్కింది. నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. కడియం కాంగ్రెస్‌లో చేరడంతో వీరంతా విమ్మలకు పదను పెడుతున్నారు. గత 15రోజుల వరకూ భాయ్ భాయ్ అంటూ తిరిగిన నేతలు.. ఒక్కసారిగా మెడలో కండువా మారడంతో బద్ద శత్రువులైపోయారు. నిన్నటి వరకూ కలుపుగోలుగా తిరిగిన నేతలు మాటల దాడి చేసుకుంటున్నారు. వరంగల్ ఎంపీ సీటు విషయంలో పార్టీ మారిన కడియం శ్రీహరిపై బీఆర్ఎస్ నేతలు మండిపడుతున్నారు. సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ జంప్‌కి కారణం కడియం అంటూ ఆరోపించారు. వరంగల్ లోజరిగిన బీఆర్ఎస్ కార్యకర్తల మీటింగ్ లో కడియంపై ఫైర్ అయ్యారు. కడియం శ్రీహరికి డాక్టర్ రాజయ్య సవాల్ విసిరారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అంటూ ఛాలెంజ్ చేశారు. త్వరలో కడియం విదేశీ ఆస్తుల వివరాలు బయటపెడతానన్నారు. కడియంపై మాజీ మంత్రి దయాకర్ రావు సెటైర్లు వేశారు. కడియం జీవిత చరిత్ర మొత్తం తన చేతిలో ఉందన్నారు. టైం వచ్చిన రోజు బయటపెడతాన్నారు. కడియం శ్రీహరి వల్ల కాంగ్రెస్‌కి త్వరలో పెనుప్రమాదం పొంచి ఉందంటూ పెద్ది సుదర్శన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. 2, 3 నెలల్లో స్టేషన్‌ఘన్‌పూర్‌కు ఉప ఎన్నికలు వస్తాయన్నారు. దానంకు నోటీసులు వచ్చాయి. రేపో మాపో కడియంకు కూడా నోటీసులు వస్తాయన్నారు. మరోవైపు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, రాజయ్యపై మండిపడ్డారు కడియంశ్రీహరి. లిఫ్ట్ ఇరిగేషన్‌లో పల్లా లంచాలు తీసుకుంటే.. దళితబంధులో రాజయ్య లంచాలు తీసుకున్నారని ఆరోపించారు కడియం. వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్ వర్సెస్ కడియం అన్నట్లుగా మారింది రాజీయం. కడియం టార్గెట్‌గా బీఆర్ఎస్ నేతలు ప్రచారం మొదలెట్టారు. ఈవిమర్శల దాడి ముందుముందు ఇంకెత వరకూ వెళ్తోందో చూడాలి.

# కొండమల్లేపల్లిలో శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి కుందూరు జానా రెడ్డి



**కొండమల్లేపల్లి ఏప్రిల్ 17 జనంసాక్షి :** కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని శ్రీ సీతారామ చంద్ర మౌళీశ్వర దేవాలయంలో బుధవారం ఎంతో వైభవంగా జరిగిన శ్రీరామనవమి వేడుకలలో మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి ముఖ్య అతిథిగా వచ్చిన సందర్భంగా ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు పసునూరి యుగేందర్ రెడ్డి, నీలా లక్ష్మయ్య, మైలా బుచ్చిరెడ్డి లు రాములోరి కళ్యాణానికి ముఖ్యఅతిథిగా వచ్చిన మాజీ మంత్రి కుందూరు జానారెడ్డిని వేద పండితుల మంత్రోచ్చాల నడుమ సాదరంగా ఆహ్వానం పలికి ఘనంగా సన్మానించారు అనంతరం మాజీ మంత్రి జానారెడ్డి మాట్లాడుతూ కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని రామాలయంలో ఎంతో విశిష్ట వైభవంగా జరిగే రాములోరి కళ్యాణ తలంబ్రాల ఉత్సవ వేడుకలలో పాల్గొనడం సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేస్తూ శ్రీరామనవమి శుభ సందర్భంగా భక్తులందరికీ శుభాకాంక్షలు తెలిపారు ధర్మాన్ని కాపాడేందుకు జీవితాన్నే త్యాగం చేసిన వ్యక్తి మహోన్నత ప్రజా పాలకుడు శ్రీరాముడు అని కొనియాడారు లోకకల్యాణం కోసం ఎన్నో త్యాగాలకోర్చిన సీతారాముల పవిత్రబంధం అజరామర మైందని, భవిష్యత్ తరాలకు ఆదర్శనీయమైనదని వారు పేర్కొన్నారు వారితో పాటు ఈ కార్యక్రమంలో ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్,మాడ్గుల యాదగిరి, పెద్దిశెట్టి సుధాకర్, గంధం సురేష్, నీలా విజయ్, ఆకుతోట లక్ష్మీనారాయణ, విఠల్, బొడిగె శంకర్ గౌడ్,కోట్ల జగదీశ్, ఏరుకొండ రాము, కందుల వెంకట్ రెడ్డి, మంగ్యా నాయక్, నాయిని ప్రభాకర్ రెడ్డి, జితేందర్ యాదవ్, సురేందర్ రెడ్డి, ముహమ్మద్ ఫయాజ్, సంగెపు మురళి, శ్రీను, అందుగుల లింగయ్య, వరికుప్పల శ్రీనివాస్, బచ్చనబోయిన అనిల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీని టచ్ చేస్తే బీఆర్ఎస్ పునాదులు లేకుండా చేస్తాం

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్గొండటౌన్, ఏప్రిల్ 17 (జనంసాక్షి):** నల్గొండ పట్టణంలో పత్రిక సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఏడాదిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండదనే కేసీఆర్ దోపిడీతో మా ఎమ్మెల్యేలను కొనాలని చూస్తున్నారా,కాంగ్రెస్ పార్టీని టచ్ చేస్తే హైదరాబాద్ లో బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ పునాదులు లేకుండా చేస్తాం.బీఆర్ఎస్ పార్టీ 30 మంది ఎమ్మెల్యేలు వస్తామంటున్నా మేం వద్దంటున్నాము. మేము అనుకుంటే తొమ్మిది మంది ఎమ్మెల్యేలు కూడా బీఆర్ఎస్ పార్టీలో ఉండరు.ముఖ్యమంత్రిని లిల్లీ పుట్ అంటారా ప్రజల నుండి వచ్చిన నాయకుడు రేవంత్ రెడ్డి దొంగ పాస్ పోర్ట్ లు చేయలేదు. విటమిన్ డీ తీసుకొని కేసీఆర్ దొంగ దీక్షలు చేసి చావు నోట్లో తల పెట్టి ఉద్యమం చేశానని చెప్పుకుంటారా,కవిత జైలుకు పోయినా బుద్ధి మారలేదా అవినీతి చేసిన కేసీఆర్ ప్రజలకు క్షమాపణ చెప్పాలి. మిర్యాలగూడలో రైస్ మిల్లుల దగ్గరికి నేను వెళ్ళాక రైతుల ధాన్యం 2500 కొన్నారు.రేవంత్ రెడ్డి ముఖం చూసే ధైర్యం లేకనే రెండు సార్లు కేసీఆర్ అసెంబ్లీకి రాలేదు.12-13 సీట్లలో కాంగ్రెస్ గెలుస్తుంది.బీఆర్ఎస్ పార్టీకి ఒక్క సీటూ రాదు. కవిత జైలుకు పోయాక కేసీఆర్ కు మెంటలా రేవంత్ బీజేపీలోకి పోతున్నారని అంటున్నారు. రెండేళ్లయినా కవితకు బెయిల్ రాదు.తింటానికి తిండి లేని జగదీశ్ రెడ్డి వేల కోట్లు ఎలా సంపాదించాడు, అసెంబ్లీ కి రావడానికి నీకు మొఖం రావట్లేదు మీరు ఎన్ని కుట్రలు చేసిన పసిగట్టుతాం,మీ కుటుంబానికి సరిపోయే డబల్ బెడ్ రూమ్ ఇల్లు చర్లపల్లి జైల్లో కట్టిస్తాం2 లక్షల రుణమాఫీ కి కట్టుబడి ఉన్నాం.కేసీఆర్ కట్టె పట్టుకొని వేటాడుతాం అంటున్నారు రేపటి నుండి మేమూ వెంటాడుతాంఅని అన్నారు.

# నవమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన

## ఎంపీ వద్దిరాజు,నామ నాగేశ్వరరావు

ఖమ్మం ఆర్సి,ఎప్రిల్17(జనంసాక్షి)
రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర శ్రీరామ నవమి సందర్భంగా లోకసభలో బీఆర్ఎస్ పక్ష నేత నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్సీతాతా మధులతో కలిసి ఖమ్మం నగరంలోని పలు ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారుఎంపీ రవిచంద్ర లోకసభలో బీఆర్ఎస్ పక్ష నేత, పార్టీ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధులతో శ్రీరామ నవమి సందర్భంగా బుధవారం పలు ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.మొట్టమొదట వారు బురహాన్ పురంలోని శ్రీభక్తాంజనేయ ఆలయాన్ని సందర్శించి సీతారాముల కళ్యాణాన్ని తిలకించి కొబ్బరికాయ కొట్టి అర్చకుల నుంచి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఆ తర్వాత ఎన్ఎస్పీ క్యాంపులో కొలువైన సీతారామాంజనేయ స్వామి ఆలయ సందర్శించి తమ గోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేశారు.వేద పండితులు వారిని శాలువాలతో సత్కరించి ఆశీర్వచనాలు పలికారు, స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఇందిరానగర్ సీతారామచంద్ర స్వామి పర్ణశాలలో కళ్యాణోత్సవానికి హాజరై ప్రత్యేక పూజలు చేశారు.అటు తర్వాత ఎంపీలు వద్దిరాజు, నామ, ఎమ్మెల్సీ మధులు తెలుగుదేశం కార్యాలయం పక్కన ఉన్న సీతారామాంజనేయ స్వామి,ఇల్లందు క్రాస్ రోడ్స్ లక్కారం చెర్వు సమీపాన ఉన్న పవనసుత జలాంజనేయ స్వామి ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు,అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్నారు.ఆ తర్వాత వారు గాంధీ చౌక్ లో ప్రముఖ వ్యాపారవేత్త,వరప్రధాత షిర్డీ సాయి మందిర్ ఛైర్మన్ వేములపల్లి వెంకటేశ్వరరావు తదితర ప్రముఖుల ఆధ్వర్యంలో జరిగిన శ్రీరామ నవమి ఉత్సవాలకు హాజరయ్యారు, అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అందరితో కలిసి భోజనం చేశారు.ఈ సందర్భంగా వేద పండితులు ఆశీర్వచనాలు పలుకుతుండగా వెంకటేశ్వరరావు వారిని శాలువాలతో సత్కరించారు, మిఠాయి తినిపించారు.ఆ తర్వాత కాల్వొడ్డులో నెలకొన్న గుంటి మల్లేశ్వర స్వామిని ఎంపీలు వద్దిరాజు, నామ, ఎమ్మెల్సీ తాతా మధులు దర్శించుకున్నారు.ఈ సందర్భంగా వారి వెంట తాళ్లూరి జీవన్ కుమార్, శీలం శెట్టి వీరభద్రం తదితర ప్రముఖులు ఉన్నారు.

# ముస్లిం మైనార్టీల ఆధ్వర్యంలో రామభక్తులకు పానకం, ప్రసాదాల పంపిణి



**ఖమ్మంటౌన్, ఎప్రిల్ 17 (జనంసాక్షి) :** ఇందిరానగర్ పర్ణశాల ఆలయ ప్రాంగణంలో శ్రీ నామ నవమి సందర్భం గా ముస్లిం మైనార్టీల ఆధ్వర్యంలో రామ్ భక్తులకు పానకం ,మజ్జిగ, పులిహార, తదితర ప్రసాదాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఫోర్త్ టౌన్ మైనార్టీ అధ్యక్షుడు యాకూబ్ పాషా మాట్లాడుతూ భారత దేశంలో ఉన్నటువంటి ప్రజలందరికీ శ్రీరావ ఎనవమి శుభాకాంక్షలు తెలియజేశారు అదేవిధంగా దేశంలో ఉన్నటువంటి ప్రజలందరూ కూడా భిన్నత్వంలో ఏకత్వం హిందూ ముస్లిం భాయి భాయి అనే నినాదంతో వారు ఇంద్రానగర్ సీతారామ ఆలయం పర్ణశాల ప్రాంగణంలో సూచించారు ఈ కార్యక్రమంలో యం.డి. నవిద్ అసహర్, మహమ్మద్ సాబీర్, మహమ్మద్ సమీర్, షేక్ రియాజ్, యం.డి. బాబా, ముజామిల్, ఎస్.కె. ఇస్మాయిల్, ఎస్.కె. ఇమ్రాన్, కాలిద్, యాసిన్, కాంగ్రెస్ పార్టీ 9వ డివిజన్ ప్రెసిడెంట్ దొడ్డ ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ యూత్ సంఘం లీడర్ రావులపాటి నిఖిల్, కాంగ్రెస్ యూత్ లీడర్ గుర్రం రాకేష్, కుమ్మరి కుంట్ల విక్రం, ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నానబాల.రామకృష్ణ, పదవ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ యూత్ లీడర్ షకీల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ఇది ప్రాణమా.. ప్రమాదమా శృతిమించిన వేగం

## సామర్థ్యానికి మించిన ప్రయాణికులు



**దేవరకొండ జనం లసాక్షి :** దేవరకొండ పట్టణంలో ఆటోలో ప్రయాణం ప్రమాకరంగా మారింది. వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రజలు పరిమితికి మించి ఆటోల్లో నిల్చొని ప్రయా ణం చేస్తున్నారు. ఆటో నిర్వాహకులు నిబంధనలు పట్టించుకోకుండా సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించుకొని ప్రమాదానికి కారకులు అవుతున్నారు. ఆటో స్థాయికి మించి ప్రయాణికులు ఎక్కడంతో అదుపుతప్పి ప్రమాదాలు జరుగుతున్నాయి. త్వరగా గమ్యం చేరాలనే లక్ష్యంతో డ్రైవర్లు అతివేగంగా ప్రయాణిస్తూ బోల్తా కొట్టిస్తున్నారు. ఆటోల్లో అధికలోడ్‌తో ప్రయాణిస్తున్న ఆటోలను అధికారులు నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు.

# జాతీయ అగ్ని మాపక వారోత్సవాలు-2024



**మేళ్లచెరువు మండలం (జనంసాక్షి):** తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ అగ్నిమాపక కేంద్రం హుజుర్నగర్ అధికారులు మరియు సిబ్బంది.స్థానిక మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ మేళ్లచెరువు నందు అగ్ని ప్రమాదాల పై మాక్ డ్రిల్ మరియు అవగాహనా కార్యక్రమం నిర్వహించినారు.ఈ కార్యక్రమంలో సిమెంట్ ఫ్యాక్టరీ నందు తరచూ జరుగుతున్న ప్రమాదాలపై మాక్ డ్రిల్ ద్వారా విపులంగా వివరించారు.ఎత్తు ప్రదేశాల్లో అగ్నిప్రమాదం జరిగినప్పుడు అగ్నిప్రమాదం బారి నుండి ఎలా బయటపడాలో కూడా మాక్ డ్రిల్ ద్వారా వివరించారు, అగ్ని ప్రమాద బారిన పడినప్పుడు మంటల్లో చిక్కుకున్న వ్యక్తుల్ని ఎలా రక్షించాలో కూడా మాక్ డ్రిల్ ద్వారా వివరించారు. వంట గ్యాస్ ప్రమాదం జరిగినప్పుడు వాటిని ఎలా నివారించాలో కూడా మాక్ డ్రిల్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రెసిడెంట్ వర్క్స్ మరియు యూనిట్ హెడ్ యన్. శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ అగ్ని మాపక అధికారులు చేసిన సూచనలు తప్పనిసరిగా పాటించాలి అని కార్మికులకు సూచన చేశారు.రానున్న వేసవి కాలంలో అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండి పరిశ్రమలో కానీ, ఇంటి వద్ద కానీ ఇటువంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త వహించాలని కార్మికులకు సూచన చేశారు. అవగాహన కార్యక్రమము ఏర్పాటు చేసినందుకు హుజుర్నగర్ అగ్ని మాపక సిబ్బందికి అయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజుర్నగర్ అగ్ని మాపక సిబ్బంది, సంస్థ జనరల్ మేనేజర్ డాక్టర్ నాగేశ్వరావు, సేఫ్టీ అధికారులు సూర్య నారాయణ, వేణు నాయుడు, ఫైర్ ఆఫీసర్ లక్ష్మయ్య, సెక్యూరిటీ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

# పెండింగ్ సిఎంఆర్ రైస్ మిల్లులపై ముమ్మర తనిఖీలు

## ప్రభుత్వానికి పూర్తి స్థాయి నివేదిక

## జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** జిల్లాలో సిఎంఆర్ రైస్ అందించని కొన్ని రైస్ మిల్లులపై ముమ్మర తనిఖీలు నిర్వహించి పూర్తి వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిక అందించామని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 16న పెండింగ్ సిఎంఆర్ రైస్ మిల్లులపై నియమించిన విజిలెన్స్ అండ్ టాస్క్ ఫోర్స్ టీమ్స్ ముమ్మర తనిఖీలు చేసి పెద్దమొత్తంలో తేడాలను గమనించి, పూర్తి నివేదిక అందించారని తెలిపారు. తిరుమలగిరి, కోదాడ మిల్లులపై ఎఫ్ఐ.ఆర్ నమోదు చేశామని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్లక్ష్యంగా వ్యవహరించిన మిల్లు యాజమాన్యా లపై ప్రభుత్వ నిర్ణయం ప్రకారం చర్యలు తీసుకోబడ తాయని తెలిపారు. సూర్యాపేట జిల్లాలోని ప్రతి మిల్లు యొక్క నివేదికలను ప్రభుత్వానికి పంపించడం జరిగిందని, ఇంకా కొన్ని మిల్లుల్లో తనిఖీలు నిర్వహించడం జరుగుతుం దని అన్నారు. పెండింగ్ సిఎంఆర్ అందించకపోతే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని తెలిపారు.

# ఘనంగా రాములోరి కళ్యాణ వేడుకలు..

## పట్టు వస్త్రాలను బహుకరించిన మాజీ మంత్రి.. రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి..

## అన్నదానం.. శోభయాత్రలు నిర్వహించిన నిర్వాహకులు..



**తుంగతుర్తి ఏప్రిల్ 17 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో శ్రీరామనవమి పర్వ దినాన్ని పురస్కరించుకొని బుధవారం రాముల వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని భక్తులు వేదమంత్రోత్స వాల మధ్య పండితులు సాస్రో యుక్తంగా రాములవారితో సీతమ్మ తల్లికి వివాహం జరిపించారు. ఒక్కరోజు ముందుగానే ఆల యాలను విద్యుత్‌కాంతులతో మామిడి తోరణాలతో దేవాలయాలను సుందరంగా ముస్తాబు చేశారు. స్వామి వారి కళ్యాణం సందర్భంగా భారీ టెంట్లు వేసి కళ్యాణ వేదికను ముస్తాబు చేసి సీతారాముల కళ్యాణానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ ఏర్పాట్లలో భాగంగా సీతాసమేతుడైన శ్రీరామచంద్రున్ని ఉత్సవ విగ్రహాలను గ్రామంలో భాజా భజంత్రీలతో ఊరేగింపుగా ఆలయాలకు తీసుకొచ్చారు. రాములూరి కళ్యాణన్ని తిలకించడానికి భక్తులు దేవాలయానికి ఉదయం నుండే పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ పరిసరాలు శ్రీ నామ జపం తో మార్మోగింది. ముఖ్యంగా మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఉన్న దేవాలయాల్లో శ్రీరామ నవమి వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామ చంద్ర స్వామి ఆలయానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ మంత్రి ఏఐసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు రాం రెడ్డి దామోదర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు సర్వోత్తమ్ రెడ్డి హాజరై స్వామివారికి తలంబ్రాలు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయ అర్చకులు కాటూరి రామాచార్యులు, శేష శర్మ ఆధ్వర్యంలో భాజా భజంత్రీలు, వేదమంత్రాలు, ముత్యాల తలంబ్రాలతో సీతారాముల కళ్యాణాన్ని ఎంతో కమనీయంగా నిర్వహించారు. ఇటు మండల కేంద్రంతోపాటు, గ్రామాల్లో భక్తులు పెద్దఎత్తున రాములోరి కళ్యాణాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు సీతారాముల వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ వేడుకలను తిలకించేందుకు భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. అనంతరం నిర్వహించిన అన్నదానంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. దీంతో పట్టణం, గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం చోటు చేసుకుంది. ఈ సందర్భంగా దామోదర్ రెడ్డి మాట్లాడుతూ.. సమస్యలు, సంక్షోభాలు ఎదురైనప్పుడు వాటికి భయపడి పారిపోకుండా ఎలా విజయాలు సాధించవోచ్చో శ్రీరాముడు లోకానికి చాటి చెప్పారన్నారు. జగత్తుకు కళ్యాణ సంస్కృతిని నేర్పిన జంట శ్రీరాముల జంట అని అన్నారు. శ్రీరాముని దయవల్ల ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, ఓరుగంటి సత్యనారాయణ, సంకినేని గోవర్ధన్ రావు, మాధవరావు,పెద్ద బోయిన అజయ్, రాంబాబు యాదవ్, కొండరాజు, గంగరాజు నరేష్,రంజిత్, సైదులు, సరస్వతి, జయ, నరసయ్య , మహిళా భక్తులు పాల్గొనగా గ్రామాల్లో ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మత సామరస్యానికి స్తంభాలుగా నిలిచిన ఇద్దరు ముస్లిం శిల్పులు జమాలుద్దీన్ , బిట్టు

**ఖమ్మం బ్యూరో, ఏప్రిల్17(జనంసాక్షి) :** భారతదేశం, విభిన్న సాంస్కృతిక సమ్మేళనం తో అల్లుకున్న భూమి. అప్పుడప్పుడు మత విద్వేషాల సవాలును ఎదుర్కొంటున్నపటికి, ఈ ప్రకృతి దృశ్యం మధ్య, మత సరిహద్దులకు అతీతంగా ఒక ముఖ్య కథనం ఉద్భవించింది. పశ్చిమ బెంగాల్‌లోని ఉత్తర 24 పరగణాలు జిల్లాకు చెందిన ఇద్దరు ముస్లిం శిల్పు లు జమాలుద్దీన్ , బిట్టు లు, వారి నైపుణ్యం ద్వారా మత సామరస్యానికి స్తంభాలుగా నిలిచారు. 2024లో ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య రామమందిర ప్రారంభోత్స వం ఒక ముఖ్యమైన సంఘటన. ఈ నేపథ్యాన విబి న్నత పట్ల గౌరవానికి ఉదాహరణగా రాముడితో సహా హిందూ దేవతల విగ్రహాలను సృష్టించే జమాలుద్దీన్ మరియు బిట్టు ల నైపుణ్య గాథ ప్రకాశవంతమైనది. వారి అంకితభావం కేవలం విగ్రహాలను చెక్కడం కంటే ఎక్కువబీ ఇది భారతదేశం యొక్క గుర్తింపు, సమగ్రత, సాంస్కృతిక సమకాలీకరణ యొక్క స్ఫూర్తిని సూచి స్తుంది. కలహాలతో విభజించబడిన దేశంలో, వారి సృజనలు కొన్ని వర్గాలచే ప్రచారం చేయబడిన విభజన కథనాన్ని ధిక్కరించే సామరస్య వంతెనలను రూపొం దించి, ఉన్నతంగా నిలుస్తాయి. రామ మందిరం అంశం పై జమాలుద్దీన్ దృక్పథం స్వచ్ఛమైనది. మతం అనేది వ్యక్తిగత విషయమని, కళను సృష్టించడం, ప్రశంసించడంలో జోక్యం చేసుకోకూడదని అతను నమ్ముతాడు. నిజమైన హస్తకళకు మతపరమైన సరిహద్దులు తెలియవు అనే ఆలోచనకు అతని వైఖరి నిదర్శనం. ఒకరి నమ్మకాలతో సంబంధం లేకుండా, కళాత్మక వ్యక్తీకరణలో ఎవరైనా మెచ్చుకోవచ్చనీ ఈ కథనం చెపుతుంది. కళ యొక్క ఏకీకృత శక్తిని నొక్కిచెప్పడం ద్వారా, జమాలుద్దీన్ సందేశం ఆశ, సానుకూలత యొక్క వెలుగుగా నిలుస్తుంది. జమాలుద్దీన్, బిట్టు లు భారతదేశంలోని బహుళ మత శిల్పాలను రూపొందించడంలో నైపుణ్యం కలిగిన ఇద్దరు కళాకారులు. జమాలుద్దీన్, బిట్టు బహుళ వివిధ మత విగ్రహాలను చెక్కడంలో నిబద్ధత, భిన్నాభిప్రాయాల మధ్య, కళ ఒక శక్తివంతమైన భాష అవుతుందని, హృదయాలను, ఆత్మలను ఏకం చేసి, విభజన గీతలను చెరిపివేస్తుందనే నమ్మకాన్ని బలపరుస్తుంది. క్లుప్తంగా,రేషమ్ ఫాతిమా జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ ఆచార్యులు రేషమ్ ఫాతిమా అభిప్రాయం లోవారి కథ భారతదేశ సాంస్కృతిక సౌందర్యాన్ని ప్రతిబింబిస్తుంది, భిన్నత్వంలో ఏకత్వంతో అభివృద్ధి చెందుతుంది. సామ రస్య పూర్వకమైన సహజీవనానికి మార్గాన్ని వెలిగిస్తుంది. ఇది ప్రపంచం నుండి నేర్చుకోగల, చూడగలిగే విలువైన పాఠం. వైవిధ్యం బలహీనత కాదని, మంచి రేపటిని సృష్టించడానికి ఉపయోగించుకోగల శక్తి అని గుర్తుచేస్తూ వారి కథ ప్రపంచానికి ఆశాదీపం.

# కాంగ్రెస్ లోకి చేరికలకు రంగం సిద్ధం

**మధిర ఆర్సి,ఎప్రిల్17(జనంసాక్షి):** మధిర నియోజకవర్గంలో వివిధ పార్టీల నుండి అధికార పార్టీలోకి చేర్చుకునేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పావులు కదుపుతున్నారు. చేరికలను మమ్మరం చేయాలని కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం సూచనలు చేయటంతో నియోజకవర్గంలో కాంగ్రెస్లో చేరేందుకు మక్కువ చూపుతున్న నాయకులపై దృష్టి సారించాలని మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులకు మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. ముఖ్యంగా మధిర మున్సిపాలిటీలో పలువురు కౌన్సిలర్లు అధికార పార్టీ తీర్థం పుచ్చుకొనున్నారు. అదేవిధంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, ఒక విద్యా సంస్థల అధినేత, మరో వ్యాపారవేత్త, మరో కాంట్రాక్టర్ తో పాటు పలువురు మాజీ ప్రజాప్రతినిధులు వివిధ పార్టీలకు చెందిన మండల స్థాయి నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా వారందరికీ కాంగ్రెస్ పార్టీ కండువాలు తప్పేందుకు సిద్ధం చేసినట్లు తెలిసింది.

# లోక్ సభ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియకు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు : జిల్లా ఎస్పి చందనా దీప్తి



**నల్గొండటౌన్, ఏప్రిల్ 17(జనంసాక్షి):** పార్లమెంట్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేపట్టామని జిల్లా ఎస్పి ఒక ప్రకటనలో తెలిపారు.లోక్ సభ ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు జరుగుతుందని, ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని దానికోసం సెంట్రల్ ఫోర్స్, అర్మడ్ మరియు సివిల్ ఫోర్స్ తో మూడు అంచెల భద్రత ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎటువంటి శాంతి భద్రతల సమస్యలు, అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పోలీస్ పరంగా అవసరమైన అన్ని భద్రతా చర్యలు, పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం రిటర్నింగ్ కార్యాలయానికి 100 మీటర్ల లోపలకి అభ్యర్థి తో పాటు నలుగురు వ్యక్తులు మరియు మూడు వాహనాలకు మాత్రమే పర్మిషన్ ఉంటుందని ఈ సందర్భంగా అన్నారు.

# జిల్లాలో 48 మోడల్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు

## -జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు ఆయా అసెంబ్లీ సెగ్మెంట్ ఏఆర్ఓ లను ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిబంధనల మేరకు జిల్లాలో 48 మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, అట్టి కేంద్రాల్లో సంబంధిత ఏఆర్ఓలు అన్ని సౌకర్యాలు ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు.ఆయా మండలాలు, మున్సిపాలిటీలలో సంబంధిత అధికారులు ఏర్పాట్లపై పర్యవేక్షణ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.








# హైదరాబాద్‌వాసులకు ఫ్లిప్‌కార్ట్ గుడ్‌న్యూస్

**హైదరాబాద్:** ప్రముఖ ఈ-కామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్ ఇటీవల బెంగళూరు, ఢిల్లీ, కోల్‌కతా, ముంబైలలో ప్రారంభించిన వీఐపీ సబ్‌స్క్రిప్షన్ ప్రోగ్రామ్‌ను ఇప్పుడు హైదరాబాద్‌కు విస్తరించింది. ఈ సబ్‌స్క్రిప్షన్ తీసుకున్న కస్టమర్లు ఉచిత డెలివరీ, తగ్గింపు వంటి ఆఫర్లను పొందవచ్చు. ఫ్లిప్‌కార్ట్ వీఐపీ సబ్‌స్క్రిప్షన్ ప్రోగ్రామ్‌ను కొత్తగా హైదరాబాద్‌తోపాటు అహ్మదాబాద్, భువనేశ్వర్, కోయంబత్తూర్, గౌహతి, పాట్నా, పూణే, రాంచీలలో వినియోగదారులకు అందుబాటులోకి తెచ్చినట్లు కంపెనీ ప్రకటించింది. కస్టమర్‌లు సంవత్సరానికి రూ. 499 చెల్లించి ఫ్లిప్‌కార్ట్ వీఐపీ సబ్‌స్క్రిప్షన్ తీసుకోవచ్చు. ఈ సబ్‌స్క్రిప్షన్ ప్రోగ్రామ్ లక్షలాది ఉత్పత్తులపై 48-గంటల ఉచిత డెలివరీ, అన్ని ఉత్పత్తులపైనా చెల్లింపుల కోసం సూపర్ కాయిన్స్‌ను ఉపయోగించి 5 శాతం అదనపు డిస్కౌంట్ పొందవచ్చు. క్లియర్‌ట్రిప్‌లో ఒక్క రూపాయికే ఫ్లైట్ క్యాన్సిల్ లేదా రీషెడ్యూల్ చేసుకోవచ్చు. క్లియర్‌ట్రిప్ హోటల్ బుకింగ్‌లపై అదనపు ఆఫర్‌లు, 48 గంటలలోపు రిటన్ పికప్. షాపింగ్ ఫెస్టివల్స్‌కు ముందస్తు యాక్సెస్ వంటి ప్రయోజనాలు ఉంటాయి.



# నకిలీ ఖాతాల నియంత్రణకే రుసుము

## ఎక్స్(ట్విటర్) వెల్లడి

ప్రపంచ దిగ్గజ టెక్ సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్ (ట్విటర్)' నకిలీ ఖాతాల నియంత్రణకు, అనవసర బాట్స్‌ను కట్టడి చేసేందుకు చర్యలు తీసుకోనుంది . అందులో భాగంగా కొత్త వినియోగదారులకు కొద్ది మొత్తంలో రుసుము విధించనున్నట్లు తెలిసింది. ఎక్స్ ప్లాట్‌ఫామ్‌లో కొత్తగా నమోదవుతున్న వినియోగదార్లు ఇకపై లైక్, పోస్ట్, బుక్‌మార్క్, రిప్లయ్ కోసం తక్కువ మొత్తంలో వార్షిక రుసుము చెల్లించాల్సి రావొచ్చని కంపెనీ వర్గాలు తెలిపాయి. అయితే ఇతరుల ఖాతాలను ఫాలో అవ్వడం, ఎక్స్‌లో పోస్ట్‌లు చూడడం వంటివాటికి ఎలాంటి ఛార్జీలు ఉండవని చెప్పాయి. నకిలీ ఖాతాలు, బాట్స్ నియంత్రణకు ఇదొక్కటే మార్గమని కంపెనీ యోచిస్తున్నట్లు తెలిసింది. కొత్త వినియోగదార్లు మూడు నెలల తర్వాత ఎక్స్‌లోని అన్ని సదుపాయాలను ఉచితంగా పొందొచ్చని ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ తెలిపారు. కొత్త నిబంధనలు ఎంపిక చేసిన ప్రాంతాల్లోనా లేదంటే ప్రపంచ వ్యాప్తంగా అమలు చేస్తారా అనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది. ఎక్స్ ధ్రువీకరణ చేసుకోని కొత్త వినియోగదార్లకు తమ ఖాతాపై 'ప్రత్యేక ఫీచర్లు కావాలంటే కొంత రుసుము చెల్లించాలనే' డైలాగ్ బాక్స్ కనిపిస్తుంది. దానిక్లిక్ చేసి పేమెంట్ పూర్తి చేసి ప్రీమియం సదుపాయాలు వినియోగించుకోవచ్చని కంపెనీ వర్గాలు తెలిపాయి. గతేడాది ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహుతో చర్చ సందర్భంగా ఎలొన్‌మస్క్ ఎక్స్ ప్లాట్‌ఫామ్‌లోని బాట్‌ను నియంత్రించడానికి కొద్దిమొత్తంగా రుసుము చెల్లించాల్సి రావొచ్చని చెప్పారు. ఈనేపథ్యంలో తాజా నిర్ణయం తీసుకోబోతున్నట్లు తెలిసింది. ఇప్పటికే కొత్త వినియోగదారులకు రుసుము విధించే విధానాన్ని న్యూజిలాండ్, ఫిలిప్పీన్స్‌లో ప్రయోగాత్మకంగా అనుసరిస్తున్నారు. అయితే ఎక్స్‌లో ఏమేరకు బాట్‌లను కట్టడిచేశారనే విషయంపై మాత్రం స్పష్టత రాలేదు.

# భారీ ఆర్డర్లకు జొమాటో కొత్త విద్యుత్తు వాహనాలు

**జనంసాక్షి:** స్నేహితులు, కుటుంబ సభ్యులతో జరుపుకుంటున్న చిన్నపాటి వేడుకలకు ఆన్‌లైన్‌లో ఫుడ్ ఆర్డర్ పెట్టేలా ప్రముఖ ఫుడ్ డెలివరీ సంస్థ చర్యలు చేపట్టింది. అందులో భాగంగా 50 మందికి ఆహారం అందించేలా కొత్త వాహనాలను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ వాహనాలు అన్నీ ఎలక్ట్రిక్ వెహికిల్స్ అని సంస్థ సీఈఓ దీపిందర్ గోయల్ తన ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ ద్వారా తెలిపారు. పెద్ద ఆర్డర్లకు సంబంధించి ఈ తరహా వాహనాలను ఉపయోగిస్తుండటం దేశంలో ఇదే మొదటిసారి అని ఆయన చెప్పారు. ఇంతకుముందు పెద్ద ఆర్డర్లు తీసుకున్నా, సంప్రదాయ డెలివరీ భాగస్వాములే అందించేవాళ్లు అని తెలిపారు. దీని వల్ల వినియోగదారులు ఆశించిన స్థాయిలో సంతృప్తి చెందేవారు కాదని చెప్పారు. కొత్తగా తీసుకొచ్చిన ఈ వాహనాలతో భారీ ఆర్డర్లు పెడుతున్న కస్టమర్ల అవసరాలను తీరుతాయని పేర్కొన్నారు. ఆ వాహనాల్లో కూలింగ్ కంపార్ట్‌మెంట్‌లు, హాట్ బాక్స్‌ల వంటివి ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. దాంతో వినియోగదారులు కోరుకున్న రీతిలో ఆహార పదార్థాలను డెలివరీ చేసే వీలుందన్నారు. ఇటీవల 'ప్యూర్‌వెజ్' పేరుతో తమ వాహనాల కొన్నింటికి రంగు మార్చి విమర్శలకు గురైన సంగతి తెలిసిందే. దాంతో ఆ నిర్ణయం ప్రకటించిన కొద్ది గంటల్లోనే దాన్ని వెనక్కు తీసుకుంటున్నట్లు చెప్పారు.




## గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 3.75 | ₹ 3.77 |

## బంగారం ధరలు (10 గ్రాములు)

| | 22 క్యారెట్లు | 24 క్యారెట్లు |
|---|---|---|
| హైదరాబాద్ | ₹65,350 | ₹71,290 |
| చెన్నై | ₹66,150 | ₹72,160 |

## వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్ ₹87,000

# మళ్లీ మెరిసిన పసిడి

## వెండి కూడా..

పశ్చిమాసియాలో ఉద్రిక్తతల భయాలతో పసిడి, వెండి పరుగు కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్లలోని ధోరణులకు తగ్గట్లు దేశీయంగా వెండి, బంగారం ధరలు మంగళవారం మరో రికార్డు స్థాయిని తాకా యి. హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ ప్రకారం దేశ రాజధానిలో ఉదయం పసిడి 10 గ్రాముల ధర రూ. 700 పెరిగి జీవితకాల గరిష్ట స్థాయి అయిన రూ. 73,750ని తాకింది. అదే విధంగా వెండి ధర కూడా కేజీకి రూ. 800 పెరిగి రూ. 86,500 స్థాయిని తాకింది. ఎంసీఎక్స్‌లో జూన్ కాంట్రాక్టు ధర ఇంట్రా-డేలో రూ. 72,927 స్థాయిని తాకింది. అంతర్జాతీయ మార్కెట్లు చూస్తే కామెక్స్‌లో ఔన్సు (31.1 గ్రాముల) పసిడి ధర 15 డాలర్లు పెరిగి 2,370 వద్ద ట్రేడయ్యింది. భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు కొనసాగినంత కాలం బంగారం బులిష్‌గానే ఉండనున్నట్లు ఎల్‌కేపీ సెక్యూరిటీస్ వైస్ ప్రెసిడెంట్ జతిన్ త్రివేది తెలిపారు.





# పప్పుల కోసం తప్పని తిప్పలు

## దేశీయ అవసరాల కోసం విదేశాలతో చర్చలు..

**జనంసాక్షి:** రైతులకు వివిధ ప్రోత్సాహకాలు అందిస్తున్నప్పటికీ దేశీయ పప్పుల అవసరాల కోసం భారత్ ఇతర దేశాలపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. పప్పుల దిగుమతులు 2023-24లో గతంలోకంటే దాదాపు రెండింతలు పెరిగి 3.74 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని తెలిసింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 45 లక్షల టన్నుల పప్పు దినుసులు ఎగుమతి చేసుకున్నట్లు అంచనా. ఇది అంతకుమందు ఏడాదిలో 24.5 లక్షల టన్నులుగా ఉంది. దేశీయంగా పప్పు ధంలను నియంత్రణలో ఉంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అధికారులు తెలిపారు. దేశీయ డిమాండ్‌కు అనుగుణంగా పప్పు దినుసుల దిగుమతుల కోసం బ్రెజిల్, అర్జెంటీనాలతో ప్రభుత్వం దీర్ఘకాలిక ఒప్పందాల కోసం చర్చలు జరుపుతోందని తెలిసింది. చర్చలు సఫలమైతే బ్రెజిల్ నుంచి మినుములు, అర్జెంటీనా నుంచి కందులను దిగుమతి చేసుకోనుంది. పప్పు ధాన్యాలను దిగుమతి చేసుకునేందుకు భారత్ ఇప్పటికే మొజాంబిక్, టాంజానియా, మయన్మార్‌లతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ప్రభుత్వం పసుపు బఠానీల దిగుమతిపై ఈ ఏడాది జూన్ వరకు సుంకాన్ని వసులు చేయకూడదని నిర్ణయించింది. ఇప్పటికే మినుములు, కందుల దిగుమతులకు ఈ నిబంధన వర్తిస్తోంది. మార్చి 31, 2025 వరకు వీటిని సుంకం లేకుండానే దిగుమతి చేసుకోవచ్చని ప్రభుత్వ తెలిపింది. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పప్పుల ధరల ద్రవ్యోల్బణం ప్రభుత్వానికి ఆందోళన కలిగించే విధంగా మారనుందని నిపుణులు చెబుతున్నారు. పప్పుధాన్యాల ద్రవ్యోల్బణం మార్చిలో 17 శాతం నమోదైంది. దాంతో గత కొం తకాలంగా పప్పు ధరలు పెరుగుతున్నాయి. వాటిని అదుపులో ఉంచేందుకు ప్రభుత్వం ఏప్రిల్ 15న పప్పు నిల్వలపై పరిమితులను విధించింది. ప్రభుత్వం గ్యారెంటీ కొనుగోలు, ఎంఎస్‌పీ వంటి ప్రోత్సాహకాలు ఇస్తున్నప్పటికీ దేశీయంగా గత కొంతకాలంగా ఉత్పత్తి క్షీణిస్తోంది. వ్యవసాయ మంత్రిత్వ శాఖ అంచనాల ప్రకారం 2023-24లో పప్పుధాన్యాల ఉత్పత్తి 234 లక్షల టన్నులుగా ఉంది. అంతకుమందు ఏడాది 261 లక్షల టన్నుల ఉత్పత్తి జరిగింది.

# అయోధ్య రాముడి 'సూర్యతిలకం'ను వీక్షించిన మోదీ

**జనంసాక్షి:** శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా అయోధ్య ఆలయంలో అద్భుత దృశ్యం కన్పించింది. బాలరాముడి నుదిటిపై సూర్య భగవానుడు దిద్దిన తిలకం చూసి భక్తకోటి పులకించిపోయింది. ప్రత్యక్ష ప్రసారంలో ఆ అపూర్వ దృశ్యాలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ వీక్షించారు. ఆ చిత్రాలను సోషల్ మీడియాలో పంచుకున్న ప్రధాని భావోద్వేగానికి గురయ్యారు ."నల్‌బడీ (అస్సాం) ర్యాలీ తర్వాత రామ్‌లల్లా నుదిటిపై సూర్యతిలకాన్ని చూసి తరించాను. కోట్లాది మంది భారతీయుల్లానే నాక్కూడా ఇది ఎంతో భావోద్వేగభరిత క్షణం. అయోధ్య చరిత్రలోనే అత్యంత ఘనమైన రామనవమి ఉత్సవమిది. ఈ సూర్యతిలకం వికసిత భారతం తీసుకునే ప్రతీ సంకల్పాన్ని తన దివ్య శక్తితో మరింత ప్రకాశవంతం చేస్తుందని ఆశిస్తున్నానన్నారు.





# జపాన్‌కు పోటెత్తిన పర్యాటకం

## ఒక్క నెలలో రికార్డ్!..

**జనంసాక్షి:** తూర్పు ఆసియాలోని జపాన్‌కు విదేశీ పర్యాటకులు పోటెత్తారు. గత మార్చి నెలలో 30 లక్షల మందికిపైగా విదేశీయులు జపాన్‌ను సందర్శించారు. ఒక నెలలో ఇంత మంది పర్యాటకులు రావడం రికార్డు అని ఆ దేశ ప్రభుత్వ డేటా ద్వారా వెల్లడైంది. జపాన్‌ను గత మార్చి నెలలో మొత్తం 30.8 లక్షల మంది సందర్శించారు. ఏడాది క్రితం ఇదే నెలలో నమోదైన పర్యాటకుల సంఖ్యతో పోలిస్తే 69.5 శాతం పెరుగుదల నమోదైంది. కరోనా మహమ్మారి ప్రపంచ పర్యాటకాన్ని దెబ్బతీసే ముందు 2019 మార్చితో పోల్చినప్పటికీ ఈ ఏడాది మార్చి నెలలో 11.6 శాతం పర్యాటకులు పెరిగారని జపాన్ నేషనల్ టూరిజం ఆర్గనైజేషన్ తెలిపింది. సాధారణంగా పెరుగుతున్న పర్యాటక డిమాండ్ తోపాటు స్ప్రింగ్ చెర్రీ బ్లాజమ్ సీజన్, ఈస్టర్ విరామం కూడా సందర్శకుల సంఖ్యను పెంచడంలో దోహదపడింది. జపాన్‌ను సందర్శించిన విదేశీ పర్యాటకులలో ఎక్కువ మంది భారత్, జర్మనీ, తైవాన్, యునైటెడ్ స్టేట్స్ దేశాలకు చెందినవారు కావడం గమనార్హం. కోవిడ్ పరిమితులు ఎత్తేసినప్పటి నుంచి జపాన్ కోవిడ్ పరిమితులు ఎత్తేసినప్పటి నుంచి జపాన్ పర్యాటకం అభివృద్ధి చెందుతోంది. సందర్శకుల సంఖ్యను పెంచడానికి ఆ దేశ ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోంది.

# ఇక పటిష్టంగా తుంగభద్ర

## 70 ఏళ్లలో తొలిసారి క్రస్ట్ గేట్ల పటిష్ఠత పనులు మొదలు

**జనంసాక్షి:** తుంగభద్ర జలాశయం క్రస్ట్ గేట్లను మరింత దృఢంగా మార్చే పనులు చురుగ్గా సాగుతున్నాయి. ప్రస్తుతం జలాశయంలో 3.5 టీఎంసీల నీటి నిల్వలు ఉన్నాయి. మరమ్మతులు, ఇతర పనులు చేయటానికి ఇదే అనువైన సమయం కావడంతో తుంగభద్ర మండలి ఈ మేరకు శ్రీకారం చుట్టింది. జలాశయం నిర్మించి దాదాపు 70 ఏళ్లవుతుంది. అప్పటి నుంచి ఇలాంటి పనులు చేపట్టడం ఇదే ప్రథమం. జలాశయంలో జలాలు తగ్గిపోగానే నిర్వహణ పనులు చేపడతారు. జలాశయం రక్షణ గోడలు, 33 క్రస్ట్ గేట్లలో స్యాండ్ బ్లాస్టింగ్, దృఢత్వ పనులు మరో నెలలోగా ముగియనున్నాయి. ఏటా నీటి తాకిడితో గేట్లు, రక్షణ గోడల వద్ద నాచు ఏర్పడుతోంది. నానాటికీ దాని ప్రభావం ఎక్కువవుతున్న నేపథ్యంలో స్యాండ్ బ్లాస్టింగ్ ద్వారా నాచు తొలగించే పనులు చేప టారు. దీంతో క్రస్ట్ గేట్లు, జలాశయం రక్షణ గోడలకు కొత్త వన్నె వచ్చే అవకాశం ఉంది. కర్ణాటకతోపాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోనూ తుంగభద్ర జలాలు పారుతాయి.



## జనంసాక్షి జాతీయం అంతర్జాతీయం

# వారింకా అమూల్ బేబీలే

## రాహుల్, ప్రియాంకలపై అస్సాం సీఎం హిమంత వ్యంగ్యాస్త్రాలు



**గువహటి:** కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలపై అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ మరోసారి వ్యం గ్యాస్త్రాలు ఎక్కుపెట్టారు. వారిద్దరూ 'అమూల్ బేబీలు' అని అభివర్ణించారు. ఓ మీడియా సమావేశంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇటీవల అస్సాంలో ప్రియాంక గాంధీ చేపట్టిన రోడ్ షోపై హిమంత స్పందించారు. ''గాంధీ కుటుంబంలోని అమూల్ బేబీలను చూసేం దుకు రాష్ట్ర ప్రజలు ఎందుకు వెళతారు? వారి ఎన్నికల ప్రచారానికి బదులు కజిరంగా నేషనల్ పార్క్‌కు వెళ్లడం మేలనుకుంటారు" అని అన్నారు. తనకు తెలిసినంత వరకు కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్‌తో కలిసి ప్రియాంక చేపట్టిన రోడ్ షోకు 2 నుంచి 3 వేల మంది మాత్రమే హాజరయ్యారని ఎద్దేవా చేశారు. గాంధీ కుటుంబాన్ని చూడటం వల్ల తమకు ఎలాంటి ప్రయోజనం లేదని ప్రజలు భావిస్తున్నారన్నారు. అందుకే ఆ రోడ్ షోలో జనం లేరని వ్యాఖ్యానించారు.

# ఎడారి దేశాన్ని ముంచెత్తిన భారీ వర్షాలు

ఆ దేశ చరిత్రలో ఇదే అతిపెద్ద కుంభవృష్టి అని అధికారిక వర్గాలు చెబుతున్నాయి. వరద నీరు భారీగా చేరడంతో రోడ్లపై కార్లు ఎక్కడికక్కడా నిలిచిపోయాయి. కార్లు సగం నీటితో మునిగిపోయిన దృశ్యాలు సోషల్ మీడియాలో దర్శనమిస్తున్నాయి. ప్రపంచంలోనే అత్యంత రద్దీగా ఉండే దుబాయ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో వరద చేరి విమానాలరాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. రన్‌వేపై మోకాలిలోతు నీరు ఉండటంతో ఇక్కడికి వచ్చే విమానాలనుని దారిమళ్లిస్తున్నారు. వర్షాల కారణంగా దుబాయ్ నుంచి వచ్చేవి, వేళ్లే విమానాలు మిఒత్తం 500కి పైగా రద్దయ్యాయి. మరికొన్నింటిని దారి మళ్లించారు. అత్యవసరమైతే తప్ప విమానాశ్రయానికి రావద్దని ప్రయాణికులను అధికారులు హెచ్చరించారు కఠిన సవాళ్లను ఎదుర్కొంటూ వీలైనంత త్వరగా ఎయిర్‌పోర్టులో కార్యకలాపాలను పునరుద్ధరించడానికి తాము ప్రయత్నిస్తున్నట్లు దుబాయ్ విమానాశ్రయ అధికార ప్రతినిధి పేర్కొన్నారు. భారత్-దుబాయ్ మధ్య 28 విమానాలు రద్దయ్యాయి. ఈ మేరకు భార పౌర విమానాయనశాఖ తెలిపింది. వీటిలో భారత్ నుంచి దుబాయ్ వెళ్లేవి 15 కాగా, అక్కడి నుంచి వచ్చే 13 విమానాలను రద్దు చేసినట్లు తెలిపారు. మరికొన్ని విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయని వెల్లడించారు. దీనిపై ఎప్పటికప్పుడు ప్రయాణికులకు సమాచారం ఇస్తున్నట్లు పేర్కొన్నారు.

# పీకే ఇప్పుడు చేస్తోంది బాబు ఊడిగం

## సర్వేలు చేయడు కానీ.. ఉత్తుత్తి మాటలు చెప్పడంలో పీకే దిట్ట:మమత

**అమరావతి:** ప్రశాంత్‌కిశోర్‌పై బెంగాల్ సీఎం మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆమె ఓ మీడియా ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు కీలక విషయాలను బయటపెట్టారు. ప్రశాంత్ కిశోర్ కేవలం చంద్రబాబు కోసం పనిచేస్తున్నారని, క్షేత్ర స్థాయిలో ఎలాంటి పని చేయకున్నా.. చంద్రబాబుకు అనుకూలంగా ప్రకటనలు చేస్తున్నాడని వ్యాఖ్యానించారు. చంద్రబాబు, బీజేపీని గెలిపించేందుకు ప్రశాంత్‌కిశోర్ తెర వెనక పనిచేస్తున్నారని.. దీనిపై తనకు స్పష్టమైన సమాచారం ఉందని పేర్కొన్నారు. ప్రశాంత్‌కిశోర్‌కు ఇతరత్రా ఏవో సమస్యలున్నాయన్నారు. "బెంగాల్‌లో ప్రశాంత్ కిశోర్ టీఎంసీ కోసం పనిచేయడం లేదన్నారు" మమతా. ప్రశాంత్ కిశోర్ తక్షణ కర్తవ్యం చంద్రబాబు, మోదీనేనని తెలిపారు. పశ్చిమబెంగాల్ శాసనసభ ఎన్నికల తర్వాత ఎన్నికల వ్యూహకర్తగా పని చేయబోనని భీషణ ప్రతిజ్ఞ చేశాడు ప్రశాంత్ కిషోర్. ఐప్యాక్ సంస్థ నుంచి తప్పుకుని.. బీహార్‌లో రాజకీయ అరంగేట్రం చేశాడు పీకే. తొలుత బీహార్ సీఎం నితీష్‌కుమార్ పంచన చేరి, జేడీ(యూ) నేతగా చలామణి అయ్యారు. ఆ తర్వాత నితీశ్‌తో విభేదించి.. సొంత కుంపటి పెట్టుకుని బీహార్‌లో పాదయాత్ర చేశారు. అయినప్పటికీ బీహార్‌లో ఎలాంటి ప్రభావం చూపలేకపోయారు. అంటే.. అక్కడ చెల్లని కాసుగా ముద్రపడ్డారు. ఈ క్రమంలోనే గతేడాది ఆఖర్లో తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, మిజోరాం రాష్ట్రాల శాసనసభలకు జరిగిన ఎన్నికల్లో ప్రశాంత్ కిశోర్ జోస్యాలన్నీ తప్పాయి. తెలంగాణలో బీఆర్‌ఎస్ గెలుస్తుందని ప్రశాంత్ కిశోర్ కుండబద్ధలు కొడితే.. అక్కడ తేడా కొట్టింది. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లలో కాంగ్రెస్ గెలుస్తుందని చెబితే.. ఆ మూడు రాష్ట్రాల్లోనూ బీజేపీ గెలిచింది. సర్వే సంస్థలు, రాజకీయ పార్టీలకు సలహాలతో అప్పట్లో పేరు తెచ్చుకున్న ప్రశాంత్ కిషోర్.. ఎంత వేగంగా ఎదిగాడో.. అంతే వేగంగా నేలకు దిగివచ్చాడు. క్షేత్ర స్థాయిలో ఉన్న సంబంధాలన్ని తెగిపోవడంతో తాను ఏం చేస్తున్నాడో తెలియని పరిస్థితి నెలకొంది. రాజకీయ నాయకుడు కావాలనుకున్న కల కాస్తా చెదిరిపోయింది. ఈ నేపథ్యంలో భారీగా డబ్బులకు ఆశపడి పొలిటికల్ బ్రోకర్‌గా మారాడన్న ఆరోపణలు ఢిల్లీలో వెల్లువెత్తాయి. ఏపీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో.. చంద్రబాబు విసిరిన ప్యాకేజీకి పీకే పడిపోయాడని తెలుగుదేశంలో ప్రచారం ఉంది. ప్రత్యేక విమానంలో ప్రశాంత్ కిషోర్‌ను విజయవాడకు తీసుకువచ్చిన లోకేష్.. నేరుగా కరకట్ట ఇంట్లో మీటింగ్ పెట్టించాడు. ఆ సమావేశంలో ఏం జరిగిందో కానీ.. ఏపీలో కూటమి గెలుస్తుందంటూ పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నాడు పీకే. తన వ్యాఖ్యలకు ఎలాంటి సాంకేతిక ఆధారాలను కానీ, లాజిక్ గానీ చూపించకుండా.. తన పాత బ్రాండ్‌ను వాడుకుని ప్రచారం చేసుకునే పనిలో పడ్డాడు. అయితే విశ్వసనీయత కోల్పోవడంతో పీకే మాటలు ఎవరూ పట్టించుకోని పరిస్థితులు నెలకొన్నాయి. ప్యాకేజీ ఎంత ముట్టిందో గానీ, బాకా ఊదడంలో పీకే ముందుంటున్నాడు. ఎలాంటి సర్వేలు చేయకుండా, గణాంకాల్లేకుండానే ఓ పార్టీ ఓడిపోతుందని చెప్పడం కచ్చితంగా రాజకీయ ప్రేరేపితమేనని విశ్లేషకులు అంటున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్‌సీపీ అధినేత, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రోజురోజుకి ప్రజల్లో ఆదరణ పెరుగుతుండటం, టీడీపీ ఓటమి ఖాయమని తేలడంతో ప్రజల్లో గందరగోళం సృష్టించాలన్న ఉద్దేశంతోనే పీకేతో చంద్రబాబు ఆ వ్యాఖ్యలు చేయించినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో ప్రస్తుత ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రశాంత్ కిషోర్ అసలు రంగును పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బయటపెట్టడం.. పీకే వ్యాఖ్యల డొల్లతనం బయటపడ్డట్టయింది.



# కమనీయం.. సీతారాముల కళ్యాణం..

**కరీంనగర్ లోని పలు దేవాలయాల్లో వైభవంగా సాగిన సీతారాముల కళ్యాణ ఘట్టం..**

**సంతోష్ నగర్ లోని శ్రీ సంతోషి మాత దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సీతారాముల కళ్యాణం..**

**పెద్ద సంఖ్యలో సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని తిలకించిన భక్తులు..**





**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 17 (జనంసాక్షి) :** ఇక్ష్వాకుల తిలకుడు, దశరథ మహారాజు తనయుడు, జనక మహారాజు కూతురు శ్రీ సీతారామచంద్రస్వామి తిరు కళ్యాణ మహోత్సవం సంతోషి మాత దేవాలయ కమిటీ , చైర్మన్ కొక్కి రాల సాగర్ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణం లోని సంతోష్ నగర్ లో ఘనంగా జరిగింది. చైత్రశుద్ధ నవమి పునర్వసు నక్షత్రం అభిజిత్ లగ్నం లో పాంచరాత్ర ఆగమ శాస్త్రం ప్రకారం బుధవారం రోజు జానకీ రాముల కళ్యాణ వైభవం కమనీయంగా సాగింది. అలయాల్లో లోక కళ్యాణార్థం నిర్వహించిన జానకీ రాముల తిరు కళ్యాణ మహోత్సవానికి బాజ బజంత్రిల మద్య సతీ సమేతంగా కొక్కిరాల సాగర్ రావు దంపతులు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించి కళ్యాణం జరిపించి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. సీతారాముల కళ్యాణ వైభవానికి ఆలయంలో సంతోషి మాత దేవాలయ కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై కళ్యాణాన్ని వీక్షించి ఓడిబియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం దేవాలయ కమిటీ , చైర్మన్ కొక్కిరాల సాగర్ రావు ఆధ్వర్యంలో వచ్చిన భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ సాగర్ రావు మాట్లాడుతూ... లోక కళ్యాణం కోసం జరిగిన సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం చాలా ఆనందదాయకమని అన్నారు. సంతోష్ నగర్ ప్రజలకు సీతారాముల ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండి ఆ కరుణామయుడు అందరిని చల్లగ చూడాలని కోరారు. సీతారాముల కళ్యాణ మహోత్సవంతో ప్రజలంతా సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించాలని స్వామీ అమ్మవార్ల కృప ఎల్లప్పుడు ప్రజలపై ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గద్దె పేరుమాండ్ల ఆలయంలో...

బుధవారం రోజు గిద్దె పెరుమాండ్ల ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అత్యంతం వైభవంగా జరిగిన కళ్యాణ మహోత్సవం కు వేలాది భక్తుల మద్యన, పండితుల పురాణ మహేశ్వర శర్మ , శంకర శర్మ నిర్వహించారు. ఈ మహోత్సవంలో భక్తులకు బత్తిని సోదరులు అన్నదాన కార్యక్రమం, శివ సత్తులకు శ్రీ సుంకరి సత్యనారాయణ చీరలపంపిణీ, జిపి వాకర్ అసోసియేషన్ లడ్డూ వితరణ, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ కార్యక్రమం చేసారు. ఈ కార్యక్రమంలో వాకర్ అసోసియేషన్, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, స్వచ్ఛంద సంస్థలు, బుర్ర జగదీశ్వర్ గౌడ్ ఆర్గనైజర్ 303 జిల్లా అసోసియేషన్ వరంగల్ ఏరియా - 3, తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లి సచ్చితానంద ఆశ్రమంలో...

బుధవారం రోజు కొత్తపెల్లి మున్సిపల్ పరిధిలోని సచ్చితానంద ఆశ్రమంలో శ్రీరాములవారి కల్యాణము అత్యంత వైభవంగా కన్నుల పండుగ జరిగింది. చుట్టుపక్కల నుండి దాదాపు 20,000 మంది జనాలు వచ్చి ఇట్టి కళ్యాణాన్ని తిలకించడం జరిగింది. అనంతరం భోజన కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమం నరహరి నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో సచ్చిదానంద ఆశ్రమ నిర్వాహకులు వారి ఆధ్వర్యంలో చాలా ఘనంగా జరిగింది. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు సాయంత్రం వరకు కొనసాగాయి. ఇట్టి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు , మున్సిపల్ పట్టణానికి చెందిన నాయకులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## కార్పొరేట్ కళాశాల స్కీమ్ క్రింద నమోదు చేసుకొనుటకు ఏప్రిల్ 27 లోపు ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్ చేయాలి

**- జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం.నాగైలేశ్వర్**

**- ఏప్రిల్ 29 లోపు ఆన్లైన్ దరఖాస్తుతో పాటు సంబంధిత ధ్రువీకరణ పత్రాలు జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలి**



**పెద్దపల్లి, ఏప్రిల్ 17 (జనంసాక్షి) :** 2024-25 సంవత్సరానికి రెప్యూటెడ్ (కార్పొరేట్) జూనియర్ కళాశాల స్కీం క్రింద నమోదు చేసుకొనుటకు జూనియర్ కళాశాలలు ఆన్ లైన్ లో ఏప్రిల్ 27 లోపు రిజిస్టర్ చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం. నాగైలేశ్వర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరమునకు కార్పొరేట్ జూనియర్ కళాశాలల స్కీం క్రింద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, దివ్యాంగులు, ఈబీసీ విద్యార్థిని, విద్యార్థులకు ప్రైవేట్ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు కల్పించుటకు గాను, పెద్దపల్లి జిల్లాలోని ప్రైవేట్ జూనియర్ కళాశాలల నుండి రెప్యూటెడ్ జూనియర్ కళాశాలలను నూతనముగా ఎంపిక చేయుటకు రెసిడెన్సియల్ వసతి కలిగిన, విద్యా బోధన లో ఉన్నత ప్రమాణాలు కలిగి, కాంపిటెటివ్ పరిక్షలలో ఎక్కువ సంఖ్య ఉత్తీర్ణతా శాతము కల్గినటువంటి జూనియర్ కళాశాలల నుండి దరఖాస్తులు ఆహ్వానించడం జరిగిందన్నారు. ఆసక్తి గల కళాశాలలు తమ కళాశాలల యొక్క 5 సంవత్సరాలకు సంబంధించిన అకాడమిక్ ప్రొఫైల్ తో పాటుగా ఈ-పాస్ వెబ్ సైట్ (ఎచ్ టీ టీ పి ఎస్://తెలంగాణ ఈపాస్.. సీగ్ గౌ.ఇన్) ద్వారా తమ కళాశాలల యొక్క ఈపాస్ యూజర్ ఐడి, పాస్ వర్డ్ తో లాగిన్ అయి ఏప్రిల్ 27 లోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, సదరు కళాశాలలు ఆన్ లైన్ లో రిజిస్టర్ చేసుకున్న తరువాత తమ దరఖాస్తులకు కళాశాల యొక్క బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అనుబంధ ధృవీకరణ పత్రం, భవనము, హాస్టల్ వసతి వివరాలు, క్లాసు రూమ్స్ , డార్మిటరీ వివరాలు, అకాడమిక్ రికార్డు, (ఇంటర్మీడియట్ రిజల్ట్ లో కళాశాల ఉత్తీర్ణతా 90 శాతం, మొదటి శ్రేణిలో 50 శాతం ఉత్తీర్ణతా కలిగి ఉండాలి), ఐ.ఐ.టి/జె.ఇ.ఇ./ ఎ.ఇ.ఇ.ఇ.ఇ/యం.సెట్ కాంపిటేటివ్ పరీక్షలో సాధించిన ఫలితాల వివరాలు, ఫ్యాకల్టి వివరాలు ( సీనియారిటి వివరాలు), కళాశాల యొక్క ల్యాబ్ , లైబ్రరీ వివరాలను జతచేసి ఏప్రిల్ 29 సాయంత్రం 5 గంటల లోగా పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఉన్న షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కార్యాలయంలో సమర్పించాలని అన్నారు. ఎంపిక కాబడిన కళాశాలలో చదువుచున్న విద్యార్థులకు ట్యూషన్ ఫీజు క్రింద ప్రతి విద్యార్థికి 35 వేల రూపాయలు, ప్రతి విద్యార్థికి పాకెట్ మనీ క్రింద మూడు వేల రూపాయలు ప్రతి సంవత్సరం మంజూరు చేయబడుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

## ప్రజాసంక్షేమానికి నాడు రామ పాలన.. నేడు రేవంత్ పాలన..

- ప్రజలకు సీతారాముల ఆశీస్సులుండాలి..
- రామగుండం శాసనసభ్యులు రాజ్‌ఠాకూర్ ..



**గోదావరిఖని, ఏప్రిల్ 17, (జనంసాక్షి) :** పరిపాలనలో అభినవ శ్రీరాముడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాడు శ్రీరాముడు పాలనలో ప్రజలు ఎంత సంక్షేమంగా, సుభిక్షంగా జీవనం సాగించారో..నేడు ముఖ్యమంత్రి రేవంత్ పాలనలో రాష్ట్ర ప్రజలు అంతటి సంక్షేమాన్ని సంతోషంతో జీవనం సాగిస్తున్నారని రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ అన్నారు. బుధవారం స్థానిక కోదండ రామాలయంలో శ్రీసీతారామ కళ్యాణ మహోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సీతారాములకు పట్టు వస్త్రాలను కానుకగా అందచేసి,కళ్యాణ వేడుకలో పాల్గొన్నారు. బస్టాండ్ సమీపంలోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయం, జీఎం కాలనీ జనగామ, శ్రీరామ ఆలయం హనుమన్ దేవాలయం ద్వారక నగర్ హనుమాన్ దేవాలయం, కాకతీయనగర్ హనుమాన్ దేవాలయం సీతారామ కళ్యాణంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరాముని పాలనలో అయోధ్య రాజ్య ప్రజలు ఎంతో సంతోషంగా ఉండేవారని, ప్రజా అభివృద్ధి కోసం తపించేవారని కీర్తించారు. ఇదే తరహాలో సీఎం రేవంత్ నేతృత్వంలో తెలంగాణలో సంక్షేమ పాలన కొనసాగుతుందన్నారు. నియోజకవర్గ ప్రజలు ఉన్నతమైన జీవితాన్ని గడపాలని,వారి పిల్లలకు ఉజ్వలమైన భవిష్యత్తును పొందాలని శ్రీరామచంద్రుడిని ఆయన కోరారు. సీతారాముల కళ్యాణం ప్రత్యక్షంగా పాల్గొనాలంటే పూర్వజన్మ సుకృతమో, ఎంతో అదృష్టమో ఉండాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతి ఇంటికి సంక్షేమం, ప్రతి వ్యక్తి ఆనందం కోసం ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. శ్రీరామచంద్రుని ఆశీస్సులతో రామగుండం ప్రజల సంక్షేమం కోసం నిరుపేద అనారోగ్య బాధితులు, చేసుకొని ఆరోగ్యంగా జీవించాలని ఆయన కోరారు. ఇంతటి గొప్పపాలన అందజేస్తున్న రేవంత్‌రెడ్డి రాబోయే కాలంలో మద్దతును ప్రకటించి, భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్‌కుమార్, కార్పొరేటర్లు, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాలనిలో అంగరంగ వైభవంగా.. సీతారామ కళ్యాణం

**- కళ్యాణానికి హాజరై భక్తులు**





**యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 17 (జనంసాక్షి) :** పట్టణములో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ వెంకటేశ్వర ఆలయం, భక్తాంజనేయ ఆలయం, పోతన కాలని, న్యూమారేడుపాకలో శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర ఆలయం లో జరిగిన కల్యాణం లో ఆలయ కమిటి చైర్మన్ ఆర్జీ-2 ఏరియా జనరల్ మేనేజర్ దంపతులు ఎల్.వి. సూర్య నారాయణ -మాలతీ ముఖ్య అతిధిగా హాజరై స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి కళ్యాణాన్ని ఘనంగా జరిపించారు. ఆలయ ప్రధానార్చకులు గోవర్ధనగిరి జగన్నాధాచార్యులు, మధుసూధానా చార్యులు, భానుచార్యులు శాస్త్రోక్తంగా స్వామి వారి కల్యాణాన్ని నిర్వహించారు. కళ్యాణ మహోత్సవ వేడుకలను చూడడానికి కార్మిక కుటుంబాలు, పలు కాలనీలవాసులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, కళ్యాణం అనంతరం భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. ఆనంతరం భక్తులకు తీర్ధప్రసాదాలు అందజేశారు. ఆర్జీ-2 సింగరేణి యాజమాన్యం ఆద్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లను చేశారు. ఆర్జీ-2 ఏరియా జీఎం మాట్లాడుతూ స్వామి వారి కృపా కటాక్షలు ఉద్యోగులపై ఉండాలని వారందరూ సుఖశాంతులతో వర్ధిల్లలని స్వామి వారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వకీల్‌పల్లి గని ప్రాజెక్ట్ అధికారి కాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి -వాణీ, ఏరియా రక్షణ అధికారి బచ్చ రవీందర్ దంపతులు, డీజిఎం సివిల్ ధనుంజయ దంపతులు, డీజీఎం ఐఈడీ మురళీకృష్ణ దంపతులు, వకీల్‌పల్లి గని గ్రూప్ ఇంజినీర్ చంద్ర శేఖర్ విజయలక్ష్మీ, జేఇ సివిల్ అండ్ ఆలయ కోశాదికారి రాధాకృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్మిక సమస్యలపై పోరాడాల్సి బాధ్యత మనందరిపై ఉంది

**-ఆర్జీ-2 డివిజన్‌లో ఏఐటీయూసీ డెలిగేట్స్‌కి శిక్షణ తరగతులు -ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ యూసఫ్**






**యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 17 (జనంసాక్షి) :** సింగరేణి సంస్థలో పని చేస్తున్న కార్మికుల సమస్యలపై పోరాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ యూసఫ్, ఏఐటీయూసీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్యలు అన్నారు. ఆర్జీ-2 ఏరియాలోని కమ్యూనిటీ హాలులో బ్రాంచి ముఖ్య కార్యకర్తల ట్రేడ్ యూనియన్ శిక్షణ తరగతుల్లో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. శ్రమ జీవులైన కార్మికుల పక్షాన సింగరేణి యాజమాన్య వ్యతిరేక చర్యలకు నిరంతరం పోరాటాలు చేసి వారి సమస్యలను పరిష్కరించేలా కృషి చేయాలని సూచించారు. దేశంలో ఏ కార్మిక సంఘానికి లేని ఘన చరిత్ర ఏఐటీయూసీకే ఉందని గుర్తు చేశారు. గత పది దశాబ్దాల నుండి ఏ కార్మిక సంఘం కార్మికుల పక్షాన పోరాటం చేయలేదన్నారు. అదే విధంగా ఇప్పుడు గుర్తింపు సంఘంగా లేని సమయంలో కూడా కార్మికుల పక్షాన ఉండి సమస్యలను పరిష్కరించేలా పోరాటాలు చేసిందని తెలిపారు. ఇప్పుడు గుర్తింపు సంఘంగా గెలిచిందని కానీ ఇప్పటి వరకు గుర్తింపు పత్రం ఆర్ఎల్‌సీ నుండి వచ్చిందని కానీ సింగరేణి యాజమాన్యం ఇవ్వడం లేదన్నారు. ముఖ్యంగా దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను బడా పారిశ్రామిక వేత్తలకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తూ కార్మిక మనుగడను ప్రశ్నార్థకం చేస్తుందన్నారు. కేంద్రం కుట్రలపై ఎప్పటికప్పుడు కార్మికులను చైతన్యపరస్తూ అడ్డుకునేందుకు ప్రగతిశీల పోరాటాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సింగరేణి యాజమాన్యం కార్మికులను శ్రమ దోపిడికి గురి చేస్తూ న్యాయమైన వేతనాలు, చట్టబద్దంగా అమలు చేయాల్సిన హక్కులను తుంగలో తొక్కుతుందన్నారు. సింగరేణిలో ఏ పార్టీకి సంబంధం కార్మికుల పక్షాన నీతి నిజాయితీగా పని చేసే ఏకైక సంఘం ఏఐటీయూసీ మాత్రమేనని అన్నారు. గతములో గుర్తింపు సంఘంగా పని చేసిన యూనియన్‌లను యాజమాన్యానికి హక్కులను తాకట్టు పెట్టాయన్నారు. సిద్ధాంతం ఆధారంగా పని చేసే కార్మిక సంఘం కాబట్టి ఏ పార్టీ అధికారంలో ఉన్న నిబద్దతతో కార్మికుల పక్షాన నిబడిన కారణంగా ఏఐటీయూసీని గుర్తింపు సంఘం ఎన్నికల్లో గెలిపించారని అన్నారు. తమ సంఘ ఆధ్వర్యంలో కార్మికులకు రావలసిన హక్కులను, సమస్యలను అధినాయకత్వానికి తెలుపాలని కార్యకర్తలకు సూచించారు. తమ సంఘాన్ని గెలిపించిన కార్మికులందరికి వెన్నంటి ఉండి సమస్యల కోసం నిరంతరం పోరాటాలు చేస్తామన్నారు. అలాగే శిక్షణ తరగతుల ముఖ్య ఉద్దేశ్యం ఏమనగా సింగరేణిలో నూతనంగా చాలా మంది ఉద్యోగం పొందారని వారంతా తమ యూనియన్‌లో కొనసాగుతున్నారని వారు యూనియన్ సిద్ధాంతాల ప్రకారంగా కార్మిక సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకోని ఏలా పరిష్కరించుకోవాలో దాని ఈ శిక్షణా తరగతులను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆర్జీ-2 బ్రాంచి కార్యదర్శి జీగురు రవీందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరివి రాజ్ కుమార్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ వైవీ రావు, కేంద్ర ఉపాధ్యాక్షుడు ఎల్. ప్రకాష్, నాయకులు కే.రాజరత్నం, బీ. అన్నారావు, బీ. శ్యాంపన్, గంధం సాంబశివరావు, ఉమా మహేశ్వర్ రావు, కాంపెల్లి శ్యామ్, రిటైర్డు డీజీఎం శ్యాం సుందర్ రెడ్డి, బుర్ర తిరుపతి, గౌతం గోవర్దన్, రవికుమార్, ఫిట్ సెక్రటరీలు, యూనియన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాకతీయనగర్ భక్తాంజనేయ స్వామి దేవాలయం..



**గోదావరిఖని, ఏప్రిల్ 17, (జనంసాక్షి) :** కాకతీయనగర్ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. స్థానిక 46వ డివిజన్ కాకతీయ నగర్‌లో భక్తాంజనేయ స్వామి దేవాలయం అర్చకులు బూర్గుల గణేష్ అయ్య ఆధ్వర్యంలో బుధవారం అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. మహోత్సవానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని సీతారామచంద్రస్వామి కళ్యాణ్యాన్ని వీక్షించి ఆ రామచంద్రస్వామి దర్శించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## పది రోజుల వరకు నీటి సరఫరాకు అంతరాయం

**యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 17 (జనంసాక్షి) :** గోదావరిఖని ఇన్‌టెక్‌వెల్ వద్ద మోటార్లు మరమ్మత్తులు, 8వ కాలని, పోతన కాలని వచ్చే పైపు లైన్స్ లీకేజీ మరమ్మత్తుల కారణంగా నీటి సరఫరాకు 10 రోజుల పాటు అంతరాయం కలుగుతుందని డీజీఎం(ప) జీ. రాజేంద్రప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నీటి సరఫరా రోజు విడిచి రోజు నీటి సరఫరా చేయబడుతుందని కాబట్టి కార్మిక కుటుంబాలు నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు.

## శాంతినగర్ రామాలయంలో ఘనంగా సీతారాముల కళ్యాణం

- ప్రత్యేక పూజలు నిర్వహించి
- ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు



**పెద్దపల్లి,ఏప్రిల్ 17(జనంసాక్షి) :** పెద్దపల్లి పట్టణంలోని శాంతినగర్, శ్రీరాంనగర్ మరియు పెద్దపల్లి మండలంలోని అప్పన్నపేట గ్రామంలో "శ్రీరామ నవమి" పురస్కరించుకొని శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని శ్రీ సీతారాముల వారిని దర్శనం చేసుకొని స్వామి వారి కళ్యాణంలో పాల్గొన్న అనంతరం ఆలయాలల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన తదుపరి పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన పెద్దపల్లి శాసనసభ్యులు .చింతకుంట విజయరమణ రావు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సందనవేణి సునీతు రాజేందర్ యాదవ్ కౌన్సిలర్ నూగిల్ల మల్లయ్య,, ముడుసు సాంబి రెడ్డి, తండూరి శ్రీమాన్, శ్రీకాంత్, మాజీ ఎంపీపీ , ఆరే సతీష్, బొడ్డుపల్లి శ్రీనివాస్, మండల సత్యనారాయణ రెడ్డి, తిరుమల రావు, బొడ్డుపల్లి జగదీష్, అమ్రెష్, సునీల్ గౌడ్, గన్నమనేని తిరుపతి రావు, బొంకూరి అవినాష్, దేవరకొండ రాజు, పూదరి మహేందర్, జంపయ్యా, సజయ్, కర్ర నరేష్, పడాల కొమురయ్య, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు అభిమానులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రులలో అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవల్సిన జాగ్రత్తలపై మాక్ డ్రిల్ నిర్వహణ

**-స్టేషన్ ఫైర్ ఆఫీసర్ డి.శ్రీనివాస్**



**పెద్దపల్లి,ఏప్రిల్ 17(జనంసాక్షి) :** అఖిల భారత అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా 4వ రోజు జిల్లాలోని పలు ఆసుపత్రులలో వైద్య సిబ్బందికి అగ్ని ప్రమాదాలు సంభవించకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగిందని స్టేషన్ ఫైర్ ఆఫీసర్ డి.శ్రీనివాస్ తెలిపారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా 4వ రోజు జిల్లాలోని శ్రీకృష్ణ హాస్పిటల్, మల్లికార్జున హాస్పిటల్, తిరుమల హాస్పిటల్ లలో మార్క్ డ్రిల్ నిర్వహించి, వైద్యులకు, వైద్య సిబ్బందికి ఎలక్ట్రికల్ ఫైర్స్ సంభవించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఫైర్ సేఫ్టీ సిస్టమ్, ఎమర్జెన్సీ డోర్ కలిగి ఉండాలని తెలిపారు. ముఖ్యంగా హాస్పిటలలో ఎలక్ట్రికల్ ఫైర్స్ జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు రోగులను రక్షించే విధానం వైద్య సిబ్బందికి వివరిస్తూ, హాస్పిటల్ గోడలపై గోడప్రతులను, స్టిక్కర్లను అంటించి పాంప్లెట్స్ పంచడం జరిగిందనీ తెలిపారు. అనంతరం మరో హాస్పిటల్ కి వెళ్తున్న సమయంలో కొలనూరు గ్రామంలో అగ్ని ప్రమాద వార్త తెలుసుకొని హుటాహుటిన బయలుదేరి ప్రమాదాన్ని నివారించడం జరిగిందని, కర్రే లక్ష్మారెడ్డి కి చెందిన గడ్డివాము అగ్నిప్రమాదానికి గురైందని, దాదాపుగా 20 వేల రూపాయలు నష్టం జరిగిందని ఫైర్ ఆఫీసర్ తెలిపారు. ఈ మాక్ డ్రిల్ కార్యక్రమంలో పెద్దపల్లి సిఐ ఆర్ కృష్ణ, లీడింగ్ ఫైర్ మాన్ పి.మనోహర్, ఆపరేటర్ డ్రైవర్ పి.చంద్రయ్య, ఫైర్ మాన్ లు కే.శ్రీనివాస్,పి.నరేందర్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన నల్ల మనోహర్ రెడ్డి



**పెద్దపల్లి,ఏప్రిల్ 17(జనంసాక్షి) :** శ్రీరామ నవమి పురస్కరించుకుని నియోజకవర్గంలోని పలు దేవాలయాల్లో నిర్వాహకుల ఆహ్వానం మేరకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్ల మనోహర్ రెడ్డి వారితో జూలపల్లి ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి రాంగోపాల్ రెడ్డి తో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## 22 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు



**పెద్దపల్లి,ఏప్రిల్ 17 (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కేంద్రంనుండి లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320జి విజన్ కేర్ ఆక్టివిటీస్ డిస్ట్రిక్ట్ కమిటీ ఛైర్మన్ లయన్ పూదరి దత్తాగౌడ్ ఆధ్వర్యంలో 22 మందికి ఉచిత కంటి శుక్లం శస్త్ర చికిత్సలు లయన్స్ రేకుర్తి కంటి ఆసుపత్రి కరీంనగర్ లో విజయవంతమయ్యాయి. వీరికి ఉచిత రవాణా భోజన వసతులు కల్పించారు. బుధవారం రోజున వారందరినీ వారి నివాస గృహాలకు తరలించారు. ఉచిత కంటి శస్త్ర చికిత్సలకు సహకరిస్తున్న లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320జి ఛార్టర్డ్ గవర్నర్ మరియు రేకుర్తి కంటి ఆసుపత్రి వైస్ ఛైర్మన్ లయన్ చిదుర సురేష్ కి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్ అబ్దుల్ వాసేలయన్ బుద్దార్తి సతీష్ కుమార్ శంషీర్ పాల్గొన్నారు.

# బాల్ కంపెనీ మార్చండయ్యా..?

## కేకేఆర్ మెంటర్ గౌతమ్ గంభీర్



ఐపీఎల్ ల సీజన్‌లో పరుగుల వరద పారుతోంది. ఏ జట్టు అయినా సరే కనీసం 200 రన్స్ చేస్తోంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోతుంది. భారీ స్కోరు నమోదు చేస్తోంది. సీజన్‌లో భారీ స్కోరు నమోదవడంతో కోల్ కతా నైట్ రైడర్స్ మెంటర్ గౌతమ్ గంభీర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఐపీఎల్ యజమాన్యానికి కీలక సూచన చేశారు. మ్యాచ్ జరిగే సమయంలో బ్యాట్, బాల్ ప్రాతినిధ్యం సమానంగా ఉండాలని అభిప్రాయ పడ్డారు. వైట్ బాల్ మార్చండి..? ప్రస్తుతం ఐపీఎల్ సీజన్‌లో వాడుతున్న బాల్ కంపెనీ మార్చాలని గంభీర్ సూచన చేశారు. కంపెనీ మారిస్తే బౌలర్లకు కాస్త ప్రయోజనం కలుగుతుందని అభిప్రాయ పడ్డారు. బాల్ కంపెనీకి సంబంధించి కొన్ని విషయాలను ఉదహరించారు. ఉత్పత్తి దారు అందజేసే బాల్ 50 ఓవర్ల పాటు పనిచేయాలి. లేదంటే ఆ బాల్ కంపెనీని మార్చుకునే వెసులుబాటు ఉంటుంది. తయారీదారుని మార్చడంలో తప్పు లేదని వివరించారు.

హర్ష భోగ్లే కూడా గంభీర్ వాదనతో ప్రముఖ క్రికెట్ కామెంటేటర్ హర్ష భోగ్లే ఏకీభవించారు. ప్రస్తుతం వాడే స్థానంలో డ్యూక్ బాల్ ఉపయోగించొచ్చని సూచించారు. బ్యాట్‌తో బాల్ పోటీ పెరిగి ఆటలో సమతుల్యత ఉండే అవకాశం ఉందని వివరించారు. పిచ్ సహకరించని పరిస్థితిలో డ్యూక్ బాల్ బౌలర్లకు అనుకూలంగా ఉంటుందని అభిప్రాయ పడ్దారు. బ్యాట్స్ మెన్ బంతిని ఇష్టానుసారం కొట్టే వీలుండదని పేర్కొన్నారు.

## తిరుమల శ్రీవారి సేవలో స్టార్ షట్లర్ పీవీ సింధు

కలియుగ దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని స్టార్ షట్లర్, ఒలింపిక్ పతక విజేత పీవీ సింధు దర్శించుకున్నారు. బుధవారం ఉదయం వీఐపీ ప్రారంభ దర్శన సమయంలో శ్రీవారి సేవలో పాల్గొన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆలయం వద్దకు చేరుకున్న సింధుకు తితిదే అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు సింధుకు వేదాశీర్వచనం చేశారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.




# ఈసారి టైటిల్ ఆ జట్టుదే..


## జోస్యం చెప్పిన రికీ పాంటింగ్



ఐపీఎల్–2024 సీజన్ జోరుగా సాగుతున్న తరుణంలో.. ఈసారి ఏ జట్టు ఛాంపియన్‌గా నిలుస్తుందనే చర్చలు క్రీడా వర్గాల్లో సాగుతున్నాయి. ముంబై ఇండియన్స్ , చెన్నై సూపర్ కింగ్స్‌తో పాటు ఇతర జట్లు కూడా దూకుడుగా రాణిస్తున్నాయి కాబట్టి.. ఏ జట్టు టైటిల్ సొంతం చేసుకుంటుందనేది సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ నేపథ్యంలోనే.. ఢిల్లీ క్యాపిటల్స్ హెడ్ కోచ్ రికీ పాంటింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. దూకుడైన బ్యాటింగ్‌తో ముందుకు సాగే జట్టే టైటిల్ సాధిస్తుందని అభిప్రాయపడ్డాడు.

'సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఇప్పటికే రెండు సార్లు భారీ స్కోరు నమోదు చేసింది. కేకేఆర్ కూడా ఢిల్లీపై 272 రన్స్ స్కోరు చేసింది. నాకు తెలిసి.. ఇంపాక్ట్ ప్లేయర్ కారణంగానే బ్యాటింగ్ జట్లకు ఈ మేరకు ప్రయోజనం చేకూరుతోందని అనిపిస్తోంది. నిజానికి.. ఐపీఎల్ వంటి టోర్నీల్లో లక్ష్యాన్ని కాపాడుకోగలిగిన జట్లే విజయం సాధించాయి. కానీ.. ఈసారి ఐపీఎల్ మాత్రం భిన్నంగా సాగుతోంది. బౌలర్లను చితక్కొడుతూ.. భారీ స్కోర్లు సాధించిన జట్లే టైటిల్ దిశగా వెళ్లే సూచనలు కనిపిస్తున్నాయి. డిఫెన్సివ్ బౌలింగ్‌పై ఆధారపడే జట్ల కన్నా.. దూకుడుగా బ్యాటింగ్ చేసే జట్లకే విజయావకాశాలు ఎక్కువగా ఉన్నాయి" అని పాంటింగ్ చెప్పుకొచ్చాడు. పాంటింగ్ వ్యాఖ్యల్ని బట్టి చూస్తే.. సీజన్ ఆరంభం నుంచి దూకుడుగా బ్యాటింగ్ చేస్తున్న సన్‌రైజర్స్ జట్టు ఈసారి టైటిల్ గెలిచే ఛాన్స్ ఉందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పాట్ కమిన్స్ సారథ్యంలోని హైదరాబాద్ జట్టు.. మునుపెన్నడూ లేనంత గొప్ప ప్రదర్శనతో దూసుకుపోతోంది. ఈ సీజన్‌లో రోజుల వ్యవధికలోనే రికార్డ్ స్కోర్లను నమోదు చేసింది. తొలుత ముంబై ఇండియన్స్‌పై 277 పరుగులు చేసిన హైదరాబాద్.. ఆ తర్వాత ఆర్సీబీపై 287 పరుగులు స్కోరు చేసింది. దీంతో.. ఐపీఎల్‌లో హయ్యస్ట్ స్కోరు చేసిన జట్టుగా సరికొత్త చరిత్ర సృష్టించింది. అటు.. కేకేఆర్ సైతం ఢిల్లీ జట్టుపై 272 పరుగులతో సత్తా చాటింది.

## 25 కోట్లు వేస్ట్.. కేకేఆర్ పేసర్ మిచెల్ స్టార్క్‌పై విమర్శలు



ఈ ఏడాది ఆరంభంలో దుబాయ్‌లో జరిగిన వేలంలో ఆస్ట్రేలియన్ పేసర్ మిచెల్ స్టార్క్ కోసం కోల్‌కతా భారీ మొత్తం వెచ్చించింది. మిగతా ఫ్రాంచైజీలతో పోటీ పడి మరీ స్టార్క్‌ను రూ. 24.75 కోట్లకు కొనుగోలు చేసింది. ఫలితంగా ఐపీఎల్‌లోనే అత్యంత ఖరీదైన ఆటగాడిగా మిచెల్ స్టార్క్ నిలిచాడు. అయితే అందుకు తగ్గ ప్రదర్శన మాత్రం చేయలేకపోతున్నాడు. తొలి రెండు మ్యాచ్‌ల్లో వికెట్లేమీ తీయలేకపోయాడు. పైగా భారీగా పరుగులు సమర్పించుకున్నాడు. అయితే ఆ తర్వాత లఖ్‌నవూ మ్యాచ్‌లో గాడిన పడ్డాడు. మూడు వికెట్లు తీసి సత్తా చాటాడు. మంగళవారం నాటి మ్యాచ్‌లో మాత్రం ఘోరంగా విఫలమయ్యాడు. 4 ఓవర్లలో ఏకంగా 50 పరుగులు సమర్పించుకున్నాడు. కీలకమైన 18 ఓవర్లో భారీగా పరుగులు ఇచ్చి ఓటమికి కారణమయ్యాడు. దీంతో స్టార్క్‌పై కేకేఆర్ ఫ్యాన్స్ విరుచుకుపడుతున్నారు. స్టార్క్ కాస్త పొదుపుగా బౌలింగ్ చేసి ఉంటే కోల్‌కతాకు ఓటమి తప్పేదని కామెంట్లు చేశారు. కేకేఆర్‌కు రూ.25 కోట్లు వేస్ట్ అయ్యాయని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. రెండ్రోజుల క్రితమే తనపై విమర్శల గురించి స్టార్క్ స్పందించాడు. నేను రిథమ్‌లోకి రావడానికి కొంచెం సమయం పడుతుంది. అప్పుడు పరిస్థితులు మారతాయి. టెస్ట్ క్రికెట్‌తో పోల్చుకుంటే టీ–20 క్రికెట్‌లో శారీరక శ్రమ తక్కువే. కాకపోతే ఎక్కువ వ్యూహాలను ఉపయోగించాలని స్టార్క్ పేర్కొన్నాడు.

# కోహ్లీ, ధోనీని స్ఫూర్తిగా తీసుకున్నా

కోల్‌కతా: ఐపీఎల్‌లో అద్భుతాన్ని సృష్టించాడు జోస్ బట్లర్ కోల్‌కతాతో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ బ్యాటర్ తన సెంచరీతో జట్టుకు విజయాన్ని అందించాడు. భారీ స్కోరును ఛేజ్ చేసి కోల్‌కతా చరిత్ర సృష్టించింది. విరాట్ కోహ్లీ, మహేంద్ర సింగ్ ధోనీ లాంటి వారిని ప్రేరణగా తీసుకున్నట్లు జోస్ బట్లర్ తెలిపారు. సింగిల్ హ్యాండ్‌తో మ్యాచ్‌ను గెలిపించే సత్తా ఆ క్రికెటర్లకు ఉందని, వారిని ఆదర్శంగా తీసుకున్నట్లు బట్లర్ తెలిపాడు. రాజస్థాన్ బ్యాటర్ బట్లర్ 60 బంతుల్లో 107 రన్స్ చేసి నాటౌట్‌గా నిలిచాడు. దీంతో కోల్‌కతా రెండు వికెట్ల తేడాతో విజయాన్ని నమోదు చేసింది. విన్నింగ్స్ రన్స్‌ను బట్లర్ స్కోర్ చేశాడు.

ఇంగ్లీష్ బ్యాటర్ బట్లర్ ఓ దశలో నడవడానికి ఇబ్బందిపడ్డాడు. కానీ తనలోని పోరాట పటిమను అతను వదలలేదు. 224 రన్స్‌ను ఛేజింగ్ చేసిన రాజస్థాన్ జట్టు 13వ ఓవర్‌లో 121 రన్స్‌కు ఆరు వికెట్లు కోల్పోయింది. కానీ నమ్మకంతో ఇన్నింగ్స్‌ను కొనసాగించినట్లు బట్లర్ చెప్పాడు. రిథమ్ కోసం కొంత తడబడ్డా.. తనకు తానే మళ్లీ నెమ్మదించుకున్నట్లు చెప్పాడు. రిథమ్ మళ్లీ రావాలంటే కొంత శాంతంగా ఉండాలని అనుకున్నట్లు చెప్పాడు.

ఐపీఎల్‌లో ఎన్నో అద్భుతాలు జరిగాయని, కొన్ని మ్యాచుల్లో క్రేజీగా ఫినిష్ అవుతోందని, ధోనీ.. కోహ్లీ లాంటి ఆటగాళ్లు చివరి వరకు ఆడుతారని, నమ్మకంతో బ్యాటింగ్ చేస్తారని, తాను కూడా అదే చేసేందుకు ప్రయత్నించినట్లు బట్లర్ తెలిపారు. కోచ్ కుమార సంగక్కరకు కూడా క్రెడిట్ ఇచ్చాడు బట్లర్. తనలో నమ్మకాన్ని పెంచేందుకు కోచ్ సంగక్కర ప్రయత్నించినట్లు బట్లర్ పేర్కొన్నాడు. సంగక్కర తనకు ఎంతో చెప్పాడని, ప్రతి దశలోనూ ఓ బ్రేకింగ్ పాయింట్ ఉంటుందని, వికెట్‌ను కోల్పోవద్దు అని సలహా ఇచ్చారని తెలిపాడు. పిచ్‌లో నిలదొక్కుకునే ప్రయత్నం చేయాలని, ఏదో ఓ దశలో మూమెంటం మారుతుందని, గత కొన్నేళ్లలో తాను ఇదే నేర్చుకున్నట్లు సంగక్కర చెప్పారని బట్లర్ వెల్లడించాడు. మంగళవారం కోల్‌కతాతో ఆడిన మ్యాచ్ తన ఐపీఎల్ ఇన్నింగ్స్‌లో ఉత్తమమైందని బట్లర్ పేర్కొన్నాడు. చాలా సంతృప్తిని ఇచ్చిందన్నాడు. బట్లర్ ఓ ప్రత్యేకమైన ప్లేయర్ అని, అతను ఫామ్‌లో ఉంటే, ఏ టార్గెట్ కూడా సురక్షితం కాదు అని ఆర్ఆర్ కెప్టెన్ సంజూ శాంసన్ తెలిపారు. ఈ గెలుపుతో సంతోషంగా ఉందని, వికెట్లు కోల్పోతున్నసమయంలో ఆందోళన చెందామని, రోవ్‌మాన్ పావెల్ కొన్ని సిక్స్‌లు కొట్టాడని, ఆ సయమంలో మళ్లీ మ్యాచ్ గెలిచే అవకాశాలు ఉన్నట్లు అనిపించిందని శాంసన్ తెలిపాడు.

# సునీల్ నరైన్ చారిత్రాత్మక రికార్డ్..



వెస్టిండీస్ మాజీ ఆటగాడు, కోల్‌కతా నైట్‌రైడర్స్ స్టార్ సునీల్ నరైన్ ఐపీఎల్‌లో సరికొత్త సంచలనానికి పునాది వేశాడు. ఈడెన్ గార్డెన్స్ వేదికగా రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సెంచరీతో కదం తొక్కిన అతను.. ఐపీఎల్ చరిత్రలో ఎవ్వరికీ సాధ్యం కాని ఓ చారిత్రాత్మక రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. ఒక ఐపీఎల్ మ్యాచ్‌లో సెంచరీ చేయడం, క్యాచ్ పట్టడంతో పాటు వికెట్ (ఈ మ్యాచ్‌లో రెండు వికెట్లు తీశాడు) పడగొట్టిన తొలి ప్లేయర్‌గా చరిత్రపుటలకెక్కాడు. 17 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో ఈ ఘనతని ఎవ్వరూ సాధించలేరు. ఇదొక్కటే మరిన్ని.. మరికొన్ని రికార్డులను సైతం అతడు సొంతం చేసుకున్నాడు. ఐపీఎల్‌లో 100 వికెట్లు తీయడంతో పాటు సెంచరీ నమోదు చేసిన తొలి ఆటగాడిగా సునీల్ నరైన్ రికార్డులకెక్కాడు. రవీంద్ర జడేజా, ఆండ్రే రసెల్, అక్షర్ పటేల్, డ్వేన్ బ్రావో వంటి ఆల్‌రౌండర్లు 100 వికెట్లు పడగొట్టారు కానీ.. వారిలో ఏ ఒక్కరూ సెంచరీ చేయలేదు. కాగా.. నరైన్ ఇప్పటివరకూ ఐపీఎల్‌లో 170 వికెట్లు పడగొట్టాడు. ఐపీఎల్ చరిత్రలో ఐదు వికెట్ల హాల్‌తో పాటు సెంచరీ చేసిన మొదటి ప్లేయర్‌గానూ నరైన్ చరిత్ర సృష్టించాడు. 2012 ఐపీఎల్ సీజన్‌లో ఇదే ఈడెన్‌గార్డెన్స్‌లో కింగ్స్ ఎలెవెన్ పంజాబ్‌పై నరైన్ 5 వికెట్లతో చెలరేగాడు. ఐదు వికెట్ల హాల్ కలిగిన ఆల్‌రౌండర్లు పలువురు ఉన్నారు కానీ, వారిలో ఎవ్వరూ సెంచరీ చేసిన దాఖలాలు లేవు.

ఐపీఎల్‌లో హ్యాట్రిక్‌తో పాటు సెంచరీ సాధించిన మూడో ప్లేయర్‌గా నరైన్ నిలిచాడు. 2013 ఐపీఎల్ సీజన్‌లో కింగ్స్ ఎలెవెన్ పంజాబ్‌పై హ్యాట్రిక్ తీసిన నరైన్.. ఇప్పుడు సెంచరీ చేయడంతో ఈ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ జాబితాలో ముంబై ఇండియన్స్ స్టార్ రోహిత్ శర్మ, ఆస్ట్రేలియా దిగ్గజం షేన్ వాట్సన్ ఉన్నారు. టీ20 క్రికెట్‌లో సునీల్ నరైన్‌కు ఇదే మొదటి శతకం.

# నవమి వేడుకల్లో ఎంపీ వద్దిరాజు



**ఖమ్మం, జనం సాక్షి :**
ఎంపీ వద్దిరాజు రవిచంద్ర లోకసభలో బీఆర్ఎస్ పక్ష నేత, పార్టీ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధులతో శ్రీరామ నవమి సందర్భంగా బుధవారం పలు ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.మొట్టమొదట వారు బురహాన్ పురంలోని శ్రీభక్తాంజనేయ ఆలయాన్ని సందర్శించి సీతారాముల కళ్యాణాన్ని తిలకించి కొబ్బరికాయ కొట్టి అర్చకుల నుంచి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఆ తర్వాత ఎస్ఎస్పీ క్యాంపులో కొలువైన సీతారామాంజనేయ స్వామి ఆలయ సందర్శించి తమ గోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేశారు.వేద పండితులు వారిని శాలువాలతో సత్కరించి ఆశీర్వచనాలు పలికారు, స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఇందిరానగర్ సీతారామచంద్ర స్వామి పర్ణశాలలో కళ్యాణోత్సవానికి హాజరై ప్రత్యేక పూజలు చేశారు.అటు తర్వాత ఎంపీలు వద్దిరాజు, నామ, ఎమ్మెల్సీ మధులు తెలుగుదేశం కార్యాలయం పక్కన ఉన్న సీతారామాంజనేయ స్వామి,ఇల్లందు క్రాస్ రోడ్స్ లక్కారం చెర్వు సమీపాన ఉన్న పవనసుత జలాంజనేయ స్వామి ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు,అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్నారు.ఆ తర్వాత వారు గాంధీచౌక్‌లో ప్రముఖ వ్యాపారవేత్త, వరప్రధాత షిర్డీ సాయి మందిర్ ఛైర్మన్ వేములపల్లి వెంకటేశ్వరరావు తదితర ప్రముఖుల ఆధ్వర్యంలో జరిగిన శ్రీరామ నవమి ఉత్సవాలకు హాజరయ్యారు, అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అందరితో కలిసి భోజనం చేశారు.ఈ సందర్భంగా వేద పండితులు ఆశీర్వచనాలు పలుకుతుండగా వెంకటేశ్వంరావు వారిని శాలువాలతో సత్కరించారు, మిఠాయి తినిపించారు.ఆ తర్వాత కాల్వొడ్డులో నెలకొన్న గుంటి మల్లేశ్వర స్వామిని ఎంపీలు వద్దిరాజు, నామ, ఎమ్మెల్సీ తాతా మధులు దర్శించుకున్నారు.

# రాజన్న సన్నిధిలో శ్రీ సీతారాముల కల్యాణం

- భారీగా హాజరైన భక్తులు,శివ పార్వతులు,ట్రాన్ జెండర్లు
- సీతారాముల కళ్యాణంలో శివుడిని పెళ్లాడిన శివ పార్వతులు

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి/వేములవాడ (జనంసాక్షి) :**
హరిహర క్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో బుధవారం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణోత్సవం అంగ రంగ వైభవంగా జరిగింది. ఉదయం శ్రీ స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి పంచోపనిషత్ ద్వారా అభిషేకాన్ని ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛారణలతో నిర్వహించారు. రామాలయంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి మూలవిరాట్టుకు ముందుగా ఆలయ స్థానాచార్యులు అప్పాల బిమాశంకర శర్మ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు కల్యాణ తంతు నిర్విహించారు. అనంతరం ఉత్సవ మూర్తులకు ఆలయ చెర్మెన్ గెస్ట్ హౌస్ ముందు విశాలమైన కళ్యాణ వేదిక పైన శ్రీ సీతారామ కళ్యాణాన్ని ఆలయ స్థానాచార్యులు అప్పాల భీమశంకర శర్మ ఆధ్వర్యంలో అర్చకుల వేదమంత్రాలతో కళ్యాణం నిర్వహించగా, కన్యాదాతలుగా రాచకొండ బాను క్రాంతి దంపతులు వ్యవహరించారు. భక్తులు కల్యాణాన్ని తిలకించేందుకు ఆలయ అధికారులు ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేశారు. భక్తులు ఎండ వేడిమి తట్టుకునేందుకు చలువ పందిళ్లు,కలకత్తా డెకరేషన్ పందిర్లు ఆలయ అవరణతో పాటు పరిసర ప్రాంతాల్లో ఆలయ అధికారులు ఏర్పాటు చేశారు. కళ్యాణ వేదిక వద్ద ప్రత్యేక జోన్లు ఏర్పాటు చేసి భక్తులను జోన్ల వారీగా కూర్చోబెట్టారు. దాతల సహకారంతో భక్తులకు మజ్జిగ, త్రాగు నీటి ప్యాకెట్లను పంపిణీ చేశారు. 30 వేల మంది భక్తులకు పార్కింగ్ స్థలంలో ఆలయం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.శ్రీ సీతారామచంద్ర స్వామి



కళ్యాణంలో శివపార్వతులు చేతిలో త్రిశూలనికి బాసింగం కట్టుకొని జీలకర్ర బెల్లం పెట్టుకొని వారు శివుడితో కల్యాణం అయినట్లు బావించుకొని తలంబ్రాలు పోసుకోవడం ఇక్కడ సనతనంగా కొనసాగుతున్న ఆనవాయితీ. మున్సిపల్ ఆధ్వర్యంలో కమిషనర్ అన్వేష్, సిబ్బంది స్వామివారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు అందచేశారు.



**ప్రత్యేక ఆకర్షణలో ట్రాంజెండర్లు :**
శ్రీరామనవమి సందర్భంగా వేములవాడలో శ్రీ సీతారామ స్వామి వారి కళ్యాణం జరుగుతున్న క్రమంలో దేశవ్యాప్తంగా ఉన్న ట్రాంజెండర్లు వేములవాడకు చేరుకొని స్వామి వారి కళ్యాణంలో పాల్గొన్నారు.వారు స్వామివారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు అర్చకు లకు అందచేశారు. కళ్యాణ మహోత్సవంలో వారు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

స్వామి కళ్యాణం జరుగుతున్న క్రమంలో ట్రాంజెండర్లు ఒకరిపై ఒకరు తలంబ్రాలు పోసుకొని పలువురి ఆకట్టుకున్నారు.ఈ కల్యాణ వేడుకల్లో ఆలయ ఈవో కృష్ణప్రసాద్, ప్రభుత్వ విప్ వేములవాడ



ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా పరిషత్ చైర్పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, మున్సిపల్ చేరపర్సన్ రామతీర్థపు మాధవి రాజు, డిఎస్పి నాగేంద్ర చారి, పట్టణ స్టేషన్ ఇన్చార్జి శ్రీనివాస్, చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు ఎస్పీఎఫ్, పోలీస్ సిబ్బంది, మాజీ మార్కెట్ కమిటీ చేర్మెన్ మనోహర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి, కౌన్సిలర్లు, విహెచ్పి నాయకులు,ఆలయ సిబ్బంది, పలు పార్టీల నాయకులు, శివపార్వతులు, ట్రానుజెండర్లు కల్యాణ వేడుకలలో పాల్గొన్నారు.

# నామినేషన్ల ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

- ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకోవాలి
- నిబంధనలు కచ్చితంగా పాటించాలి
- ఎలాంటి తప్పిదాలు జరగకుండా చూడాలి
- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 17 (జనంసాక్షి) :**
పార్లమెంట్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. గురువారం నుంచి నామినే షన్ల ప్రక్రియ ప్రారంభం నేపథ్యం లో చేపట్టాల్సిన జాగ్రత్తలపై అన్ని జిల్లా కలెక్టర్లు, రిటర్నింగ్ అధికారులతో బుధవారం రోజున వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా చేపట్టాల్సిన అంశాలను వికాస్ రాజ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వెల్లడించారు.

నామినేషన్ల స్వీకరణ నుంచి పరిశీలన, ఉపసంహరణ వరకు రిటర్నింగ్ ఆఫీసర్లు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఎలాంటి తప్పిదాలు జరగకుండా ప్రత్యేక దృష్టిసారించాలని పేర్కొన్నారు. అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసే సమయంలో నిబంధనలు పాటించేలా చూడాలని సూచించారు. అభ్యర్థుల వెంట వచ్చేవారు,వాహనాల సంఖ్యను నిబంధన మేరకు అనుమతించాలని పేర్కొన్నారు. నామినేషన్ల నుంచి పోలింగ్ జరిగే వరకు అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. స్టాటస్టిక్ సర్వే లైన్స్ టీమ్ లు ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సువిధ కింద ప్రచారము,సభలు, సమావేశాలకు సంబంధించి అనుమతులను వెంట వెంటనే ఇవ్వాలని తెలిపారు. సి–విజిల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును, ఉద్యోగులందరూ సద్వినియోగం చేసుకునేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. సోషల్ మీడియాలో ప్రచారానికి సంబంధించి వచ్చే పోస్టులపై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. పోస్టల్ బ్యాలెట్ ముద్రణ సమయంలో సింబల్ అలాట్మెంట్ జాగ్రత్తగా జరిగేలా చూడాలని తెలిపారు. ఎలాంటి తప్పిదాలు జరగకుండా చూడాలని,నిర్లక్ష్యంగా వ్యవహరించ వద్దని సూచించారు.మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్, అదనపు కలెక్టర్ విజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీకే కాలనీలోనే దివ్యాంగులకు మూడు చక్రాల వాహనలు పంపిణీ



**కీసర, ఏప్రిల్ 17 (జనంసాక్షి) :**
దమ్మాయిగూడ మున్సిపాలిటీ రాజీవ్ గృహకల్ప కాలనీ మొదటి వార్డులో ల్మకో సంస్థ ద్వారా దివ్యాంగులకు మూడు చక్రాల వాహనములను లబ్ధిదారులు రాము, కృష్ణ నరసింహులు లకు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి ఈగ శ్వేతా రాజ్ ముదిరాజ్, యువ నాయకులు కావడి రాజేష్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు సైకిళ్ళను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా దమ్మాయిగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పా రామారావు, నాయకులు ఏనుగు సంజీవరెడ్డి, యాదగిరి గౌడ్, సంతోష్ గౌడ్, పోతరాజు రాములు, దిలీప్ ఎరుకల శ్రీనివాస్, నర్మదా పరశురాం, షాలోమి సుశీల, శ్రావణి తదితరులు పాల్గొన్నారు

## ఇది ప్రభుత్వ హత్యనే

- భువనగిరి ఎస్సీ హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థి ప్రశాంత్ మృతి
- మండిపడ్డ బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి, మాజీ కార్పోరేషన్ చైర్మన్ డా.కేతిరెడ్డి వాసుదేవరెడ్డి

**యాదాద్రి భువనగిరి:** జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమహాస్టల్‌లో ఆరో తరగతి చదువుతున్న విద్యార్థి సిహెచ్ ప్రశాంత్ ఫుడ్ పాయిజన గురై చికిత్స పొందుతూ మృతి చెందడం బాధాకరమని ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వ హత్య అనిడా.కేతిరెడ్డి వాసుదేవరెడ్డి అన్నారు. ఈ నెల 11న భోజనంలో ఫుడ్ పాయిజన్ కావడంతో 27 మంది అస్వస్థతకు గురయ్యారు. భువనగిరి ఏరియా దవాఖానకు కొందరిని, సీరియస్‌గా ఉన్నవారిని హైదరాబాద్ తరలించగా సరైన వైద్యం అందక విద్యార్థి చనిపోయాడన్నారు. విద్యార్థులు చనిపోతే హాస్టల్‌కి సంబంధించిన అధికారులకు,పోలీసు డిపార్ట్మెంట్ కు తెలంగాణ ఎస్సీ కమిషన్ నోటీలు పంపించింది. కానీ నిజంగా ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు అసలు ఇప్పటి వరకు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి లేదు, విద్యాశాఖ మంత్రి లేదు..పరిపాలన గాలికి వదిలేశారు. మండిపడ్డారు.

కాంగ్రెస్ ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డి రాజకీయాలపై ఉన్న శ్రద్ధ పాలనపై లేకపోవడం దురదృష్టకరమన్నారు. గురుకులాల్లో జరుగుతున్న పరిస్థితులపై ప్రభుత్వంలోని పెద్దలు స్పందించాలి. విద్య సంవత్సరం ప్రారంభం కాకముందే పటిష్ఠమైన చర్యలు చేపట్టాలి. చనిపోయిన విద్యార్థి కుటుంబానికి రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియాతో పాటు, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## రాష్ట్రం గొంతెండుతోంది

- కనీసం తాగునీరైనా అందించండి
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు



హైదరాబాద్, ఏప్రిల్ 7 (జనంసాక్షి) : రాష్ట్రం గొంతెండిపోతున్నదని, గుక్కెడు మంచినీళ్ల కోసం ప్రజలు రోడ్డెక్కుతున్నారని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ట్వీట్ చేశారు. సామాజిక మాధ్యమం ఎక్స్ ద్వారా ఆయన రాష్ట్రంలో నీటి కష్టాలపై స్పందించారు. ఖాళీ బిందెలతో ధర్నాలు చేస్తున్నారని, ట్యాంకర్ల కోసం ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. గత కాంగ్రెస్ పాలనలోని నీటి కష్టాలు మళ్లీ మొదలయ్యాయని తెలిపారు. పదేళ్ల కెసీఆర్ ప్రభుత్వంలో ఇలాంటి దుస్థితి, దృశాలు ఎప్పుడూ కనిపించలేదని, మారుమూల తండాల్లోనూ మిషన్ భగీరథ జలధార సమృద్ధిగా వచ్చేదని తెలిపారు. పంటలకు సాగునీళ్లు ఎలాగూ ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం ప్రజలకు గొంతు తడుపుకోడానికి మంచినీళ్ళయినా ఇవ్వాలని కోరారు.

## నల్లనేలలో గాలి కాంగ్రెస్‌దే!

(కోల్‌బెల్ట్-జనంసాక్షి)



తెలంగాణలోని కోల్ బెల్ట్ ప్రాంతం ప్రభావం చూపే ఐదు పార్లమెంట్ నియోజకవర్గం లలో కాంగ్రెస్ గాలి స్పష్టంగా కనిపిస్తున్నది.2019 లో బిఆర్ఎస్ ప్రభావం ఉన్న పెద్దపల్లి, ఖమ్మం, మహబూబాబాద్,, వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం ల లో కాంగ్రెస్ ఎమ్మెల్యే లు 2023 అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించారు. ఇందులో పెద్దపల్లి, ఖమ్మం ప్రత్యేకంగా పేర్కొనవచ్చు. బొగ్గు గని కార్మికులు, కార్మిక కుటుంబాల ఓటర్లు ఎక్కువగా ఉన్న నల్ల నేల ప్రాంతాలలో, కాంగ్రెస్ ఎమ్మెల్యే లు అందరూ తమ, తమ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తున్నారు.పెద్దపల్లి అభ్యర్థి గడ్డం వంశీ కి చాలా అనుకూలంగా వాతావరణం కనిపిస్తున్నది. ఇక్కడ,వన్ సైడ్ గా వాతావరణం కనిపిస్తున్నది. మంచిర్యాల, చెన్నూర్, పెద్దపల్లి, ధర్మపురి, రామగుండము, మంథిని, అసెంబ్లీ నియోజకవర్గం లలో కాంగ్రెస్ అభ్యర్థి ని గెలిపించాలని ఎమ్మెల్యే లు అన్ని నియోజకవర్గం లలో అందరు కలిసి జనరల్ బాడీ సమావేశాలు పెట్టి వంశీ గెలుపు కోసం కార్యకర్తలను సన్నద్ధం చేశారు. ప్రస్తుతానికి నేల మీద పరిస్థితి కాంగ్రెస్ కే అనుకూలంగా ఉన్నది. ఎవ్వరు ఏమి అనుకున్నా, ఏమి మాట్లాడినా తెలంగాణ రాష్ట్రం లో ఉన్న ప్రభుత్వం పై, సీఎం రేవంత్ రెడ్డి మీద అపారమైన నమ్మకం తో ప్రజలు ఉన్నారు. ఈ ప్రభావం మొత్తం రాష్ట్రం లోని మొత్తం పార్లమెంట్ నియోజకవర్గంల మీద ఉన్నది. తెలంగాణ లో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీ ల అమలు దిశన ప్రభుత్వం ఉండడం, కాంగ్రెస్ కేంద్రంలో ప్రభుత్వం వస్తే నిరుద్యోగం, రైతు సమస్యల పరిష్కారం, అధిక ధరల మీద ఫోకస్ పెట్టిన కాంగ్రెస్ మ్యాను ఫాస్టో మీద నమ్మకం, బీజేపీ తాజాగా తన ఎన్నికల మ్యాను ఫెస్టోను ఒక పత్రం పేరిట ప్రకటించినా, అదేమి పెద్దగా



ఆకర్షణీయంగా లేక పోవడం, కనీసం ఉపాధి కల్పన మీద ఏమీ లేకపోవడం, కూడ ఇప్పుడు కాంగ్రెస్ కు అనుకూల అంశం ఈ ఎన్నికల్లో అయిపోయింది అంటే అతిషయోక్తి కాదు. ఈ అన్నింటికీ మించి బిఆర్ఎస్ చాలా బలహీన పడిపోవడం, బీజేపీ వాసన అంటేనే గిట్టని, వామపక్షాలు బలంగా ఉన్న నల్ల నేల లో కాంగ్రెస్ కు మైనారిటీ లు, దళితులు, ఆదివాసీలు, బీసీలు అనుకూలంగా ఉండడం ఎసెట్ అయిపోయింది. ఎవరు చెప్పిన, చెప్పక పోయినా ముస్లింలు, క్రిస్టియన్లు కాంగ్రెస్ కు తప్ప మరెవరికి ఓటు వేసే పరిస్థితి లేదు. ఇదంతా పక్కా గ్రౌండ్ రియాలిటీ!ఇందులో అవాస్తవం ఏమీ లేదు! వ్యక్తి గత విమర్శలకు, ఆరోపణలకు, ఇక్కడ తావు లేదు! అయితే ఇష్యూ బేస్డ్ గా అభ్యర్థులు మాట్లాడడం లేదు. కాంగ్రెస్ కు ఐఎన్ టియుసి ప్రచారం కూడ కొంత కలిసి రావడం కొస మెరుపు!

## కయ్యం కడియంతోనే..

- శ్రీహరి లక్ష్యంగా బీఆర్ఎస్ నేతల విమర్శలు
- కాంగ్రెస్‌లో చేరడాన్ని తట్టుకోలేకపోతున్న నేతలు



వరంగల్, ఏప్రిల్17 (జనంసాక్షి) : వరంగల్ జిల్లాలో రాజకీయం వేడెక్కింది. నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. కడియం కాంగ్రెస్‌లో చేరడంతో వీరంతా విమ్మలకు పదను పెడుతున్నారు. గత 15రోజుల వరకూ భాయ్ భాయ్ అంటూ తిరిగిన నేతలు.. ఒక్కసారిగా మెడలో కండువా మారడంతో బద్ద శత్రువులైపోయారు. నిన్నటి వరకూ కలుపుగోలుగా తిరిగిన నేతలు మాటల దాడి చేసుకుంటున్నారు. వరంగల్ ఎంపీ సీటు విషయంలో పార్టీ మారిన కడియం శ్రీహరిపై బీఆర్ఎస్ నేతలు మండిపడుతున్నారు. సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ జంప్‌కి కారణం కడియం అంటూ ఆరోపించారు. వరంగల్ లోజరిగిన బీఆర్ఎస్ కార్యకర్తల మీటింగ్‌లో కడియంపై ఫైర్ అయ్యారు. కడియం శ్రీహరికి డాక్టర్ రాజయ్య సవాల్ విసిరారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అంటూ ఛాలెంజ్ చేశారు. త్వరలో కడియం విదేశీ ఆస్తుల వివరాలు బయటపెడతానన్నారు. కడియంపై మాజీ మంత్రి దయాకర్ రావు సెటైర్లు వేశారు. కడియం జీవిత చరిత్ర మొత్తం తన చేతిలో ఉందన్నారు. టైం వచ్చిన రోజు బయటపెడతాన్నారు. కడియం శ్రీహరి వల్ల కాంగ్రెస్‌కి త్వరలో పెనుప్రమాదం పొంచి ఉందటూ పెద్ది సుదర్శన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. 2, 3 నెలల్లో స్టేషన్‌ఘన్‌పూర్‌కు ఉప ఎన్నికలు వస్తాయన్నారు. దానంకు నోటీసులు వచ్చాయి. రేపో మాపో కడియంకు కూడా నోటీసులు వస్తాయన్నారు. మరోవైపు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, రాజయ్యపై మండిపడ్డారు కడియంశ్రీహరి. లిఫ్ట్ ఇరిగేషన్‌లో పల్లా లంచాలు తీసుకుంటే.. దళితబంధులో రాజయ్య లంచాలు తీసుకున్నారని ఆరోపించారు కడియం. వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్ వర్సెస్ కడియం అన్నట్లుగా మారింది రాజీయం. కడియం టార్గెట్‌గా బీఆర్ఎస్ నేతలు ప్రచారం మొదలెట్టారు. ఈవిమర్శల దాడి ముందుముందు ఇంకెత వరకూ వెళ్తోందో చూడాలి.

## మాదిగలకు అన్యాయం జరుగుతోంది

- ఒక్క టిక్కెట్ అయినా ఇవ్వకపోతే ఎలా
- మరోమారు గొంతు పెంచి మోత్కుపల్లి



హైదరాబాద్, ఏప్రిల్ 17 (జనంసాక్షి) : లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మాదిగ సామాజికవర్గానికి టిక్కెట్ కేటాయించకపోవడంపై సీనియర్ నేత మోత్కుపల్లి నర్సింహులు ఆవేదన వ్యక్తం చేశారు. టికెట్ దక్కలేదని నాకు బాధ లేదు నా జాతికి అవమానం జరుగుతుందన్నారు. పెద్ద పెద్ద ఉపన్యాసాలు ఇవ్వడం కాదు ఎలాంటి న్యాయం జరుగుతుందో కనిపిస్తుందన్నారు. ఇది దళిత జాతికి అవమానమని.. సరి చేసుకోక పోతే మూల్యం తప్పదని హెచ్చరించారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలోనే ఉన్న మోత్కుపల్లి నర్సింహుపు.. తాను కాంగ్రెస్ లోనే ఉంటా పార్టీ మారే ఉదేశం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ లో మాదిగలకు అన్యాయం జరుగుతుంది.. మా జాతి హక్కు మాకు ఇవ్వటం లేదన్నారు. పార్టీలో అంటరాని వారీగా మమల్ని చూస్తున్నారని.. బీజేపీ, బిఆరెస్ రెండేసి టికెట్స్ ఇచ్చారు కాంగ్రెస్ పార్టీ ఎన్ని ఇచ్చిందని ప్రశ్నించారు. అటెండర్ పోస్టులు ఇచ్చి గొప్పగా చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. మందకృష్ణ మాదిగ మాట్లాడిన దాంట్లో తప్పు ఎం లేదన్నారు. మా పార్టీ కి నష్టం జరగాలని నేను మాట్లాడటం లేదని.. గతం లో ఎంతో మంది ముఖ్యమంత్రులను చూసా .. ఎప్పుడు మాదిగలకు అన్యాయం జరగలేదన్నారు. కేసీఆర్ ని గద్దె దించిందే మాదిగలని.. 17 నియోజకవర్గాల్లో పార్టీకి నష్టం జరుగుతుందన్నారు. కడియం శ్రీహరి ఏ కులామో ఆయనకె తెలీదని.. అయన ఓడిపోవడం పక్కా అని జోస్యం చెప్పారు. ఒక్కో కుటుంబలో ఇద్దరిదరికి టికెట్ ఇచ్చారు మాదిగ వాళ్లు ఎం పాపం చేశారని మోత్కుపల్లి ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని కోరుకున్న వ్యక్తి ని తానని.. తన మాటకు రెస్పెక్ట్ లేదు .. ఇంతవరకు సీఎం అపాయింట్మెంట్ లేదన్నారు. జరగబోయే పరిణామాలకు రేవంత్ రెడ్డి దే బాధ్యతని స్పష్టం చేశారు. జితేందర్ రెడ్డి ఇంటికి పోయి రాత్రికి రాత్రికి పార్టీలో జాయినింగ్ వెంటనే పదవి ఇచ్చారని.. తా ము మాదిగ వలమనే కదా చిన్న చూపు అని ప్రశ్నించారు. మాదిగ వారు పార్లమెంట్ కి పోవొద్దా.. మేము మాట్లాడొద్దా అని మోత్కుపల్లి ప్రశ్నించారు. రాహుల్, సోనియా గాంధీ చెప్పేది ఒకటి ఇక్కడ జరిగేది ఒకటన్నారు. సర్వేలు అన్ని బోగస్, ముఖ్యమంత్రి ఎవరికీ అనుకుంటే వారికీ టికెట్ వొస్తుందన్నారు. ఇప్పటికైనా తేరుకొకపోతే..పార్టీకి నష్టం కలుగుతుందన్నారు. రేపు ఇదే అంశం పై ఒక్క రోజు దిక్ష చేస్తున్నానని మోత్కుపల్లి ప్రకటించారు. మాదిగ సామాజికవర్గం అయిన కడియం శ్రీహరి కుమార్తెకు వరంగల్ టిక్కెట్ ఇచ్చారు. అయితే ఆయన ఉపకులానికి చెందిన వారు. అదే సమయంలో ఆయన బీఆర్ఎస్ నుంచి వచ్చి చేరగానే టిక్కెట్ కేటాయించడంతో కాంగ్రెస్ నేతల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది.

## 21న మహావీర్ జయంతి

- మాంసం దుకాణాల మూసివేతకు ఆదేశం

హైదరాబాద్, ఏప్రిల్17 (జనంసాక్షి) : మహావీర్ జయంతి సందర్భంగా ఆదివారం నగరంలో కబేళాలు మూతపడ నున్నాయి. దీంతో ఆదివారం మాంసం దుకాణాలను మూసివేయనున్నారు. మహావీర్ జయంతి సందర్భంగా సిటీలోని కబేళాలతో పాటు అన్ని మాంసం దుకాణాలను ఆదివారం మూసివే యాలంటూ జీహెచ్ఎంసీ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో భాగ్యనగర పరిధిలోని మాంసం దుకాణాలు ఆదివారం మూతప డనున్నాయి. కాగా జైనులకు మహావీర్ జయంతి అత్యంత ముఖ్యమైన పండుగనే విషయం తెలిసిందే. హైదరాబాద్ నగరంలో జైనుల సంఖ్య గణనీయంగా ఉండడంతో జీహెచ్ఎంసీ ఈ నిర్ణయం తీసుకుంది. కాగా హైదరాబాద్ నగరంలో మాంసం విక్రయాలు గణనీయ సంఖ్యలో ఉంటాయి. సిటీలో పెద్ద సంఖ్యలో ఉన్న జనాభాతో పాటు వేలాది సంఖ్యలో ఉన్న హోటళ్లు, రెస్టారెంట్ల యాజమాన్యాలు కూడా ప్రతి రోజూ భారీ మొత్తం మాంసం ఉత్పత్తులను కొనుగోలు చేస్తుంటాయి. ఆదివారం ఈ పరిణామం మరింత ఎక్కువగా ఉంటుందనే విషయం తెలిసిందే.

## పేదోడి జాగా పేదోడికి ఇప్పించిన పోలీసులు



వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 17 (జనం సాక్షి) : ఇటీవల వరంగల్ చింతల్ బ్రిడ్జ్ సమీపంలో ఓ వృద్ధుడి తన కూతురు వివాహం కోసం 1996లో 270 గజాల భూమి ని కొనుగోలు చేసి పెట్టిన స్థలం కబ్జాకు గురి కావడంతో కబ్జాకి పాల్పడినటువంటి వారి పై వరంగల్ పోలీస్ కమిషనర్ చర్యలు తీసుకోవాలి అని ఆదేశించడంతో సీపీ ఆదేశాల మేరకు కబ్జా చేసినటువంటి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని ఆ వృద్ధుడికి తన స్థలాన్ని అప్పజెప్పినటువంటి మిల్స్ కాలనీ పోలీసులు... విషయం తెలుసుకున్న టువంటి నగర ప్రజలఅందరూ పోలీసుల పై హర్షం వ్యక్తం చేస్తున్నారు అదేవిధంగా తమ భూమి తమకు రావడంతో భూ యజమాని ఇక్బాల్, మరియు ఆమె కూతురు మిల్స్ కాలని సిఐ ను మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు...ఈ సందర్భంగా మీల్స్ కాలనీ సీఐ మాట్లాడుతూ మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో భూకబ్జాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## గ్రానైట్ కూలీలకు అండగా ఉంటా

- నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 17 (జనంసాక్షి) : నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. బుధవారం ఉదయం నాగర్‌కర్నూల్‌లో గ్రానైట్ హమాలీలను ఆర్ఎస్పీ కలిశారు. ఈ సందర్భంగా హమాలీలతో కలిసి ఆర్ఎస్పీ గ్రానైట్ బండలను మోశారు. అనంతరం ఆర్ఎస్పీ మాట్లాడుతూ.. గ్రానైట్ బండలు మోయడం నిజంగా చాలా కష్టమైన పని అని పేర్కొన్నారు. గ్రానైట్ బండలు మోసే హమాలీల సమస్యలను తెలుసుకున్నానని చెప్పారు. అత్యంత ప్రమాదంలో హమాలీల జీవితాలు ఉన్నాయని, వారి చేతులపై గాయాలను చూస్తే భయమేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఎంపీగా గెలిచిన వెంటనే గ్రానైట్ హమాలీల కోసం స్థానిక నాయకుల సహకారంతో ఒక ప్రత్యేక కో ఆపరేటివ్ సొసైటీ ఏర్పాటు చేసి, వాళ్లను గ్రానైట్ యజమానులుగా మార్చే ప్రయత్నం చేస్తానని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హామీ ఇచ్చారు.

## పిడుగుపాటుకు మహిళ మృతి



ఖానాపూర్ రూరల్, ఏప్రిల్ 17 (జనం సాక్షి): ఖానాపూర్ మండలం సింగపూర్ తండా లో పిడుగుపాటుకు రామేండ్ల లక్ష్మి (45) అనే మహిళ మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే లక్ష్మీ తన పొలం లో నీరు పెట్టడానికి వెళ్ళింది ఈ క్రమంలోనే వర్షం పడటంతో అక్కడే ఉన్న చెట్టు క్రిందికి వెళ్లి కూర్చుంది వర్షం ఎక్కువై లక్ష్మీ కూర్చున్న చెట్టు క్రింద పిడుగు పడటం తో లక్ష్మీ అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలికి భర్త పోశెట్టి, ముగ్గురు కూతుర్లు, ఒక కొడుకు ఉన్నాడు.

## అస్మక జనపదంగా వర్ధిల్లిన ప్రాంతం మనది

- ప్రపంచ వారసత్వ దినోత్సవం సందర్భంగా అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



హైదరాబాద్, ఏప్రిల్ 17 (జనంసాక్షి) : క్రీస్తు పూర్వమే అస్మక (అస్మాక) జనపదంగా వర్ధిల్లిన మహోజ్వల చరిత్ర తెలంగాణ ప్రాంతానిదని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. యునెస్కో ఈ యేడు 'డిస్కవర్ అండ్ ఎక్స్ పీరియన్స్ డైవర్సిటీ' థీమ్ తో నిర్వహిస్తున్న "ప్రపంచ వారసత్వ దినోత్సవం (ఏప్రిల్ 18)" సందర్భంగా ప్రసిద్ధ చారిత్రక కట్టడాలు, వారసత్వ ప్రదేశాలు, స్మారక చిహ్నాలతో కూడిన తెలంగాణ రాష్ట్ర వైభవాన్ని మంత్రి కొండా సురేఖ స్మరించుకున్నారు. నాడు షోడశ (16) మహాజనపదాల్లో ఒకటిగా వెలుగొందిన అస్మక జనపదమే నేటి తెలంగాణ ప్రాంతం కావటం మనకు గర్వకారణమని మంత్రి సురేఖ అన్నారు. నాటి నుంచి నేటి వరకు తెలంగాణ ప్రాంతం ఉజ్వలమైన చారిత్రక వారసత్వాన్ని కొనసాగిస్తున్నదని చెప్పారు. తెలంగాణలో యునెస్కో గుర్తింపు పొందిన ఏకైక చారిత్రక కట్టడం రామప్ప దేవాలయంలోని శిల్ప సంపద, శిల్పకళారీతులు తెలంగాణలోని శిల్పుల నేర్పును, కళా నైపుణ్యాన్ని చాటి చెపుతాయని అన్నారు. తెలంగాణలోని వేల ఏండ్ల నాటి పాండవుల గుట్ట రాక్ పెయింటింగ్స్, జైన బౌద్ధ ఆరామాలు, వేయిస్తంభాల గుడి, ఓరుగల్లు కోట, పద్మాక్షి గుట్ట, భువనగిరి కోట, చార్మినార్, గోల్కొండ కోట, మక్కా మసీదు, మెదక్ చర్చి, శిల్పాలు, చిత్రలేఖనాలు, శిలాశాసనాల వంటివన్నీ తెలంగాణ ప్రాంత చారిత్రక, సాంస్కృతిక వైవిధ్యాన్ని, వైభవాన్ని ప్రపంచానికి చాటుతున్నాయని మంత్రి తెలిపారు.

దేశ చారిత్రక, సాంస్కృతి వైభవాన్ని చాటే స్మారక చిహ్నాలను కాపాడే ఉద్దేశంతోనే నాటి ప్రధాని ఇందిరాగాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇండియన్ నేషనల్ ట్రస్ట్ ఫర్ ఆర్ట్ అండ్ కల్చరల్ హెరిటేజ్ (ఇంటాక్) ను స్థాపించిందని మంత్రి సురేఖ అన్నారు. గత ఆనవాళ్ళ పై అవగాహన కలిగి ఉండాలని, గతం తెలుసుకుంటేనే ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోగలమనే సత్యాన్ని గ్రహించాలని మంత్రి సురేఖ అన్నారు. అందుకే భారత ప్రభుత్వ సాంస్కృతిక శాఖ, రాష్ట్ర పురావస్తు శాఖలు కలిసి భారతదేశ సంస్కృతి, చారిత్రక కట్టడాలు, వాటి పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కలిపించేందుకు ప్రతి సంవత్సరం హెరిటేజ్ వీక్ ను నిర్వహిస్తున్నాయని మంత్రి తెలిపారు. మానవ వికాసం, సంస్కృతికి గుర్తులుగా నిలిచిన వారసత్వ సంపద పరిరక్షణకు ప్రభుత్వంతో పాటు ప్రతీ పౌరుడు బాధ్యత తీసుకోవాలని మంత్రి సూచించారు. భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాల్లో వారసత్వ కట్టడాల పరిరక్షణకు సంబంధించిన పలు అంశాలు ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయని అన్నారు. కాల పొరల్లో దాగి ఉన్న తెలంగాణ వైభవాన్ని వెలికితీసే పనిలో నిమగ్నమైన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా మంత్రి సురేఖ అభినందనలు తెలిపారు. తెలంగాణ వారసత్వ వైభవాన్ని భవిష్యత్ తరాలకు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నదని మంత్రి స్పష్టం చేశారు.

## సీతారాముల కల్యాణానికి పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించిన ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు



కాటారం ఏప్రిల్ 17 జూన్ ( జనంసాక్షి) : అంగరంగ వైభవంగా సీతారామచంద్రస్వామి కళ్యాణానికి వేదమంత్రాలు మంగళ వాయిద్యాలు నడుమ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు సీతారాముల కళ్యాణానికి తలంబ్రాలు పట్టు వస్త్రాలు సమర్పించారు. కాటారం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలోని దేవాలయంలో కళ్యాణ కన్నుల పండుగ జరిగింది. రాములోడి కళ్యాణానికి గ్రామస్తులతోపాటు చిన్న పెద్దలతో కలిసి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ధన్వాడ గ్రామంలో శ్రీ సీతారామచంద్ర కళ్యాణ మహోత్సవములో ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఐసి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. స్వామి వారికి పట్టు వస్త్రాలు తలంబ్రాలు బియ్యం సమర్పించారు. ఈ సందర్భంగా ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ. రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయుర్ ఆరోగ్యాలతో ఉండాలని కోరినారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పంతకాని సమ్మయ్య. మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెన్నూరి ప్రభాకర్ రెడ్డి. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు. ఆలయ కమిటీ చైర్మన్ చీర్ల శ్రావణ్ రెడ్డి. ఎంపీటీసీ జాడి మహేశ్వరి యూత్ అధ్యక్షులు చీమల సందీప్ తులసి గారి మల్లయ్య కృష్ణమోహన్. వేద పండితులు అర్చకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNI No. APTEL/2002/12105